(a) the extent of Godavarı Lanka lands leased out to the Fıeld Labour Co operatıve Socıetıes ın 1955 56

(b) the extent of Godavarı lanka lands put to auctıon ın the same year

(c) the extent auctıoned by the prıvate ındıvıduals and

(d) the extent auctıoned by the Fıeld Labour Co operatıve Socıetıes

THE HON SRI K CHANDRAMOULI —

(a) The extent of Godavarı lanka lands leased out to Fıeld Labour Co operatıve Socıetıes ın 1955 56 ıs 13 112 acres

(b) The extent of Godavarı lanka lands put to auctıon ın the same year ıs 13 534 acres

(c) The member obvıously refers to the extent secured by prıvate ındıvıduals ın auctıons conducted by the Government If so, the extent secured ın auctıons by prıvate ındıvıduals ıs 13 176 acres

(d) The member obvıously refers to the extent secured by the Fıeld Labour Co operatıve Socıetıes ın auctıons conducted by the Government If so the extent secured ın auctıons by the Fıeld Labour Co operatıve Socıetıes ıs 358 acres

SRI G NAGESWARA RAO —అధ్యక్షా ఇప్పుడు long term lease కు ఇచ్చినవి ఈ లంకల క్రిందకు రాలేదు A class లంకలు అంటే 20 సంవత్స రాలకు ఇచ్చినవి ఎన్నియకరాలు ఉన్నవి తెలియచేస్తారా?

THE HON SRI K CHANDRAMOULI —ప్రశ్న లంకల అంకెల గురించి తక్కినవివరాలు తరువాత అడిగితే బాగాఉంటుంది

SRI M NAGI REDDI — వేలంవేసిన 13000 ఎకరాల పై చిలుకులో Fıeld Labour Co-operatıve Socıety లకు 350 ఎకరాలుమాత్రం వచ్చినట్లు కన్పిస్తున్నది Publıc auctıon లో భూస్వాముల తాకిడికి ఈ పేదవారు తట్టుకోలేరు కాబట్టి అలాకాకుండా rent fix చేసి ఎక్కువభాగం కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చేటట్లు ప్రభుత్వం చేస్తుందా

THE HON SRI K CHANDRAMOULI — అసలు సొసైటీలకు ఇవ్వమని ఉంది అందులో arears లేకుండా ఉన్నవారికి వారి కోటా ప్రకారం

17th August 1956]

ఇస్తున్నాము జి ఓ ప్రకారము ¼ auction వెయ్యవలెను అని ఉంది ఎప్పుడైనా సొసైటీలు రాకపోతే డబ్బుకట్టకపోతే అప్పుడు మాత్రం auction చేస్తున్నాము అంతవరకులేదు Auction కు వేసిన తరువాత అది public కు open కనుక ఎవరుపాడితే వారికి వస్తుంది

SRI G NARASIMHA MURTHY —అధ్యక్షా సొసైటీలకు ఈ లంకలు ఇచ్చే సందర్భములో 3 సంవత్సరముల average rent చూసి ఇస్తున్నారు హెచ్చుమొత్తం అవడంవల్ల మళ్ళీ remission కోసం ప్రభుత్వాన్ని అర్థించడము జరుగుతున్నది అందుచేత 10 సంవత్సరముల average చూసి ఇస్తే పెదవారు కనుక వారికి ఉపయోగిస్తుంది ప్రభుత్వం రెమిషన్ను ఇవ్వడంకూడా తప్పిపోతుంది ఈ విధానం మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON SRI K CHANDRAMOULI —మొత్తంమీద నారాయణమూర్తిగారు తీసుకువచ్చేవి అన్నీ రెమిషన్లే కట్టమని చెప్పేవి ఏమీలేవు

SRI A VENKATARAMA RAJU — ఉన్నదానిలో ఈ మొత్తం సొసైటీలకు lease రూపంలో ఉన్నట్టి భూమి అనిచెప్పారు అందులోనుంచికూడా ¼ మినహాయిస్తున్నారు ఇది రైతాంగమునకు grass కోసం పశువుల మేతకోసం లేకుండానా లేకపోతే పంటలుపండించే భూములుకూడా ఈ మినహాయింపులోకి వస్తాయా ?

THE HON SRI K CHANDRAMOULI — పశువులమేత అటువంటివాటికి అని ప్రధాన ఉద్దేశము

SRI PILLALAMARRI VENKATESWARLU — ఇప్పుడు మంత్రిగారు చెప్పారు గొడ్లమేతకోసం ¼ reserve చేస్తామని అంతేగాని పంటలు వేసుకొనడానికి reserve చేయ్యడం సరైన పద్ధతా అని ప్రశ్న వేస్తున్నాను

THE HON SRI K CHANDRAMOULI —ఇంతకీ ప్రత్యేకముగా reserve చేసేది ఏమీలేదండి అసలు Highest preference is given to Co operative Societies గ్రామంలోవున్న తక్కినవారంతాకూడా ప్రజలే అని వారుకూడా రైతులే అనేభావం వెంకటేశ్వర్లుగారికి ఎంత తొందరగా కలిగితే అంతమంచిది

SRI PILLALAMARRI VENKATESWARLU — అందరూకూడా రైతులే అనే భావం అందరికి ఉంటుంది మంత్రిగారి దృష్టిలో అందరూ ప్రజలే అని అంటే సంతోషమే మొదట మేము అంగీకరించినా అంగీకరించక పోయినా మంత్రిగారు గొడ్లకోసం reserve చెయ్యవలెనని చెప్పారు అయితే

కొంతమంది పూర్తిగా పంటలు raise చెయ్యడానికి auction వెయ్యడము జరుగుతూఉంది ఆ విషయము ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

THE HON SRI K CHANDRAMOULI —ఎప్పుడూ పెట్టిన rules అన్నీ default లోనే ఉంటాయి దానివల్ల వెంకటేశ్వర్లుగారే నష్టపడతారు

Deputy Registrars for the Co operative Sugar Factories

160

* 389 Q SRI P VENKATASUBBAYYA —Will the Hon the Minister for Planning and Industries be pleased to state

(a) the names of the Deputy Registrars that are in charge of the proposed co operative sugar factories at Chodavaram, Amudalavalsa, Palakol, Chittoor and Hindupur,

(b) the amount of share capital collected by these officers and

(c) the time they require to collect eight lakhs of rupees as desired by the Central Government ?

THE HON SRI K VENKATA RAO —

(a) and (b) A statement ‡ furnishing the information is placed on the Table of the House

(c) Six months from 1–8–1956

(A) (B) దీనికి సంబంధించిన statement సభవారి ముందర వుంచడమైంది

(C) 1–8–56 నుంచి 6 నెలలు

SRI C V SURYANARAYANA RAJU — అయ్యా ఇప్పటికైనా 8 లక్షలు పూర్తిచేసినట్లు ఎక్కడనుంచైనా report వచ్చిందా ?

THE HON SRI K VENKATA RAO —ఒకచోట 8 లక్షలు వచ్చింది ఆ Society కి licence యిచ్చి మిగిలినపని పూర్తి చేయడానికి చర్య తీసికుంటున్నాము

SRI A SATAYANARAYANA MURTHY —మన lands A B C అని మూడు రకాలుగా వున్నాయి C class లో తోటలు వేసినట్లయితే అపరాధపు పన్ను కట్టుతారు యీ sugar factories కోసమని చెప్పి చెరుకుతోటలు వేసినట్లయితే C class లో వున్న land కు అపరాధపు పన్ను లేకుండా చేస్తారా ?

‡ Vide appendix I at page 347 infra

అనే ప్రశ్న ఒకటిన్నీ రెండవది పాలకొల్లులో పెట్టబోయే factory కి రాజోలు తాలూకా దగ్గరగా వుంది ఆ తాలూకాలో వున్న రైతులను Palakol Society లో Share Holders గా చేర్చుకోవచ్చునా ?

TAE HON SRI K VEKATA RAO — రెండు ప్రశ్నలు వేసారు ఒకేమాటు మొట్టమొదటి విషయమేమో గోదావరి ప్రాజెక్టు కట్టిన తర్వాత C Class lands లో వేసుకొనే అవకాశము కల్గిస్తారు రెండవ విషయం ఏమంటే రాజోలు తాలూకావారు ఇదివరకే డబ్బు వసూలుచేస్తున్నారు ఇదట్లా ఎక్కడ వస్తుందంటే పాలకొల్లు factory కి పాలకొల్లు పట్టణములో వున్నవారు share capital యివ్వడము లేదు అద్దేపల్లి సత్యనారాయణగారు 10 వేల రూపాయలు యిచ్చారు ఆవూరి మొత్తముమీద 25 వేల రూపాయలు వచ్చింది అందువల్ల పాలకొల్లులో ఏ కారణంచేతనైనా factory లేకపోయే పరిస్థితి కలిగితే అది రాజోలు తాలూకావాండ్ల తప్పుకాదు పాలకొల్లు పట్టణంలో వున్నటువంటి డబ్బువున్న ధనవంతుల తప్పు

SRI A SATHYANARAYANA MURTHY — రాజోలు తాలూకా వారిని మేము చేర్చుకొంటామని చెప్పి Co operative Registrar కు వ్రాస్తే దానిని మా area లో చేర్చలేదు అందువల్ల వారు అంగీకరిస్తారా ? అనే ప్రశ్న నా ప్రశ్న?

THE HON SRI K VENKATA RAO — రాజోలు తాలూకావారి మీద ఆధారపడి పాలకొల్లులో factory పెట్టడానికి నేను అంగీకరించను రాజోలుతాలూకా చెరకుకొనే వాండ్లు Share Capital యిస్తామన్న వాండ్లు నాదగ్గరకు వచ్చారు చేర్చుకోడానికి అభ్యంతరమువుండదు కాని మొట్టమొదట సత్యనారాయణమూర్తిగారు సంజాయిషీ చెప్పాలి వారివూరిలో చేసిన పద్ధతిని గురించి

SRI B APPA RAO — అధ్యక్షా యీ చోడవరం ఫ్యాక్టరీ నిర్మాణము ఎంతలోపుగా పూర్తి ఔతుందో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON SRI K VENKATA RAO — 8 లక్షలు వసూలుచేసినా ఇంకా 10 లక్షలు వసూలుచేయాలి వారు వారు 8 లక్షలు చేర్చారు కనుక గవర్నమెంటు 8 లక్షలు share capital కింద యిస్తారు - ఈడబ్బు కొంచెము వెళ్లిన తర్వాత Government of India వారు 30 లక్షలరూపాయలదాకా అప్పు యిస్తారు వారు tenders పిలిచారు చర్యలుతీసుకొంటున్నారు త్వరలోనే పూర్తి ఔతుందని నేను ఆశిస్తున్నాను

[17th August 1956

SRI C V SURYANARAYANA RAJU —వీటికి 6 మాసాలు time ఐపోయిన తర్వాత క్రొత్తగా మేము start చేసుకుంటామంటే ఎవరికైనా permission యిస్తారా co operative basis మీద ?

THE HON SRI K VENKATA RAO — అసలు ఏదీ పూర్తి కావడం లేదు చాలబాధపడుకున్నాము యిపుడు ఇండియా లోవున్న quota అంతా పూర్తి ఔతుంది అదుచేత నామనవి ఏమిటంటే మొట్టమొదట కోరినటువంటి పెద్ద మనుష్యులు ఇంతావరకూడా తమ శక్తిసామర్థ్యాలు వినియోగించి యీ 6 నెలల లోపున దీనిని పూర్తిచేసేయత్నము చేయాలని కోరుతున్నాను

SRI A VENKATARAMA RAJU —యీ Co operative పద్ధతిమీద పెట్టేటటువంటి factory లో పెద్దఎత్తున share holders చేరేకపోవడానికి కారణము గతములో వున్నటువంటి marketing societies failure కారణమనేది మంత్రివర్గానికి తెలుసా

THE HON SRI K VENKATA RAO —దానికి దీనికి ఏమి సంబంధం లేదు అనేకచోట్ల లక్షలాది రూపాయలు యిచ్చారు marketing society లు ఎక్కడాపోలేదు ఇపుడు పాలకొల్లు గురించి ఆలోచించి చెప్పతేలాభములేదు మొత్తము 5 ప్రదేశాలలో డబ్బువసూలు ఔతుంది యీమధ్యన కొంచెము Stiffer attitude కు దిగిన తర్వాత Hindupur లో కూడా గతవారములో నేను వెళ్లినతర్వాత ఒక లక్షరూపాయలు అప్పుడేవసూలు ఐంది

SRI PILLALAMARRI VENKATESWARLU — ఇపుడు ఎక్కడైనాసరే requived quota పూర్తికాకపోతే అసలు factory ఏర్పడేటటువంటి పరిస్థితిలేకుండ పోతుంది కనుక ఇతర ప్రాంతాలలో ఎవరైనా మేము state చేస్తాము మేము డబ్బువసూలు చేస్తామని ముందుకువస్తే వారికి అవకాశము కల్పిస్తారా ?

THE HON SRI K VENKATA RAO —మేముకల్పించేది అవకాశం కాదండి అసలు Government of India వారి Plan లో ఆంధ్రదేశానికి 3 factories యిచ్చారు ఇది ఇండియాలో Highest quota ఏరాష్ట్రానికి 3 యివ్వలేదు 3 యిస్తే మనకు వున్నటువంటి పరిస్థితులలో ఎక్కువ లాభదాయకంగా వుంటుందని చెప్పి మేమేమో ఆరింటికికూడా సిఫార్సుచేశాము ఇంకా రెండు private factories కు సిఫార్సుచేశాము వారేమో లైసెన్సులు యివ్వాలి యీ ఆరింటిలో 5-కు యిస్తామని వాగ్దానము చేశారు మనకేమో Plan లో వున్న మొత్తము

17th August 1956]

60 లక్షలు రాయలసీమలో వసూలుకావడము కొంచెము బాధగా వుంటుంది గవర్నమెంటువారు స్వంతంగాకూడా ఇంకొక 8 లక్షలు కలిపి 14 లక్షల చొప్పున రాయలసీమలోను 18 లక్షల చొప్పున సర్కారుజిల్లాలలో కనుక share capital వసూలు చేసినట్లయితే గవర్నమెంటువారు మిగతా share capital యిచ్చి loan యిప్పించడానికి తీర్మానము చేసివున్నాము ఇదికనుక fail ఐపోతే మళ్ళీ వారు ఏమంటారో నన్నడిగితే లాభములేదు కనుక మిత్రులందరు తోడ్పడి factory ని అమలులోనికి వచ్చేటట్లు చేయడము మంచిది

Scaling down the debts of the tribal people in Agency areas

161

*375 Q SRI P VENKATASUBBAYYA

SRI VAVILALA GOPALAKRISHNAYYA — Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether it is a fact that the Government have appointed a four member committee to go into the question of scaling down the debts of the tribal people in the agency areas,

(b) if so, the terms of reference to the Committee

(c) the personnel of the Committee?

THE HON SRI A B NAGESWARA RAO —

(a), (b) & (c) A Committee consisting of the following five officers has been formed for this purpose and no terms of reference has been laid down

The Secretary to Government, Education & Endowments Department

The Secretary to Government Law Department

The Deputy Secretary to Government, Revenue (Food Production) Department

The Deputy Secretary to Government, Industries, Co operation & Labour Department

The Director of Tribal Welfare, Kakinada

SRI B RAJAYYA —అధ్యక్షా ఇంతవరకు ప్రభుత్వము వేసిన ప్రణాళికలు Agency areas లోని Scheduled tribes కు మాత్రము పరిమితముచేయబడినవి Plains లో వేలకొలది Scheduled tribes వున్నారు వీరి ఆర్థిక పరిస్థితి చాల

[17th August 1956

హీనంగా వున్నది కనుక ఈ ఋణవిముక్తి శాసనమును యీ plains లో వున్న యీ Scheduled tribes కు కూడా వర్తించేటట్లు ఆలోచిస్తుందా ?

THE HON SRI A B NAGESWARA RAO —Tribal welfare అందరికీకూడా వర్తిస్తుంది

SRI S VEMAYYA —Terms of reference అన్నారు యీ కమిటీని ఎపుడు appoint చేశారు ఎంతకాలము ప్రభుత్వం యీ terms of reference యిచ్చి యీ Committee function చేసేదానికి పూనుకుంటుందో తెలుసుకో వచ్చునా ?

THE HON SRI A B NAGESWARA RAO — యీ కమిటీని 17 6 56 తేదీన వేశారు ఏదో ఒకసారి meet అయింది Education Department ను ఒక memorandum యివ్వమన్నారు వారు memorandum తయారు చేసి ఇచ్చారు Draft regulation ప్రభుత్వ ఆలోచనలో వుంది

Exemptions under Prohibition Act

162

*392 Q SRI P VENKATASUBBAYYA —Will the Hon the Minister for Local Administration and Prohibition be pleased to state

(a) whether the Government have directed that foreign essences and Indian made genuine essences be exempted for a year from the operation of the restrictions under the Prohibition Act and

(b) if so the precautions that the Government would take against the misuse of the concession by the manufactures ?

THE HON SRI A B NAGESWARA RAO —

(a) The answer is in the affirmative

(b) The exemption has been granted on condition that the dealers concerned so organise the distribution that all opportunities for misuse are eliminated The Government have also reserved the right to revoke the exemption at any time during the period the exemption is in operation if they are satisfied that the exemption has led to any misuse

Sub station at Rayachoti

163

*453 Q SRI Y ADINARAYANA REDDI —Will the Hon the Minister for Electricity and Social Welfare be pleased to state

(a) whether the Government have decided to construct a 33 K Wt. sub-station at Rayachoti for supplying power to Rayachoti taluk in Cuddapah District,

17th August 1956]

(b) whether the Government have purchased a site for constructing the sub station at Rayachoti,

(c) the extent and cost of the site

(d) whether there had been any offer by anybody else to sell their lands to the Government for the same purpose at lesser cost and

(e) when the power is expected to be supplied to the consumers there?

THE HON SRI A B NAGESWARA RAO —

(a) Yes

(b) Proposals for acquisition of land have been forwarded by the Government Electricity Department to the Collector of Cuddapah

(c) 2 65 acres about Rs 1 600/

(d) No

(e) By about March 1957

Starred question postponed from the supplemental list for 14 8 1956

Taking over of the Elementary Schools in Nellore District by the Government

145

*304 Q SRI VAVILALA GOPALAKRISHNAYYA —Will the Hon the Chief Minister be pleased to place all the G Os issued in connection with the taking over of the Elementary Schools in Nellore District by the Government?

THE HON Dr B GOPALA REDDI —Copies of the G Os ‡ issued so far in connection with the taking over all aided Elementary Schools in Nellore District by the Government are placed on the Table of the House

SRI M NAGI REDDI — ఈ private management schools ను స్వాధీనంచేసుకోవటంలో compulsory అనేది కాకుండా వాండ్లకు ఇష్టమై చేసుకొనెటట్లయితే చేసుకొనడం లేకపోతే లేదు అనేది ప్రభుత్వంవారి G O లలో ఉన్నది ప్రభుత్వం నిర్ణయించినటువంటి places లో private management యిస్తామని అంగీకరిస్తే అప్పుడై నాపరే అంగీకరిస్తాం అని కొన్ని G O లు ఉన్నాయి ఈవిధంగా అయ్యేటట్లయితే ఇస్తామని ప్రభుత్వందగ్గర చెప్ప ఉపాధ్యాయుల దగ్గర ఇచ్చినట్లు బలవంతంగా వ్రాయించుకోవడం ఇదివరకు complaint రావడం

‡ Vide appendix II at page 348 infra

మున్నగునవన్నీ ప్రభుత్వంముందు ఉన్నాయి కాబట్టి అలా కాకుండా legal అడ్డంకులువుంటే ఆ అడ్డంకులను తొలగిస్తూ ప్రభుత్వం ఏదైనా బిల్లు తీసుకొని వచ్చిఅయినాసరే వెంటనే అన్ని management schools ను స్వాధీనం చేసు కొనుటకు ప్రభుత్వం ఎందుకు పూనుకోదు ?

THE HON Dr B GOPALA REDDI — ఆ ప్రయత్నంలోనే ఉన్నాము దానికి బిల్లుకూడ తయారుచేస్తున్నాము ప్రెసిడెంటు assent తీసుకొన వలసియున్నది Acquisition of proprietory rights అని ఉన్నాయి కాబట్టి దానికి ప్రెసిడెంటుగారి ఆమోదం తీసుకోవలసియున్నది Delhi వారికి ప్రభుత్వం పంపించి యున్నది Assent రాగానే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టుతారు ఈలోపల ఇవ్వదలచుకొన్నవారు ఆ school మాత్రం తీసుకొంటారు బిల్లు వచ్చినతర్వాత compulsory గ అన్నిటిని అట్లాగే తీసుకొంటారు

SRI M NAGI REEDI — ఈ ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేటటువంటి స్కూల్సుకుకూడ ఆ ఉపాధ్యాయులకు increment ఇచ్చుటలో వాండ్ల సర్వీసును బట్టి ఇవ్వడంఅనేది basis గ తీసుకోకుండా ఏదోకొంత merit నుబట్టి ఇవ్వాలిగాని అందరికి సర్వీసునుబట్టి compulsory గ ఇవ్వాలని ప్రభుత్వం ఏమీ సూచించలేదు

అందువల్ల recommendation merit ఉన్నవాండ్లకు merit అనేదానికోటి increments వస్తవేగాని సర్వీసును బట్టి రావు కాబట్టి ఆలోచించి సర్వీసునబట్టి increments ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON Dr B GOPALA REDDI — ఇపుడు private institutions తీసుకొన్నప్పుడు వారి seniority వగైరా fix చేసేటప్పుడు కొన్ని కొన్ని సూత్రాలు ఇదివరకే అవలంబిస్తూ వచ్చారు ఇపుడు బనగానపల్లె ఆంధ్రరాష్ట్రానికి వచ్చింది లేకుంటే Sandur, Pudukkota మద్రాసు ప్రభుత్వంలోకి విలీనం అయి పోయినాయి అప్పుడు అక్కడ ఉన్నటువంటి servants అందరికి ఎటువంటి seniority ఇవ్వవలెనన్న విషయం కొన్నిసూత్రాలమీద జరుగుతూ వచ్చింది వాండ్లు కూడ ఇంతకుముందు private management లో ఉంటూ వచ్చారు ఇపుడు District Board క్రింద వస్తున్నారు వాండ్లకు ఎంత seniority ఇవ్వాలి? District Board teachers కు ఎటువంటి seniority ఇవ్వాలి అనేటటువంటి విషయంకూడా ప్రభుత్వంవారు గమనించి తప్పకుండ సాధ్యమైనంతమందిని తీసు కోడానికి ప్రయత్నం చేస్తారేగాని త్రోసివుచ్చాలని ఉద్దేశంలేదు

II STATEMENT BY THE CHIEF MINISTER ON THE SPEECH OF SRI C SUBRAHMANYAM, FINANCE MINISTER, MADRAS, ON THE BORDER ISSUE

THE HON DR B GOPALA REDDI —Mr Speaker Sir, I have seen the Press reports in question I am not sure whether my friend the leader of the Madras Assembly has been correctly reported regarding some of the observations attributed to him I fear there has been some misunderstanding As you are aware Sir there have been some discussions and negotiations on this border issue with the Madras Government for sometime We did make some progress, but full agreement could not be reached The Chief Minister of Madras wrote to me on the 6th of April 1956 suggesting that we should resume the discussions from where they were left off in November 1955 We considered the matter very carefully but had to take into account the subsequent developments regarding realignment of States throughout the greater part of the country and we had to take note of the fact that similar boundry issues exist, or will arise, not only in our southern border but on other borders of the future Andhra Pradesh We felt that it would be extremely difficult to justify to public opinion in our State the settlement of the Madras Andhra boundry alone on a particular basis, if that basis was not applicable to the other borders of this State as well It is only for that reason that we informed the Government of India that it would be desirable for them to formulate uniform principles to settle all such boundry issues I wrote to the Chief Minister of Madras on the 20th June informing him of our view point and also sent him a copy of our official letter to the Government of India The reference in our Governor s address to this issue merely explained the stand we had taken, and that too after more than six weeks since the Governmet of Madras had been informed of our attitude After my letter of the 20th June I did not receive any further communication from the Chief Minister of Madras to suggest that the Madras Government still wished to have discussions with us at this stage It is therefore clear Sir, that we have not exceeded the bounds of inter State propriety or sprung any surprise on the Madras Government We shall of course, be only too glad to re-examine the matter further in the light of the reply that we may receive from the Government of India We are most anxious to have this border issue with Madras settled as quickly and amicably as possible and have already recognised that a controversy in public will not smoothen matters If the Government of India lay down general principles then a mutually satisfactory solution by negotiation or arbitration should not prove difficult

III ANNOUNCEMENT RE CONSTITUTION OF THE HOUSE COMMITTEE

Mr SPEAKER —Under rule 202 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly, made under clause (I) of Article 208 of the Constitution, I hereby nominate the following members to be the members of the House Committee for the financial year 1956 57

1 Sri Kalluru Subbarao Deputy Speaker (ex officio Chairman)

2 Sri A C Subba Reddi

3 ,, Ch S R V P Murthy Raju

4 ,, Peta Bapaiah

5 Srimati B Rukmini Devi

6 Sri P Gopalu Reddi

7 ,, Sheik Mohammad Rahamathulla

8 ,, B Sankaraiah

9 ,, Donda Sreeramamurty

10 ,, C V Suryanrayana Raju

11 , Raja Kakarlapudi Ramachandra Raju Bahadur

12 M Nageswara Rao

13 ,, M Rajaram

14 ,, M Nagi Reddi

15 ,, T Ramachandra Reddi

16 ,, Raja Sagi Suryanarayana Raju

SRI G YELLAMANDA REDDI —అధ్యక్షా నేను ఉపాధ్యాయుల గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకొనివచ్చాను దానిని గురించి statement చేయలేదు అదేరకంగా Revenue Minister గారి దృష్టికికూడా కంచెల గురించి ఒక విషయం తీసుకునివచ్చాను అప్పులనుగురించి point raise చేసినాను దానివిషయం ఈ session అయ్యేలోపలనే తప్పకుండా statement చేయించాలని కోరుతున్నాను

IV NON OFFICIAL BUSINESS

I BILLS

(1) THE ANDHRA DOWRY PROHIBITION BILL, 1955
(L A Bill No 11 of 1955)

SRI A KALESWARA RAO —Mr Speaker Sir, I move the Andhra Dowry Prohibition Bill, 1955 (L A Bill No 11 of 1955) be referred to a Select Committee consisting of 15 members

అధ్యక్షా మహాశయా వరకట్నాలు నిషేధించాలి అనే బిల్లు ఇదివరకే మన శాసనసభలో ఉండే అన్నిపార్టీలవారు ఏకగ్రీవంగా ప్రజాభిప్రాయానికి పంపించవలెనని ఆమోదించినందువల్ల వారికి కృతజ్ఞతను తెలుపుతున్నాను ప్రజా అభిప్రాయంకూడ అనుకూలంగానే వచ్చింది కొద్దిమంది మాత్రం కొంచెం సందేహం వెలిబుచ్చారు కాని ఎవరూ దానిని కేవలం వ్యతిరేకించినవారు లేరు అందులో ముఖ్యంగా కర్నూలులో జరిగినటువంటి ఆంధ్ర రాష్ట్ర మహాశాసంఘంవారు ఈ Dowry Bill కావాలని తీర్మానించారు అట్లాగే కుంభకోణంలో జరిగినటువంటి తమిళనాడు మహాశాసంఘంవారు ఈ Dowry Bill కావాలని వరకట్నాలను నిషేధించాలని తీర్మానించారు అంతేకాకుండా కృష్ణా జిల్లాలో చుట్టుప్రక్కల జల్లాలలో ఉండేటటువంటి వివిధపార్టీలకు చెందినటువంటి వారు - కొంతమంది నాకుతెలుసును - Communist సోదరీమణులు చాల తీవ్రంగా ప్రచారంచేసి దీనికి బలంఇచ్చారు అట్లాగే ప్రజలందరుకూడ దీనికి సహాయము చేశారు వాండ్లందరికీకూడ ప్రత్యేకంగా కృతజ్ఞత తెలుపుతూఉన్నాను ఎక్కడ జరిగినా, ఇందులో పార్టీ భేదము లేకుండానే ఆంధ్రదేశంలో ఇటువంటి సాంఘిక అభివృద్ధి అభ్యుదయకరమైనటువంటి శాసనాలకు అందరు తోడ్పడుతున్నాం ఇది ఆంధ్రదేశంలో వస్తున్నటువంటి ఆచారం పూర్వకాలంలో మాకు పెద్దలైన కొండా వెంకటప్పయ్య పంతులుగారు, నాగేశ్వరరావు పంతులుగారు ప్రకాశం పంతులుగారు నా సహచరులుగా ఉన్నటువంటి సాంబమూర్తి పంతులుగారు సీతారామశాస్త్రిగారు అటువంటివారు మాతో రాజకీయంగా భేదాభిప్రాయం లేనటువంటి న్యాపతి సుబ్బారావుగారు మోచర్ల రామచంద్రరావుగారు భూపతిరాజు వెంకటపతిరాజుగారు మొదలైన మితవాదులుకూడ సాంఘికవిషయాలు వచ్చేటప్పటికి ఆంధ్రదేశంలో అంతా ఏకంగా పోయేటటువంటిది ఒక ఆచారం ఉండినది ఆంధ్రదేశం ఈ సాంఘికవిషయాలలో అభ్యుదయకరంగా పోవడానికి వీరేశలింగం పంతులుగారు రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు ఇటువంటి మహానుభావులు వేసినటువంటి పునాదులు మనకు అభ్యుదయకరమైనటువంటిఆలోచనలతో, రాజకీయాలలో, ప్రతివిషయంలో

Sri A Kaleswara Rao] [17th August 1956

కూడ కాస్త radical గ ముందుకుపోయే అలవాట్లు ఏర్పడ్డాయి ప్రతి తరంలో ఈ తరంలోకూడా అట్లాగే వస్తున్నది కనుక ఇది సాంప్రదాయం ప్రకారం అన్నిపార్టీలు అంగీకరించినందుకు అందరికి నేను నా కృతజ్ఞతను తెలుపుతున్నాను ఇప్పుడు ఇంతకంటే ఎక్కువ చెప్ప ఎక్కువ time తీసుకోవలసిన అవసరంలేదు దీనియొక్క కష్టములు అందరికి తెలుసును ఒకమాటమాత్రం చెబుతాను ఈమధ్య ఏదో స్త్రీలకు ఆస్తివస్తుంది ఎందుకు ఈ dowry system ఆ స్త్రీలకు వచ్చె ఆస్తి భాగాన్నిచూచి వరకట్నాన్ని అడగకుండానే ఆడపిల్లలను పెండ్లిచేసుకొంటారు అనేమాట కొందరు అంటూవచ్చారు దీని విషయంలో మనం చూచాము తీరా వచ్చేటప్పటికి మితాక్షరకు సంబంధించి - మన దేశంలో మితాక్షరవర్తిస్తున్నటువంటి - విజ్ఞానాశ్వేరుడు రచించినటువంటి మితాక్షరవర్తిస్తున్నటువంటి మన ఆంధ్రదేశంలో దక్షిణ ప్రాంతంలో చివరకు వచ్చింది చెప్పడానికి వీలైంది ఏమిలేదు కుమార్లందరికికూడ వాండ్ల జన్మహక్కు అయినటువంటి భాగాలు ఉంటూఉన్నాయి తండ్రి కుమాళ్లకు వాండ్ల భాగాలు వాండ్లకు రావలసిందే పోతే చివరకు తండ్రిగారికి వచ్చే భాగం ఆయనకు ఎంత మిగులుతుందో ఆయన జీవితకాలంలో దానిని ఋణస్తులు కొట్టుకొని పోక పోతే విల్లుద్వారాగాని ఇతరత్రాగాని ఇతరులకు సంక్రమింపచేయకపోతే అందులోమాత్రం మళ్లా కుమారులూ కుమార్తెలూ భార్య తల్లి నలుగురు వారసులుగ వస్తారు

కాబట్టి ఇటువంటిపరిస్థితులలో ఈ మితాక్షర న్యాయశాస్త్రంబట్టి మన దేశంలో స్త్రీలకు వెంటనే వచ్చేటటువంటిదేమీలేదు అదిమనమందరమూ చదువుకొన్నాం తెలుసుకొన్నాం కాబట్టి ఎప్పుడో తండ్రి అనంతరం అతనివంతులో అప్పుడుండేటటువంటి కొడుకులు కూతుళ్ళు తల్లి భార్య ఎంతవస్తుందో అనే దానిని నమ్ముకొని ఎవరూకూడా పెండ్లిచేసుకోరు అసలు ఈ system తప్పు ధనంకోసం ఆస్తికోసం వివాహము చేసుకొంటున్నారనేది చాలా అనాగరికమైనటువంటి పద్ధతి ఎనాగరిక దేశాలలోకూడా లేదు England, America, Russia China దేశాలలోకూడా లేదు మనమేమిటో ఒక అధోగతికి పోయినాం Dowry system ను మహాత్మాగాంధీగారు తీవ్రంగా ఖండించారు దీనివల్ల ఒక వధువు (ఒక పెండ్లికాని అమ్మాయి) మట్టి మన్ను అంతకంటే ఏమిలేదు త్రాసులో గనుక ఒకవైపు వధువును మరొకవైపున వరుడిని తూచినట్లయితే ఈ వధువు యొక్కవిలువ ఏమీలేదు గనుక ఈమెమీద పదివేలు పడవేయాలి అప్పుడే వధువు వరుడితో సమానంగా తూగుతుంది అనగా ఎల్ల+10 thousand తో నయితే

వధువు వరుడితో సమానమవుతుంది కాబట్టి ఇది చాలా ఎచ్చివని వనికిమాలినపని అని మహాత్మాగాంధీగారు ఖండించారు అందులకు అందరూ ఒప్పుకొంటున్నారు ఇది చాలా దుఃఖకరమైనటువంటి స్త్రీలకు చాలా అవమానకరమైనటువంటి తల్లి తండ్రులకు చాలా కష్టాన్ని తెచ్చేటటువంటి ఆచారం అని విమర్శించారు ఇదివరిగా అమలు జరుగుతుందా ? లేదా అనేది ఒక సందేహం ఇతరులు చెయ్యంది మనం ఎందుకుచెయ్యాలి ? ఆంధ్రదేశం నిజంగా అభ్యుదయకరవిషయాలన్నిటిలో కూడా అందరుకలిసి ముందుకుపోవడం ఆచారంగాఉంది గనుక ఇదివరకే మనం బహుభార్యానిషేధం మున్నగువాటిని మొదటచేసినవాండ్లము వనమై నాము మనతోబాటు బొంబాయివచ్చింది సౌరాష్ట్రం కూడవచ్చిగాను తర్వాత All India వచ్చింది అట్లాగేకొద్ది రోజుల్లోనే ఇతరరాష్ట్రాలలోకూడా వీటినిచేస్తారనిన్నీ యావద్భారతదేశంలో కూడా దీనిని నిషేధిస్తారని నేను ఆశిస్తున్నాను ముఖ్యంగామనం ఇప్పుడు విశాలాంధ్రకు పోబోతున్నాం హిందూదేశంలో మూడవ State గా కాబోతున్నాం మూడుకోట్ల 25 లక్షలమందితో అటువంటి పనిని ప్రారంభిద్దాం స్త్రీలయొక్క హక్కులను కాపాడడానికి కష్టాలను తొలగించడానికి అనేక శాసనాలు ఏర్పడినవి రాజారామమోహనరాయ్ మొదలుకొని ఆఖరునవచ్చినట్టి మన నెహ్రూప్రభుత్వంలో జరిగిన 'అస్తి శాసనంవరకూ అనేకం జరిగినాయి ఇదొక్కటే మిగిలిఉంది దీనిని నిషేధిస్తే నైతికవిలువ వస్తుంది చాలా మంది ఇవ్వకుండా కూడా ఎగ్గొట్టడానికి వీలుంటుంది ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులకు అందరికీ ఉన్నవి ఇది మనం కొత్తగా ఏమి లేనిదానికి నేర్పడంగాదు ఇప్పుడు పట్టుకుంటే తప్పుసుమా శిక్షలుసుమా పోలీసువాళ్ళు తీసుకొనిపోతారు లేక ఎవరుపడితేవాళ్ళు కేసులుపెడతారు కేసులు పెడితే శిక్షలు తప్పవు తర్వాత జుల్మానా పడుతుంది ఆమోస్తరుగా మనం ఎప్పుడైతే పెట్టామో దానంతట అది కొత్తరూపంలో దేశంలో అమలు జరుగుతుంది ఎవరైనా భాగ్యవంతులైనవారు రహస్యంగా ఇచ్చుకొంటే మనకు ఏమీ నష్టంలేదు ఇది అంతా మనం మధ్యతరగతి ప్రజలకోసం సామాన్య ప్రజలకోసం ఎవరో భాగ్యవంతులు ఏదో చేసుకొంటారు అంటే దానిని మనం అంతతెలివిలోకి తీసుకోనవసరంలేదు మహారాజులను చేసుకోమనండి అది మనకేమంత ముఖ్యమైన సమస్యకాదు Provisions అంతాకూడా మన ఎదుట ఉన్నవి ఒక select కమిటీకి దీన్ని వేసి బిల్లుఏదయినా continue అయితే విశాలాంధ్రవచ్చినా ఆంధ్రప్రదేశ్ వచ్చినా continue అవుతుంది ఎందువల్లనంటే continuing State గనుక వచ్చేసమావేశమును September ఆఖరులోనో లేక October మొదటలోనో పెట్టబోతున్నారుగనుక ఈలోపల Select Committee

Sri A Kaleswara Rao] [17th August 1956

Report వచ్చినట్లయితే దానిని present చేసి తమందరియొక్క ఏకగ్రీవమైన సమ్మతితో సమర్పించుకొంటామని మనవిచేస్తూ తమందరూకూడా ఏకగ్రీవంగా దయచేసి Select Committee కి పంపడానికి ఒప్పుకోవలసిందని - కొన్ని పేరులను వారివారిని అడిగి అన్నిపార్టీలవారు ఉండేటట్లుగా వ్రాశాం కనుక తమరు అంగీకరించవలసిందని - కోరుతూ పేర్లను చదువుతున్నాను

Names of the Members of the Select Committee

1 The Hon Sri N Sanjeeva Reddi Home minister
2 The Hon Sri D Sanjivaiah Legal Minister
3 తర్వాత నేను ఉపపాదించినవాడిని
4 లక్ష్మణదాసుగారు
5 గాదిరాజు జగన్నాథరాజుగారు
6 శ్రీమతి అన్నపూర్ణమ్మ రాజా
7 శ్రీమతి N వెంకటరత్నమ్మ
8 జియ్యరుదాసుగారు
9 పప్పూరి రామాచారిగారు
10 విజయభాస్కరరెడ్డిగారు
11 రంగనాథ మొదలియార్
12 సూర్యనారాయణరాజుగారు
(పై ఇద్దరు సోషలిస్టుపార్టీ వారు)
13 రత్న సభాపతి సోషలిస్టుపార్టీ
14 D V సుబ్బారావుగారు
15 వెల్లంకి విశ్వేశ్వరరావుగారు
(పై ఇద్దరు కమ్యూనిస్టుపార్టీ)

ఈబిల్లును తమయెదుట పెట్టుతున్నాను గనుక తమరంతాకూడ ఏకగ్రీవంగా అంగీకరించాలని కోరుతున్నాను

SRI A YERUKU NAIDU — కమిటీలో ఎక్కువ ఆడపిల్లలు ఉన్న వారిని వేయకుండా చాలామందిని వేశారు మెంబర్లలో ఆడపిల్లలు ఎక్కువ ఉన్నవారినే వేయాలని మనవి చేస్తున్నాను

Mr SPEAKER — The question is

"That the Andhra Dowry Prohibition Bill 1955 (L A Bill No 11 of 1955) be referred to a Select Committee The following shall be the members of the Select Committee"

17th August 1956] [Mr Speaker

1 The Hon Sri N Sanjeeva Reddi (Chairman)
2 The Hon Sri D Sanjivayya
3 Sri A Kaleswara Rao
4 Sri L Lakshmana Dass
5 Sri G Jagannadha Raju
6 Srimathi Ch Ammanna Raja
7 Srimathi N Venkataratnamma
8 Sri T Iyyar Das
9 Sri P Ramacharlu
10 Sri Vijayabhaskara Reddi
11 Sri S Ranganatha Mudaliar
12 Sri P Suryanarayana Raju
13 Sri S Rathnasabhapathi Setty
14 Sri D V Subba Rao
15 Sri V Visweswara Rao

The motion is carried

THE HON Dr B GOPALA REDDI — ఎప్పటిలోగా Select Committee వారు నివేదికను అందజేయాలో తెలుపగోరుతాను

Mr SPEAKER —The report is due to this House within a month from this date

The cows and She-buffaloes Slaughter Prohibition Bill, 1956 (L A Bill No 7 of 1956)

SRI P VENKATASUBBAYYA — Sir I move that The Cows and She- buffaloes Slaughter Prohibition Bill 1956 (L A Bill No 7 of 1956) be taken into consideration

ఈ తీర్మానము నేను ప్రతిపాదిస్తూ కొన్ని విషయాలన సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను మన జాతి ఎత అయిన గాంధీమహాత్ముని అభిప్రాయములను తెలుసుకున్నతరువాత దానికి అనుగుణంగా మన అభిపాయాలు మారాలనే ఉద్దేశ్యంతో వారు Young India పత్రికలో 6–10–1921 లో ప్రకటించిన అభిప్రాయములకు చదువుచున్నాను

Cow protection to me is one of the most wonderful phenomena in human evolution It takes the human being beyond his species The cow to me means the entire sub human world Why the cow was selected for apotheosis is obvious to me The cow, in India, is the best

Sri P Venkatasubbayya] [17th August 1956

companion She was the giver of plenty Not only did she give milk but also made agriculture possible The cow is a poem of pity One reads pity in the gentle animal She is the mother of millions of Indian mankind The Protection of the cow means protection of all the whole dumb creation of God The ancient seer whoever he was began with the cow The appeal of the lower orders of creation is all the more forcible because it is speechless

గాంధీగారి అభిప్రాయంతో జవహర్లాల్ నెహ్రూగారు ఏకీభవిస్తారనుటలో మాకు సందేహంలేదు ఈ గోవధ నిషేధమును గురించి Indian Constitution లో 48 వ Article లో ఈ విధంగా వ్రాయబడింది

The State shall endeavour to organise agriculture and animal husbandry on modern and scientific lines and shall in particular, take steps for preserving and improving the breeds and prohibiting the slaughter of cows and calves and other milch and draught cattle

దీనిని ఆధారంగా తీసుకొని అనేక రాష్ట్రాలలో దీనిని అమలు జరుపుతున్నారు గోవధ నిషేధానికి ప్రెశిడెంటుగారు సమ్మతించరు వారు assent యివ్వరు కేంద్ర ప్రభుత్వం దీనిని oppose చేస్తుందనే భయం మనకు అక్కరలేదు

U P లో యిది అమలు జరుగుతోంది 1955వ సం॥లో ఉత్తరప్రదేశ్‌లో అమలుజరిపారు 1953 లో పంజాబులో అమలుజరిపారు 1956 లో జయపూర్‌లో అమలుజరిపారు PEPSU లోనూ మధ్యభారతలోనూ కూడా అమలులో ఉంది ఇన్నిరాష్ట్రాలలో అమలు జరుగుతుండగా ఒక్క మనరాష్ట్రంలో అమలు చేయుటకు కేంద్రప్రభుత్వం అంగీకరించదనుకోడం న్యాయంకాదు కాబట్టి దీనిని వెంటనే అమలుజరపాలని నా అభిప్రాయం

మనదేశం ముఖ్యంగా వ్యవసాయదేశం మనదేశంలో 29 5 కోట్ల ఎకరాల వ్యవసాయపు భూమివుంది నూటికి 83 మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు భారతదేశం మొత్తంమీద 205 లక్షల జనాభాలో 145 లక్షల మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు మనది వ్యవసాయదేశం కాబట్టి పశువులు ముఖ్యావసరం పశువులు లేనిచో వ్యవసాయం సాగదు ఇతర దేశాలలోవలె గుఱ్ఱములనుపయోగించ వచ్చునని కొందరంటున్నారు

అట్లు గుఱ్ఱాలు ఉపయోగించుకునేందుకు మనదేశ వాతావరణం అనుకూలించదు మనదేశంలో వ్యవసాయం అభివృద్ధిచేసుకోవాలంటే కోడెలు దున్నపోతులు చాలా అవసరం అందుచేత ముఖ్యంగా ఆవులను బర్రెలను పోషించాలి Cattle Breeding centres మంచి కోడెలను దున్నపోతులను తయారుచేసుకొనేందుకు పరిశోధనలు జరుపుతున్నాయి

17th August 1956] [Sri P Venkatasubbayya

బఱ్రెలను ఆవులను ఇతరులు సంహరిస్తుంటె మనం చూస్తూవూరుకుంటె తే మనం ఆ పశుజాతికి అన్యాయం చేసినట్లవుతుంది మానవులకు ఆవు పాలు అత్యవసరమని మనం గ్రహించాలి మనదేశంలో 73 లక్షల ఆవులు 49 లక్షల బఱ్రెలు ఉన్నాయి సంవత్సరానికి పాల ఉత్పత్తి ఒక్కొక్క ఆవు 413 పౌనులు ఒక్కొక్క బఱ్రె 1 111 పౌనుల పాలు ఇస్తున్నాయి ఇతరదేశాల్లో ఆవు 1 కి 8 వేల పౌనులు ఇస్తున్నాయి యు ఎస్ ఎ లో 5 పౌనులు పాలు ఇస్తున్నాయి ఈ విషయాలన్నింటినీ Planning Commission వారు సమీక్షచేసి మనదేశంలో పాల ఉత్పత్తి తక్కువగా వున్నదని వ్యక్తి 1 కి 5 5 ఔన్సుల పాలుమాత్రమె లభిస్తున్నాయని ఇది తక్కువ అనిసూచించారు మానవుని ఆరోగ్యం దృష్ట్యాకూడా పశుపోషణ అత్యవసరమని గ్రహించాలి గోవధను నిషేధించినట్లయితే పశుసంతానాభివృద్ధి సాధించుటకు వీలవుతుంది ఈ గోవధనిషేధం గురించి డా॥ రాజేంద్రప్రసాద్ గారు ఈక్రింది విధంగా అభిప్రాయ పడ్డారు

'In our country there is a religious sentiment attached to the cow and people do not like its being slaughtered nor can they tolerate that being done Therefore the brave advice that is sometimes offered that all useless cattle should be straight away slaughtered is given more out of bravedo than out of wisdom My feeling is that if we try to under take this reform we would not be able to make much headway and we would be creating opposition and discontent against us in quite a large section of the people

ఆచార్య వినోబాభావేగారు సర్వోదయ అనే పత్రికలో 1951 సం॥రం నవంబరు నెలలో ఇదే అభిప్రాయమును వెల్లడించారు హరిజన సేవక్ సంఘ్ అనే పత్రికలో 22 8-53 తేదీన గోవధను నిషేధించాలని ప్రకటించారు

Mr SPEAKER — There is an amendment before the House that the Bill be sent for circulation Why such a long discussion on the matter now?

SRI P VENKATASUBBAYAA —Within a few minutes I am closing

Mr SPEAKER —If you want to oppose the amendment for circulation, you can make a long speech and you will have another opportunity But if you do not oppose the amendment for circulation, why such a long speech

SRI P VENKATASUBBAYYA —I am not opposing the official amendment for circulation

Recommendations of the Cattle Preservation and Development Committee వారు 6-11 1948 లో తమ అభిప్రాయమును క్రింది విధంగా వివరించారు

This Committe is of opinion that slaughter of cattle is not desirable in India under any circumstances whatsoever and that its prohibition shall be enforced by law The prosperity of India to a very large extent depends on her cattle and the soul of the country can feel satisfied only if cattle slaughter is banned completely and simultaneous steps are taken to improve the cattle which are in a deplorable condition at present

ఇది అనేకవిధములుగా ప్రజాభిప్రాయాన్ని చు రగొన్నటువంటి బిల్లు ఈ విషయము Gazette లో publish చేసనతరువాత వందలాది తీర్మానములు తెలిగ్రాములు వచ్చినవి అవన్నీ కావాలంటే నేను చూపించుటకు సద్ధంగా ఉన్నాను కొందరు public opinion కావాలంటున్నారు కాబట్టి త్వరలో public opinion ను తీసుకోవలసందిగా కోరుతూ విరమిస్తున్నాను

THE HON SRI K OBULA REDDI —Sir, I move this amendment

Mr SPEAKER — Motion moved —

That the Cows and She buffaloes Slaughter Prohibition Bill, 1956, be taken into consideration

THE HON SRI K OBULA REDDI — Mr Speaker Sir, I move the following amendment —

'That the Cows and She buffaloes Slaughter Prohibition Bill 1956 be circulated for the purpose of eliciting opinion there on "

ఇదిచాల వివాదిగ్రస్తమైన సమస్య వెంకటసుబ్బయ్యగారు చెప్పినట్లు పెద్ద వారి దగ్గరనుంచి ష ఖూలు జనంవరకు తమ దృష్టిఅంతా దీనిమీదే కేంద్రీకరిం చారు మూడుఅంశాలవల్ల పశువధ నిషేధంఅవసరం అని భావించేవారు ఉన్నారు ఒకటి దేశంలో కావలసనంతపాడిలేదు గనుక పిల్లలు జెల్లలు అంతాకూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకొనేదానికి పాలుత్రాగడం అత్యావసరం గనుక పాడి పరిశ్ర మను పోషంచేదానికి పశువధ నిషేధించడంఅవసరమని చెప్పేవర్గంవారుఉన్నారు రెండవది పశుసంపద అభివృద్ధి కావాలంటే పశువధ నిషేధించాలని చెప్పేవారు

పశుసంపద అభివృద్ధికొరకు పనికిమాలిన నిరుపయోగమైన పశువులు తృణాలు అనిచెప్పేవారు ఉన్నారు మూడవది జీవకారుణ్యంకొరకు ఆపశువు ఎలాంటిదైనా అయినా దానిపై చేయిచేసుకోరాదనే అభిప్రాయం కలిగినవారుకూడా ఉన్నారు ఇక్కడ వెంకటసుబ్బయ్యగారు గాంధీగారిని quote చేశారు ఆ గాంధీగారే చాలా బాధపడుతున్న ఒక పశువును చూడలేక చంపించిన నిదర్శనంకూడా లేకపోలేదు అలాంటివారి అడుగుజాడల్లో నడుస్తున్న జవహర్‌లాల్ నెహ్రూ అలాంటివారు ఈవిషయంలో హెచ్చుశ్రద్ధ చూపించి అమలు జరుపుతారనే విశ్వాసం నాకు లేకుండ పోలేదని వెంకటసుబ్బయ్యగారుచెప్పారు ఈచర్చ లోక్‌సభలో వచ్చినప్పుడు జవహర్‌లాల్ నెహ్రూగారు పశువధ నిషేధించడానికి ఇష్టపడలేదు oppose కూడా చేశారు అయితే చివరకు ఇది మనకు సంబంధించినది కాదని States కే వదిలి పెట్టడం జరిగింది వెంకటసుబ్బయ్యగారు Constitution లోని 48వ Article ప్రసక్తితెచ్చారు 48వ Article తప్పనిసరిగా పశువధ నిషేధించాలనేదానికి సంబంధించినదికాదు States కు ఏమాత్రం obligation లేదు అయితే మనదేశము మిగతా దేశాలవంటిదికాదు మతనమ్మకాలతో కూడినది అందువల్ల కొంతమంది జీవకారుణ్యం కలిగినవారు దీనికి ప్రత్యేకమైన సంస్థలు వ్యవస్థలు ఏర్పాటుచేసి గోశాలలనుకూడా నిర్మించారు మన ఆంధ్రరాష్ట్రంలో 24 గోశాలలు ఉన్నాయి Funds లేక చాల నికృష్టమైనస్థితిలో గోశాలలు నడుస్తున్నాయి ఆవులను బఱ్ఱెలను చంపరాదనేది మాత్రమే ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము 1 పాడి అభివృద్ధికొరకు 2 జీవకారుణ్యంకొరకు జీవకారుణ్యం అనేది సర్వేసర్వత్రా అభిలషించవలసిన విషయం జీవకారుణ్యంమీదనే ప్రతిఅంశం ప్రతివిషయం తేల్చాలనుకొన్నట్లయితే ఆవు బఱ్ఱెమాత్రమే కాకుండా కోడి కోడిగ్రుడ్డు చేపలు ఆఖరకు కూరగాయలు కూడా దీనిక్రిందకు వస్తాయి జీవంలేనిది ఏదోచెప్పండి అని అడిగేవారుకూడా ఈదేశంలో ఉన్నారు జీవకారుణ్యంసంగతి అలా ఉంచుదాము ఈదేశం కేవలం మతనమ్మకాలతో కూడుకొన్నది దాని పరిణామ ఫలితాలు పరకంగా ఉన్నా మిగతా విషయాలతో నిమిత్తంలేకుండా గోవధ నిషేధంమాత్రం జరగాలి భారతదేశంలో మొదటనుంచీకూడా మహనీయులందరు గోబ్రాహ్మణ రక్షణార్థం దీక్షవహించడమే కాకుండా ఆహుతికూడా అయిపోయారు అలాంటి దేశంలో స్వరాజ్యం వచ్చిన తరువాత ప్రజాప్రభుత్వంలోకూడా గోవులయొక్క రక్షణలేక పోవడం చాలఅన్యాయమనిఅనడంలో అసహజమేమిలేదు గాంధిగారి పద్ధతిప్రకారం మనదేశం నడుచుకొన్నట్లయితే గోవులనేకాకుండా మిగతా పశుసంపదను అంటే చేపలను కోడిగ్రుడ్లును అన్నిటినీకూడా చంపడం నిషేధించవచ్చు అయితే గాంధీగారు చెప్పిన జీవితవిధానాన్ని మనం ఎవ్వరమూకూడా అమలుజరపడంలేదు

కనుక దీనిని అముజరపాలంటే చాలకష్టాలు ఉన్నాయి 14 సంవత్సరాలు దాటిన తరువాత పశువు ఎందుకు పనికిరాదు దానిని వృధాగా మేపాలి తగిన బీళ్లుకూడా ఈనాడు లేవు మనది వ్యవసాయకదేశం ఈ వ్యవసాయకదేశంలో యంత్రశక్తిమీద ఆధారపడేదానికి వీలులేదు పశుశక్తిమీద ఆధారపడడానికే అవకాశాలు ఉన్నాయి అలాంటప్పుడు పశువధ నిషేధించకపోయినట్లయితే వ్యవసాయానికి గొడ్డు ఏది అని ప్రశ్నిస్తున్నారు గుఱ్ఱాలను తీసుకొచ్చి వ్యవసాయం చేసే దేశంకాదు ఇది ఎద్దులతో దున్నపోతులతో మాత్రమే వ్యవసాయంచేసే దేశం కనుక ఈ పశుసంహారణను నిషేధించాలని అంటున్నారు అటువంటప్పుడు మంచి పశువులు కావాలని కోరుకోవాలిగాని నిరుపయోగమైన పశువులను కూడా ఉంచాలని చెప్పడం ఉచితమైన చర్చకు అవకాశం లభింప చేయదు ఇది ఎంత ప్రముఖమైనదో అంతచిక్కులకు లోనైనది రైతు పనికి మాలిన జంతువులనుకూడా ఇంట్లో పెట్టుకొని మేపాలంటే పశుగ్రాసం లేదన్నసంగతి మనం గుర్తించుకోవాలి బ్రిటిష్ పరిపాలన యొక్క పరిణామంగా వచ్చిన ఈ దుష్ఫలితాలవల్ల ఆహారపైరులే కాకుండా వ్యాపార పైరులుకూడా పండిస్తున్నారు ఇదివరకు 10 ఎకరాల భూవసతిగల రైతు అందులో రెండెకరాలు పశువుల బీడుక్రింద ఉంచుకొంటూ ఉండేవాడు ఇది డబ్బుయుగం కాబట్టి డబ్బుకొరకు ఆ రెండెకరాలలోను వేరుసెనగగాని లేక పొగాకు మిరపకాయలు లేక ధనియాలు మొదలైన పైరులను వేస్తున్నాడు ఆవిధంగా డబ్బుకొరకు పశువుల నోటికాడి బీళ్లను సాగుక్రిందకు తీసుకున్నాడు గడ్డి సమస్య తీవ్రంగా ఉన్న ఈ సందర్భంలో పనికి మాలిన పశువులను కూడా మేపాలంటే రైతుకు ఎంతోబాధగా ఉంటుంది ఈ విషయంలో member లకు దేశంలో ఉండేమహనీయులందరకు ఎంతగట్టి నమ్మకం ఉన్నప్పటికీ ఇది ఆర్థికసంబంధమైన విషయం గనుక పశువులన్నిటిని తప్పనిసరిగా పెంచాలంటె ఎవరిచేతకాదు అప్పుడు ప్రభుత్వం రైతు యొక్క అండకు రావాలి ఇప్పుడు కొంతమంది వ్యక్తులు జీవకారుణ్యం దృష్టిలో గోశాలలు నిర్మాణంచేసినడుపుతున్నా అది సాధ్యంకాకుండా ఉన్నది అది ప్రభుత్వమే అమలులోకి తీసుకురావాలి దానిని అమలులోకి తీసుకురావాలన్న ఆలోచన ప్రభుత్వానికి కూడా ఉన్నది 76 లక్షల రూపాయలు గోశాలలకు ఏర్పాటుచేయాలని ప్రభుత్వము యొక్క ఆశయం అడవులలో చాల పుష్కలంగా విస్తారంగా గ్రాసం ఉన్నది కనుక పనికి మాలిన పశువులన్నింటిని అక్కడకు తీసుకువెళ్ళి వాటిమీద ఒక ఉద్యోగ వ్యవస్థను ఏర్పాటుచేసి అక్కడ ఈపశువులను మేపాలన్న ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉన్నది

17th August 1956]

అందుకని అది చాలాచిక్కులతో కూడుకొనిఉన్నది మనము ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని అనుసరించి ప్రజాభిప్రాయానికి అవకాశమిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఇది move చేయబడింది కనుక దీనిని అందరు ఆమోదిస్తారని నమ్ము చున్నాను

Mr SPEAKER — Amendment moved

'That the Cows and She buffaloes Slaughter Prohibition Bill 1956 be circulated for the purpose of eliciting opinion thereon

SRI T G THIMMAIAH SETTY — అధ్యక్షా ఈ బిల్లువిషయంలో వెంకటసుబ్బయ్యగారు వివరంగా చెప్పినారు గోమాత హిందువులకే కాకుండా అన్నిజాతుల వారికి ముఖ్యమైనది 33 కోట్ల దేవతలు గోవులో ఉంటా రని మనము పటములలోకూడ చూస్తూఉంటాము అటువంటి గోమాతను చంపే దానివల్ల దేశానికి అరిష్టమేకాకుండా ప్రజకుకూడా అరిష్టదాయకంగా ఉంటుంది అయితే దానిలో కొన్నిచిక్కులు ఉన్నవని మంత్రిగారు చెప్పుతున్నారు గడ్డి సమస్యవల్ల మనము గొవునుచంపే పరిస్థితి తటస్తపడుతుందని అంటున్నారు కాని ఆవిధంగా అయితే మనుష్యులకు ఆహారకొరత ఉండేటప్పుడు మనలో పనికిరాని మానవులనుగాని మన తల్లులనుగాని మనము ఎందుకు చంపరాదని ప్రశ్నిస్తున్నాను Shortage of grass కంటె Shortage of food మనకు ఇంకా కష్టమైనటువంటి సమస్య కాని మనము ఆవిధంగా ఆలోచిస్తున్నాము గోవును మనము తల్లిగా భావిస్తున్నాము ఈబిల్లు విషయంలో ప్రజాభిప్రాయము ఇదివరలోనే సేకరించడం జరిగింది ప్రజలలో 99 percent దీనికి వ్యతిరేకంగా లేరు కనుక దీనికి Select Co nmittee ని వేసి దీనిని త్వరగా ఒక చట్టరూపములో తీసుకురావలసిందని కోరు తున్నాను

THE HON SRI K. OBULA REDDI —It is said that I am opposing this Bill on grounds that I want to slaughter these animals because that will be helpful to the ryots That is not my opinion We are following democratic principles and I feel that this is an important Bill. People also will be given an opportunity to express their opinion

SRI A KALESWARA RAO — Public opinion సేకరించడానికి 4 నెలల వ్యవధిఇస్తే బాగుంటుంది

THE HON SRI K OBULA REDDI —I have no objection for 4 months

Mr SPEAKER —Mr Venkatasubbayya! Do you oppose the motion for circulation as proposed by the Government amendment ?

SRI P VENKATASUBBAYYA —Sir, I do not oppose the motion for circulation

Mr SPEAKER —The question is

That the Cows and She Buffaloes Slaughter Prohibition Bill, 1956 be circulated for the purpose of eliciting opinion thereon, and that the opinion shall be received within four months

The motion was carried

Mr SPEAKER — Now, we shall go to the next item of the agenda దీనినిగురించి opposition side వారిని అడిగాను వారు దీన్ని ఒప్పుకోము అన్నారు

SRI A KALESWARA RAO —ఒప్పుకోము అంటె వారికి బళ్లారి వ్యతిరేకం గనుక బళ్లారి రాకూడదని వారి ఉద్దేశము

SRI PILLALAMARRI VENKATESWARLU — ఏదో పెద్దవారని ప్రతిదానికి ఎదురు మాట్లాడడమెందుకని మెదలకుండా ఊరుకున్నాము కాని ప్రతిదానికిని వారు ఈవిధంగా aspersions వేయడం సరికాదు దాన్ని వారు ఒప్పుకోరు ' అనడం సరికాదు ఏదైనా అభిప్రాయంవుంటె సరిగా చెప్పాలిగాని ఆవిధంగా చెప్పకూడదు

SRI A KALESWARA RAO — ఇదివరకు ఈ చర్చలు వచ్చినప్పుడు సుందరయ్యగారు బళ్లారిమాత్రము మాకు అక్కరలేదని తక్కినవాటితో ఏకీభవిస్తామని చెప్పారు కనుకనే ఈవిధంగా చెప్పుతున్నాను ఇప్పుడు ఈ తీర్మానం రాకపోతే ఏమీప్రయోజనముండదు ఇప్పటికే చాలా ఆలస్యమైపోయింది లోక్ సభలో అప్పుడే ఈబిల్లు pass అయిపోయింది రాజ్యసభలోనైనా ఏమైనా చేయడానికి వీలుంటుందేమోననే నా ఉద్దేశము

SRI PILLALAMARRI VENKATESWARLU — Point of order, Sir ఇప్పుడు business order ఏమైనా arrange చేశారా ?

Mr SPEAKER — Yes I will follow the order Unless the members who got the ballot give up their right I cannot interfere

SRI A KALESWARA RAO — If that is so, I have no objection

Mr SPEAKER — Mr Visweswara Rao will now move his motion

V-2 NON OFFICIAL RESOLUTIONS RE

(1) *House sites for Harijans*

SRI V VISWESWARA RAO — Mr Speaker Sir I move the following resolution

'This Assembly recommends to Government to provide house sites for Harijans under the Land Acquisition Act and also to make rules to minimise the procedure thereto

ఈ విషయంలో ప్రతిరోజుకూడ శాసనసభలో ప్రశ్నల సందర్భంలో ఈ గ్రామం ఆ గ్రామం అనే విధంగా ఈ సమస్య ప్రభుత్వము దృష్టికి తీసుకురావడం జరుగుతూఉన్నది కనీసం ప్రధాన విషయాలు కొన్ని ఈ సభయొక్క దృష్టికి తీసుకొని వస్తామనే ఉద్దేశంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాను కాని ఈ చర్చ సందర్భంలోనైనా సరె ఆ Department కు సంబంధించిన మంత్రిగారు ఉండి ఇక్కడ శాసన సభ్యులు తెలియచేసేటటువంటి అభిప్రాయాలు వారు గ్రహిస్తారని ఆశించాను కాని ఈనాడుకూడ ఆ మంత్రిగారు లేరు హరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని భారతదేశములో ఉన్నటువంటి ఈ అంటుదోషాన్ని పోగొట్టవలెనని అనేకసార్లు మనము ప్రచారముచేస్తూ వచ్చాము ఇది ప్రభుత్వముకూడా గుర్తించి హరిజనుల ఇళ్లస్థలాలకు ఏదో కొంత డబ్బు కేటాయించాలని ఆవిధంగా rules కూడా సవరించి వారికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వము ఒక G O కూడా తీసుకువచ్చింది అయితే ఆ G O లో ఇంకొక విషయంకూడా చేర్కొన్నారు ఆ ఇళ్లస్థలాలుకూడా ఎక్కడో ఇవ్వడంకాదు దానికి అనుగుణ్యమైనటువంటి ప్రాంతాలలోనే ఇవ్వాలనికూడ అందులో ఉన్నది పూర్వం ఎప్పుడో హరిజనుల పేటలని వేరే కడుతూ ఉండేవారు కాని ఇప్పుడు ఆవిధంగా కాకుండా గ్రామానికి అందుబాటులోనె గ్రామంతో కలుపుకొనే వీరి ఇళ్లు ఉండాలని ప్రశ్నల సందర్భంలో అనేకసార్లు తెలియజేయడం జరుగుతూ ఉన్నది అందువల్ల గ్రామానికి దగ్గరగానే మనము ఇచ్చే ఇళ్లస్థలాలు ఉండాలి రెండవది metal roads కు సమీపములోనే ఇవి ఉండాలికూడ ఇవి గ్రామానికి దూరంగా ఉన్నట్లయితె వారికి విద్యావిషయంలోకూడ చాలా ఇబ్బందిగా ఉంటుంది ఎందుకంటే ఒకే గ్రామానికి రెండు schools ఇవ్వడానికి వీలులేదనే అభ్యంతరం ఉంటుంది కనుక వీరి ఇళ్లస్థలాలు school కు కూడా దగ్గరగా ఉండాలనేదికూడ గమనించవలసి యుంటుంది అదేవిధంగానే వారికి మంచినీళ్ల సౌకర్యాలుగూడ దగ్గరగా ఉండాలి ఈ విధంగా చూచినప్పుడు, హరిజనులకు ఇన్ని సౌకర్యములు కలుగజేయవలెనని ప్రభుత్వము ఒకప్రక్కన చెప్పుతూ ఉన్నది గాని ఈ విషయాలలో ఒక్క petition విషయం తీసుకొన్నట్లయితే, 7 8 సంవత్సరములనైనప్పు

టికినీ అది పరిష్కారం కానటువంటి పరిస్థితులు ఉన్నాయి ఇది ప్రశ్నలసందర్భంలో కూడా వచ్చింది ఈలప్రోలుసంగతి తీసుకొండి 7 8 సంవత్సరాలక్రిందటనే వాళ్లు తొమ్మిది వందల రూపాయలు డబ్బుకట్టారు కాని ఆ petition విచారించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టింది ఈ procedure అంతా Land Acquisition Act లో ఉన్నది వారు petition పెట్టాలి Petition పెట్టినతరువాత ఆ Inspector విచారిస్తారు విచారించినతరువాత proposal Gazette లో notify చేయాలి ఈ విధంగా ఈ procedure అంతా చాల కాలము తీసుకొంటుంది దీని తరువాత ఆ భూఖామందుకు ఈ విధంగా యీ భూమి తీసుకొంటామని ఒక నోటీసు serve చేయాలి ఆ నోటీసు సామాన్యంగా serve కాద దానికి కొన్ని నెలలు పడుతుంది అది serve అయినతరువాత దానికి విచారణ జరగాలి కాని కొన్ని నెలలు అయినప్పటికి కూడ ఈ విచారణ జరగదు ఇదంతా అయినతరువాత draft declaration అనేది ప్రకటించాలి ఈ draft declaration ప్రకటించిన తరువాత Section 6 Section 7 క్రింద నోటీసులు serve కావాలి ఈ నోటీసులు serve అవుతాయా అంటె serve కావు ఒక వేళ serve అయినప్పటికీ ఈ procedure అంతా అయ్యేటప్పటికి నేను చెప్పిన ఈలప్రోలులో 4 సంవత్సరాలు పట్టింది అప్పుడు draft declaration ప్రకటించడం జరిగింది ఈ draft declaration ప్రకటించినతరువాత మళ్లీ ప్రభుత్వము ఒక G O అడ్డముపెట్టి ఈ గ్రామంలో మెట్ట ఉన్నది కాబట్టి మాగాణి ఇవ్వడానికి వీలులేదని ఒక G O quote చేశారు — అది G O No 1356, dated 15-12-1952 ఆ G O లో ఏ గ్రామంలోనైనాసరే మెట్ట ఉంటె మాగాణి ఇవ్వకూడదు అని చెప్పారు ఈ విధంగా ఒకప్రక్కనేమో గ్రామానికి ఆనుకొనే గ్రామం ప్రక్కనే హరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఒక G O లో చెప్పుతూ రెండవవైపు ఎక్కడైనాసరే మెట్ట ఉంటె మాగాణి ఇవ్వకూడదు అని చెప్పుతున్నారు ఈ మధ్యన గన్నవరం తాలూకాలో కొంగల్లువిషయంలో గవర్నమెంటు ఒక సమాధానం పంపించింది దాంట్లో 'It was reported that there were suitable dry lands in the village at a distance of one mile from the existing cheri ' అని చెప్పబడింది అంటె ఇప్పుడు ఉన్నటువంటి వ్యవసాయకుల పల్లెకు సుమారు మైలు దూరములో మెట్టఉన్నది కాబట్టి ఇక్కడ మాగాణి ఇవ్వడానికి వీలులేదని చెప్పారు వారు సుమారు పదిసంవత్సరములకిందట petition పెట్టారు పదిసంవత్సరముల తరువాత అది draft declaration stage కి వచ్చింది అది ఈ stage కి వచ్చినతరువాత కళ్ళు తెరచి 1952 లోని G O ను చూసి వెంటనే ఒక order పంపించారు మైలు దూరములో మెట్టఉన్నదని పోనీ ఆమైలుదూరములో ఉన్న ప్రదేశమైనా నివాస

యోగ్యముగా ఉన్నదాఅంటే లేదు నేను స్వయముగా చూచాను వర్షమువచ్చి నప్పుడు ఆ మెట్టభూమిలో నీళ్లునిలబడిపోతున్నాయి అక్కడ ఒక కాలవ ఉన్నది దానిలోకి ఈ నీరు పోవడానికి సౌకర్యంలేదు అది పేరుకుమాత్రమే మెట్ట దానిలో సాగుమాత్రంజరగడంలేదు ఆ భూమిలో వ్యవసాయకూలీలు ఈవేళ ఉండాలని అంటారు ఇందాక మంత్రిగారు ఆరోగ్యశాస్త్రరీత్యా మెట్టప్రాంతాలలో ఇళ్ళు ఉండడం మంచిదని అన్నారు అంటే మాగాణి ప్రాంతాలలో ఉండేవారు ఆరోగ్య సూత్రాలను పాటించడంలేదా ? ఒక మెట్ట ప్రాంతాలలోఉన్నవారె ఈ ఆరోగ్య సూత్రాలు పాటిస్తున్నారేమో నాకు తెలియడంలేదు ఒక G O లో నెహై గ్రామానికి అందుబాటులో ఉండాలని చెప్పుతూ రెండవదైపెమో మెట్టఉంటే మాగాణి ఇవ్వకూడదని చెప్పడం జరుగుతూఉన్నది రెండవది మొదటిదాన్ని nullify చేసే రూపములో చెప్పడం జరుగుతూఉంది

ఇక Government పరిస్థితిచూస్తే మొట్టమొదట్లో ఒక కోటి రూపాయలు హరిజన నిధి అన్నారు అదికేవలము హరిజనాభ్యుదయానికేనని అన్నారు మంచిదే నని సంతోషించాము కాని ఆ కోటి రూపాయలు క్రమేణా ఖర్చుచెస్తూవచ్చారు చిట్టచివరకు అది lapse అయిపోయిందని అన్నారు రెండు సంవత్సరాల క్రిందట పదిలక్షల నిధిని మరల ఏర్పాటుచేస్తూ ఈ నిధిని శాశ్వతముగా ఉంచుతాము అందులోనుంచి కొద్ది కొద్దిగా ఖర్చుచేస్తూ ప్రతిసంవత్సరము కొంత కలుపుతూ దానిని శాశ్వతముగా ఉండెటట్లు ఏర్పాటుచేస్తామని చెప్పారు గతసంవత్సరము కూడ ఆనిధినుంచే ఖర్చుచేశారు చిట్టచివరకు అది కాస్తకుడ పూర్తిగా ఖర్చు చేశారు అంతకు క్రితము బడ్జటులో రు 3 60 000 లు కేటాయిస్తుంటే యీ సంవత్సరము రెండు లక్షలే ఇచ్చారు యీ విధముగా ప్రతి సం॥ క్రమేణ కత్తిరించుకుంటూవచ్చారు ఈసొమ్ము జిల్లాలవారీగా ఖర్చువిభజిస్తే, ఒక్క కృష్ణా జిల్లాకు మాత్రము రు 5 600 లు హరిజన స్థలాలకు వచ్చిందట కృష్ణాజిల్లాలో ఎన్నికేసులు ఉన్నవి అంటే యిప్పటివరకు అవి draft regulation stage కు వచ్చి ప్రకటించటానికి సిద్ధముగా ఉన్నకేసులు ప్రకటించినకేసులు మొత్తము అన్నీ కలిపి అయిదు లక్షల రూపాయలు యిచ్చిన కేసులు ఉన్నవి అటువంటి పరిస్థితులలో ఆ జిల్లాకు వచ్చింది రు 5 600 లు మాత్రమే, కాని యీ రెండు లక్షల రూపాయలున్నూ ఏ basis మీద పంచారోనాకు తెలియదు కాని కృష్ణాజిల్లాకు మాత్రము ఎక్కువమంది హరిజనులకు యిళ్లి స్థలాలు యిది వరకే యిచ్చామని అన్నారో, లేకపోతే అక్కడ యిళ్లి స్థలములు అక్కరలేదని చెప్పారోనాకు తెలియదు కాని ఆజిల్లాకు రు 5 600 లు మాత్రమే యిచ్చారు

Sri Visweswara Rao] [17th August 1956

ఈ రు 5 600 లు ఏ basis మీద యిచ్చారో తెలియలేదు రెండులక్షల రూ కు రు 5 600 లు యిస్తే అది బహుశ ఎంత పరసెంటు అయిందో ఊహించటానికి లేకుండా ఉన్నది ఇక అక్కడనుంచి యింకాలోతుకు వెళ్ళితే యీ రు 5 600 లలోనే యిదివరకు కోర్టులలో డిక్రీలు అయిన వాటికి క్రింద ఏ రు 2 600 లో కట్టివేశారు ఈ సొమ్ముపోతే యింకా రు 3 000 లు మిగిలినవి అడిగితె మెముచేసేది యేమీలేదని అంటున్నారు ఒక ప్రక్కన హరిజనులకు యిళ్ల స్థలాలుయిస్తామని చెబుతూ యింతఖర్చు ఎందుకు అని చెప్పడం రెండవ ప్రక్కన అది ఆచరణలోచూస్తె మేము అంతా హరిజనాభ్యుదయానికే ఏదో చేస్తామనిచెప్పడం జరిగింది సంవత్సరానికి మూడు వేల రూపాయలు యిస్తామని చెప్పినప్పుడు ఒక ఆ Department కు దానికి సంబంధించిన యిళ్లస్థలాలు ఎటిషనులు విచారణయు వాటికొరకు travelling expenses, యిది అంతా చేయటానికి ఎంత మొత్తము అవుతుందో చూస్తే ఇది ఏదో కళ్లనీరు తుడవటానికితప్ప వేరే యేమీకాదని స్పష్టముగా కనబడుతున్నది ఇంకనూ ఇలాంటి కేసులు చెప్పాలంటే ఎన్నోఉన్నవి పది పన్నెండుకు పైగా చెప్పగలను ఉదాహరణకు బెజవాడ తాలూకాలో మొగలేరు గ్రామమువున్నది అదేవిధముగా South Vallur ఉన్నది వీటివిషయములో 8, 9 సంవత్సరాల క్రిందనే ఎటిషనులు యిచ్చారు అవి అన్నీ విచారించారు ఆఖరుకు అస్థలాలు యివ్వవచ్చేటప్పటికి ఆగ్రామాలలో మెట్ట మాగాణి అంతా కలిసివున్నవే మెట్టగావుండే భూములు అన్నీ అడవిప్రాంతాలు కాబట్టి అవి మీకు యివ్వము ఒక మైలుదూరములో ఉన్నప్పటికిని అక్కడికే వెళ్లాలి అనిచెప్పే ఒక G O ను అడ్డము పెట్టుకుని కాలయాపనచేయటానికి ప్రారంభించారు ఆవిషయము చెప్పవలసిన అవసరము ఉన్నది ఆవిధముగా చెప్పడము అక్రమముగా ఉన్నది ఆగ్రామములో వరదలువచ్చినప్పుడు అక్కడ ఉన్న హరిజనులందరుకూడ కృష్ణలంకలలో మేము బాధలు పడలేకుండావున్నాము కృష్ణలంకలనుండి మేము బైటికి వచ్చివేస్తాము మాకు వేరే ఎక్కడైనా యిళ్ళ స్థలాలుఇవ్వండి అని అడిగారు ఎటిషనులుకూడా పెట్టారు చివరకు ఆ ఎటిషనులు కూడ విచారించారు 1952 వ సంవత్సరములో ఒక award pass చేసి ప్రభుత్వం స్వాధీనముచేసుకుంది దానికి రు 11 961 లు కట్టింది ప్రభుత్వము యొక్క B Register లో కూడ ఆ భూమి చేర్చింది కాని యింతవరకు ఆగ్రామ హరిజనులకు ఆ భూమిని స్వాధీనము చేయిలేదు ఎందుకు యివ్వడములేదని అడిగితే కోర్టులలో దావాలు pending గా ఉన్నవనిచెప్పారు కాని కోర్టులలోని దావాలకు ఏలాంటి సంబంధములేకుండా ప్రభుత్వము స్వాధీనము చేసుకుంది ఆ భూమిని వ్యవసాయ కూలీలకైనా యివ్వమని అడిగితే కోర్టులలోని దావాలు ఉన్నవనే

17th August 1956] [Sri V Visweswara Rao

సాకు అడ్డము వస్తున్నదని అంటున్నారు ప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చెపుతున్నారో అర్థము కావడము లేదు

ఇక పోతే బంజరుభూములు సమస్య ఒకటి ఉన్నది బంజరుభూములుకూడా యివ్వమని అడిగితే అదికూడ యివ్వటానికి వీలులేదు గనుక యివ్వము అని అంటున్నారు మరొక ఉదాహరణ చెబుతున్నాను కర్నూలు జిల్లాలో కొడిపాడు అనే గ్రామములో 1952 వ సంవత్సరములో ఎటిపనులు పెట్టారు 1952 వ సంవత్సరమునుంచి బంజరు భూములు ఆక్రమించుకున్నటువంటి మాస్టాలు పను వెళ్లగొట్టి అవి వ్యవసాయ కూలీలకు యివ్వవలెనని ప్రభుత్వము order pass చేసింది ఇది జరిగి యిప్పటికి రెండు సంవత్సరములు అయినప్పటికి ప్రభుత్వము ఏవిధమైన చర్యకూడా తీసుకోటానికి పూనుకోలేదు కాని యీ విషయములో కాగితములు మాత్రము జరుగుతూఉన్నవి కాని ఎందానికి యింకొకటి ముడి పెట్టుతూ వాయిదాలపైన వాయిదాలు వేస్తూ కాలయాపనచేయడము జరుగుతూన్నది కాని యింతవరకూ అవి అప్పచెప్పనేలేదు బంజర్లు అన్నప్పుడు అవి యివ్వమని ఎవరైనా పేద ప్రజలు సాగుచేసుకోటానికి ఆక్రమించుకున్నప్పుడు వాటిని స్వాధీనము చేసుకోటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సరియైనవికావు రెండవవైపున ప్రభుత్వం యిస్తామని చెప్పిన యిళ్లస్థలాలుకూడ యివ్వకుండా ఉండడము యిదిఅంతాకూడా ఊరకనే కాలయాపన చేయటానికి ప్రయత్నమే గాని వేరుకాదు అందువల్ల Land Acquisition Act లో కాలయాపన అనేది చేయటానికి వీలులేకుండా ప్రభుత్వం మార్పుచేయవలసిన అవసరము ఉన్నది చెబుతున్నాను

[At this stage House Sri T V Raghavulu (Temporary Chairman) occupaid the Chair]

SRI M RAJESWARA RAO — అధ్యక్షా గౌరవసభ్యులు విశ్వేశ్వరరావుగారు హరిజనులకు యిళ్లస్థలాలు యిచ్చే విషయములో వారికిఉన్న యిబ్బందిలను గురించి చెబుతూ వారియందు చూపించిన ఆదరణకు నేను వారికి నా కృతజ్ఞతాభి వందనములు హృదయపూర్వకముగా అర్పిస్తున్నాను అయితే నేను ప్రభుత్వ పక్షములో ఉన్నప్పటికినీ ఎప్పటికప్పుడు హరిజనులను గురించి ప్రభుత్వానికి సూచనలు చేస్తూనేఉన్నాను హరిజనులకుఉన్న యిబ్బందులు కష్టనిష్ఠురాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వదృష్టికి తెసుకుని వస్తున్నాను అయితే హరిజనుల యిళ్ల సమస్య విశ్వేశ్వరరావుగారు అనుకున్నంత చిన్న సమస్యగాదు వారు ఆవిధంగా చూడవద్దని నేను మనవిచేస్తున్నాను కోటిరూపాయలు హరిజనోభ్యుదయానికి

Sri M Rajeswara Rao] [17th August 1956

ఏర్పాటుచేసిన నిధి రానురాను lapse అయిపోయినట్లుగా మాట్లాడారు ఇదిగాక యింకా ఎవేవో విషయాలు చెప్పారు కాని వారు యిచ్చిన details తోను అభిప్రాయాలతోను నేను అంతగా ఏకీభవించలేక పోతున్నాను ఇంతవరకు ప్రభుత్వము వారు హరిజనులకు చేస్తున్న సదుపాయాలు ఎంతవరకు ఉపయోగపడినవో లేకపోతే ఆ నిధిని ఉపయోగించడములో ప్రభుత్వమునకు ఉన్న యిబ్బందులు ఏమిటో మనస్సులోపెట్టుకుని ప్రభుత్వదృష్టికి తెస్తూ సూచనలుచేయమని మనవిచేస్తున్నాను ఈవిషయములో ప్రభుత్వమువారు ఒక కమిటీనివేశారు అందులో నేనుకూడా ఒకసభ్యుడనే ఆకమిటీ గడచిన 8 వ తేదీననే ప్రభుత్వానికి ఒక నివేదికకూడ సమర్పించడము అయింది అందులో కమిటీవారు చేసిన సిఫార్సులన్నీ ప్రభుత్వం ఆమోదించినట్లయితే ఈహరిజన సమస్య చాలావరకూ తేలిపోతుందని నేను భావిస్తున్నాను ఈ సమస్యనుగురించి కమిటీ మీటింగులో అన్ని విషయాలు సుదీర్ఘముగా చర్చించబడ్డవి ఆవివరాలు ఏమిటో నేను ఈసమయంలో చెప్పకూడదు గనుక అందులోవున్న ముఖ్యాంశములు మనకందరకూ తెలిసినవే అయితే ప్రభుత్వము వారికి ఎంతవరకు సహాయపడగలదో చూడాలి ఇది చాలా పెద్ద సమస్య ఈహరిజనసమస్య యిప్పటికి ఎన్నో సంవత్సరాలుగా నలుగుతున్నప్పటికినీ యింతవరకు ఏకొద్దిగానుకూడ ఈసమస్య పరిష్కారము ప్రభుత్వం చేయలేకపోతున్నది ఇందులోవున్న సాధకబాధకములే కారణమనినాఅభిప్రాయము దేశములోవున్న హరిజనవాడలు గ్రామములలోగాని తాలూకాలలోగని అన్నింటినీ లెక్కజూచి ఈహరిజనులందరికి యిళ్ళస్థలాలకు భూములు సేకరించి యివ్వాలంటే గౌరవసభ్యులు కూర్మయ్యగారు దీనికి యాభై కోట్లకు పైగా ప్రభుత్వము ఖర్చుచేయవలసివుంటుందని అంచనావేసి చెప్పారు నిజమే ఇందులో ఏమాత్రము అనుమానములేదు ఇది చిన్నసమస్యకాదు హరిజనకుటుంబాలు దేశములో ఎన్నిఉన్నవో లెక్కచూస్తే వీరి అందరికి యిళ్ళస్థలాలు ఉచితముగాగాని మరొక విధముగాగాని యివ్వాలంటే ఎంత కష్టమో ఎంతధనము ఖర్చు చేయాలో గుర్తించకుండా చెబితే తీరేసమస్యకాదు యిది ఇంతసొమ్ము ప్రభుత్వం ఖర్చు చేయాలంటే ఎన్నో సంవత్సరాలు పడుతుంది ప్రభుత్వము మాత్రము యింతడబ్బు ఎక్కడినుంచి తెస్తుందనేదికూడ ఆలోచించాలి ప్రభుత్వం ప్రస్తుతానికి నాలుగు లక్షల వరకు కేటాయించారు గతసంవత్సరము పదిలక్షలు కేటాయించారు అదికాదు మనకు ఉన్నబడ్జెట్టుమొత్తంలో పది కోట్లు హరిజనులకు కేటాయించవలసిందేనని మన కమ్యూనిస్టు సభ్యులు చెప్పినట్లయితే అందుకు సంతోషమే వారిని support చేస్తాము కూడా కాని ప్రభుత్వము యింత డబ్బు కేటాయించే స్థితిలో ఉన్నదా అనేదే ప్రశ్న డబ్బు ఉంటె, యాభై కోట్లు ఖర్చు పోతుంది

17th August 1956] [Sri M Rajeswara Rao

సరే కాని ప్రస్తుతపు ధరలనుబట్టి యిప్పుడు ప్రభుత్వము యిస్తున్న compensation ను బట్టి లెక్కలు వస్తున్నవి Constitution కూడ amend అయింది దానిని దృష్టిలో పెట్టుకుని విశ్వేశ్వరరావుగారు ప్రభుత్వానికి suggest చేస్తే బాగా ఉంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఈవిషయాలన్నీ కమిటీ వారి దృష్టిలో లేకపోలేదు ఏది ఏమైనప్పటికినీ హారిజనులకు భూములు కొని యివ్వడమంటే Land Acquisition Act ను గురించి కొన్ని సూచనలు చేశారు దానిలోని procedure ను minimise చేయటానికి రూల్సుకూడ ఫ్రాము చేయాలని అన్నారు ఈలాంటి సూచనలు చేయడము యిప్పటినుంచే కాదు ఇప్పటికి నాలుగైదు సంవత్సరాలనుంచి చెబుతూనే ఉన్నారు సంజీవయ్య గారు కూడ last ministry లో ఉండగా ఒక statement కూడ యిచ్చారు ప్రభుత్వానికి తగిన సూచనలు చేశానని చెప్పారు అయితే యీ Land Aquisition Act లో ఉన్న లోపాలనుబట్టి land acquisition ఆలస్యమవుతున్నది ప్రస్తుతము ఉన్న Procedure ప్రకారము అమలుజరపడము తేలికకాదేమోనని అనుకున్నాను అందుకు emergency provisions ఉన్నవి ఈనాడు ప్రభుత్వం యిచ్చినటువంటి ఆర్డర్సు ప్రకారము యిళ్లస్థలాల విషయములో అన్ని కేసులలో కూడ emergency provisions invoke చేయాలని ప్రభుత్వం orders చేశారుగాని land acquisition proceedings వల్ల ఈనాడు యీ సమస్య వెంటనే పరిష్కారము అయిందని అనుకోటానికి వీలులేదు Emergency provisions apply చేసినప్పటికినీ యీ సమస్య వెంటనే పరిష్కారము కావడంలేదు కాబట్టి ఈవిషయంలో మరికొంత దీర్ఘముగా ఆలోచించవలసిన విషయమే Constitution లో 31 వ Article amend అయిందని వారు చెప్పారు ఈనాడు ప్రభుత్వం నిర్ణయించిన compensation ను question చేయుటానికి కోర్టువారికి అధికారములేదని Constitution amend చేశారుకాని, ప్రభుత్వం ఏ ధరఅయినా యివ్వవచ్చునని ఎల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు సూచిస్తున్నట్లుగా నేను అభిప్రాయపడుతున్నాను కాని యిది అంత తేలిక అయిన విషయము అని అనుకోకూడదు ఒక్కొక్క గ్రామములో ఉన్న పరిస్థితి మనము చూస్తూనే ఉన్నాము హరిజనులకు యిళ్లస్థలాలు యివ్వటానికి హరిజనులకు ఉన్న భూములే కొని యివ్వవలసివస్తున్నది హరిజనులకు ఎకరము అర ఎకరము 25 సెంట్లు ఉన్నవారు ఉన్నారు అటువంటి వాళ్ల భూములు కాస్తా కొనీ యివ్వవలసి వస్తున్నది వాళ్లకు ఉన్నదికాస్తా జీవనాధారముగా ఉన్నప్పుడు ఒక్కొక్క ఎకరము రెండువేల రూపాయలు ఖరీదుచేసే భూమిని తీసుకునివచ్చి ఎకరము ఒకటికి ఏబది రూపాయలకో కొనివేస్తాము కోర్టులకుకూడా question చేయటానికి అధికారములేదు కాబట్టి మా యిష్టమువచ్చినట్లుగా మేము

Sri M. Rajeswara Rao] [17th August 1956

compensation యిస్తాము అని అంటె యిది ఎంత సమంజసముగా ఉంటుందో చూడాలి వారుకూడ భూములు ఉన్నవారే మిత్రులు ఉన్నవారే అందుచేత యిది అంతాకాకుండా మనకు ఏదో discretionary powers ఉన్నవిగదా అని మనము అంత తేలికగా చూడకూడదు అయితే ప్రభుత్వానికి మేముకూడా కొన్ని సూచనలు చేస్తూనేఉన్నాము దీనికి సమగ్రమైన పథకము ప్రభుత్వమునకు యివ్వటానికి సిద్ధముగా ఉన్నామని చెబుతున్నారు అయితే కమిటీవేసినా ప్రభుత్వము information యివ్వడములేదని చెబుతున్న ప్పటికీకుడ ఎన్నిగ్రామాలకు ఎన్నిస్థలాలుకావాలి అనే వివరాలు ప్రభుత్వానికి రిపోర్టే లేదు ప్రభుత్వానికి అసలుసమాచారమేలేదు 1948 వ సంవత్సరములో ప్రభుత్వము appoint చేసినకమిటీకకూడ ఎప్పటికప్పుడు information కూడ ఇచ్చి నట్లులేదు కనీసము సంవత్సరానికి పదిలక్షల రూపాయలచొప్పున యాభై లక్షలు ఖర్చుచేస్తే 1952 వ సంవతరమునాటికి యీసమస్య పూర్తిఅవుతుందనే అభి ప్రాయానికివచ్చారు కాని యిప్పుడున్న estimates ప్రకారము ఒకలక్షస్థలాలకు పైగా కావలసి వుంటాయేమోనని మేము అభిప్రాయబడుతున్నాము కాని యిందులో సంతోషించవలసిన విషయము ఒక్కటి ఏమిటంటే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 32 లక్షల రూపాయలు కేవలము యిళ్ళ స్థలాలకోసము కేటాయిం చారు అయితే యీ ప్రణాళిక అయిదుసంవత్సరాలలోనూ సంవత్సరానికి 6 7 లక్షల రూపాయలుచొప్పున ఖర్చుచేసేటట్లుగా కేటాయింపుచేశారని తెలుస్తున్నది అంతేకాకుండా యీ ప్రణాళికకుగాని యిచ్చినకోటాసొమ్ముకు యింకాదానికి సరిసమానమైన మొత్తమును వారువారు తీసుకునివచ్చేటట్లయితే యీసొమ్ము మొత్తము ఏఅరవై డెభై లక్షల రూపాయిలలో అవుతుంది ఆవిధముగా డబ్బు సేకరించి ఖర్చుచేస్తే యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేలోపుగా యీహరిజనులకు యిళ్ళసమస్య కొంతఅయినా తేలటానికి అవకాశము ఉంటుం దని నేను అభిప్రాయపడుతున్నాను మనము Composite Madras Government క్రింద రాష్ట్రముకంతటికినీ అయిదు లక్షల రూపాయలు కేటాయిస్తూండేవారు అలాంటిది ఏసంవత్సరము బడ్జెటుచూచినాకూడా రెవిన్యూబడ్జెటుకు అయిదులక్షల కంటె ఎక్కువ మనకు ఎప్పుడూ కేటాయించినట్లు కనిపించలేదు కాన మన ఆంధ్ర ప్రభుత్వం వచ్చినతరువాత యీసమస్యకు చాలాప్రాధాన్యత యిచ్చారు

మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చినతరవాత ఈ సమస్యకు అత్యంతమైన ప్రాధా న్యము ఇచ్చి క్రిందటి ministry లో 10 లక్షలు దీనికోసము కేటాయించారు ఈ సంవత్సరం Budget allotment కాక మళ్లీ 4 లక్షలు ఇచ్చారు ఇళ్ల స్థలాల కోసము ఎంత డబ్బుఅయినా కేటాయించడానికి ప్రయత్నిస్తాము కాని ఇప్పు

డున్న Financial position చూచి చేస్తాము అంటున్నారు ప్రభుత్వాన్ని దానికి అభినందించవలసి ఉంటుంది కమ్యూనిస్టులు కూడా మాకు సహాయం చెయ్యడానికి సిద్ధముగా ఉన్నారు గాని కొంతమందికి ప్రతిసారి హరిజనులగురించి చెప్పుతూఉంటే కష్టముగా ఉంటుంది Last time వరదాచారిగారు ఇక్కడ ఉన్నప్పుడు ఎప్పుడు చూచినా హరిజనులకు అంటున్నారు మిగతా వారు ఏమైనారు మేము Minority గా ఉన్నాము మాకు ఎందుకు చెయలేదు అని అన్నారు ఆ విధంగా అనే సెక్షనుకూడా ఉన్నది అందుకని ప్రభుత్వాన్ని విమర్శ చెయ్యడమే కాకుండా ప్రజలందరి సహకారముతో ఈ సమస్యను పరిష్కరించవలసి ఉందని నా అభిప్రాయము ఇప్పుడు ఉన్న policy ప్రకారం హరిజన వాడలకు ఊరిబయట గ్రామానికి దూరముగా ఉంటూ ఉన్నవి ఈ విధానమునకు స్వస్తి చెప్పవలె నని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నాము మీరు ఒక ప్రక్కన Abolition of untouchability అని అంటూ ఒక ప్రక్కన హరిజనులకు ఇళ్లస్థలాలు దూరంలో ఇస్తున్నారు హరిజనులకు స్కూల్సు పెడుతున్నారు Hostels పెడుతున్నారు ఈ విధముగా ఎక్కడికక్కడ హరిజన Institutions పెరుగుతూఉంటే ఈ eradication చెయ్యడము ఎల్లా ఎప్పటికిఅవకాశం ఉంటుంది దానిని పునరాలోచించాలని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సూచన చేస్తున్నాము ఇప్పుడు ప్రభుత్వం G O లో ప్యాసు చేసి ప్రత్యేకముగా హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వవద్దు గ్రామానికి ఆనుకొని అందరితో కలిపి ఇళ్ల స్థలాలు ఇవ్వవలెను వీలైతే Caste Hindus అందరితో కలసి ఉండడానికి ఇష్టపడితే వారుకూడా పేద వారైతే హరిజనులతో సమంగా ఇళ్లస్థలాలు ఇవ్వాలని G O ఉన్నదిగాని ఎక్కడా implement కాలేదు సవర్ణులు వీరు కలుసుకొనే దానికి అవకాశంగా గ్రామానికి చేరువలో ఇళ్ళస్థలాలు ఇవ్వడములేదు ఇది కేవలము ఉద్యోగస్థుల పొరపాటు అని అనుకొంటున్నాను

తరువాత రిపోర్టు త్వరగా publish చేసి ఆ recommendations ఆమోదిస్తే ఈసమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకుంటున్నాను ఈవిషయంలో కమ్యూనిస్టులుకూడా సహాయంను అత్యంత ప్రేమ చూపుస్తున్నారు గాని కార్య రూపంలో ఎంతవరకు వస్తుందో చెప్పలేము మీరంతాకూడా మాతో సహకరించి ప్రభుత్వం ఈసమస్యను సామరస్యముగా పరిష్కరించేటట్లు కృషిచెయ్యవలెనని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను

SRI G SURYANARAYANA — అధ్యక్షా, హరిజనులకు ఇళ్లస్థలాలను గురించి ఈనాడు చర్చ జరుపుతున్నాము ఇది చాలా సంతోషమైన విషయము

Sri G Suryanarayana] [17th August 1956

మొదటినుంచి ఇక్కడ హరిజన subject వచ్చినపుడల్లా చాలామంది హరిజన ఇళ్ల స్థలాల గురించి వారి పురోభివృద్ధిని గురించి చెపుతున్నారు వింటున్నాము గాని మనరాష్ట్రములో ఎక్కడా హరిజనులకు ఇళ్లస్థలాలు ఏర్పాట్లు చేసినట్లు కనబడదు 1947లో స్వతంత్ర ప్రభుత్వం వచ్చినప్పటినుంచి పదేపదే ప్రతి గ్రామములోను ఇళ్ల స్థలాల గురించి అధికారులతో చెప్పుకుంటున్నాముగాని అధికార్లు నిర్లక్ష్యము చేసి అప్లికేషనులను బుట్టదాఖలు చేస్తున్నారు ఇది అందరికీ తెలిసిన విషయమే ఈ కార్యక్రమము సక్రమముగా జరపడానికి మనప్రభుత్వం బాగా ఆలోచించలేదు విజయనగరం భీమునిపట్నం శృంగారవరపుకోట ఈ మూడు తాలూకాలనుంచి నా దగ్గరకు దరఖాస్తులు వస్తున్నవి అక్కడి జిల్లా Harijan Welfare Officer కు పంపితే నేను పంపిన letter కు కూడా సమాధానంరాలేదు తాలూకా తాసీల్దారుదగ్గరకు వెళితే నాకు తెలియదు అంటాడు జిల్లా కలెక్టరు Harijan Welfare Officer దగ్గరకు వెళ్లండి అని అంటాడు Sub Collector కూడా అంతే హరిజనులకు ప్రత్యేక Department ఉన్నది కనుక తక్కినవారు హరిజనుల మాటవినరు ఆ Department సరిగా పనిచేసేటట్లు చూడవలెనని మనవిచేస్తున్నాను ప్రతి గ్రామంలోను Plan లు లెక్కలు తయారు అగుతున్నవి గ్రామానికి దూరముగా ఏ కొండమీదనో ఏ మెట్టమీదనో Plan లు వేస్తూఉంటారు గాని సవర్ణులతో కావాలంటే సాగదు ఒక్కసారి తాటిచెట్టు ఎక్కాలంటే ఎలాగ? మొదటినుంచి Training కావాలని అంటున్నారు పట్టణాలలో మ్యునిసిపాలిటీలలో కూడా హరిజనులకు మురికిగూడెములుతప్ప ఇంక ఏమీలేదు Municipal Councils లో ఏ ఒకరో ఇద్దరోఉంటే వారుపెట్టే Amendments కు చేతులు ఎత్తరు వారిమాట చెల్లదు 10 మంది ఉన్న కుటుంబముకూడ ఒక్కఇంటిలోనే ఉండవలెను వారి ఆరోగ్యము సరిగాఉండదు వారి పురోభివృద్ధిని ఆరోగ్యాన్ని చూడకపోవడం విచారకరమైన విషయము గాంధీగారి ఆదేశము ప్రకారంగా ప్రభుత్వం ఇదంతా తలపెట్టినది కాబట్టి హరిజనులకు ఇళ్లస్థలాలు ఇచ్చే విషయములో సరైన కార్యక్రమం చూడాలని విజ్ఞప్తిచేస్తున్నాను కొన్నిలక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నామంటే చాలదు తాలూకాలో పదిగ్రామాలకు ఈ కార్యక్రమం ఏటా అమలు చేస్తే పది సంవత్సరములకు ఈకొరత తీరుతుంది అంతేగాని ప్రతిసంవత్సరము అనవసరంగా డబ్బు ఖర్చుఅవుతుందిగాని హరిజనులకు సౌకర్యములు మాత్రము జరుగుటలేదు హరిజనులకు ఇళ్లస్థలాలు లభించేటట్లు ప్రభుత్వం చూడవలెను అధికారులకు తాఖీదులుపంపి తగినచర్యలు తీసుకోవలెనని చెబుతూ శలవు తీసుకొంటున్నాను

17th August 1956]

SRI V KURMAYYA —అధ్యక్షా ఈ నివాస స్థలాల విషయం యీరోజు ప్రారంభించినదికాదు బ్రిటిష్‌వారి కాలములో Justice party ప్రభుత్వము వున్నప్పుడు మొట్టమొదట ఎం సీ రాజాగారు chief minister చేసినప్పుడు హరిజన నాయకులు మొత్తంగాచేసిన ఆందోళన ఫలితంగా అప్పటి ప్రభుత్వము హరిజనులకు ఇండ్ల స్థలాల యివ్వాలని scholarships యివ్వాలని ఒక programme గా పెట్టుకొన్నారు ఆ programme ఇప్పటివరకు కూడా అమలుజరుగుతూ వస్తున్నది దానినే కాంగ్రెస్ ప్రభుత్వమువచ్చిన తర్వాత ఇంకా ఎక్కువమొత్తము వేసి హరిజనులకు యిండ్ల స్థలాలు యివ్వడానికి ప్రయత్నముచేసినది కాంగ్రెస్ ప్రథమ ప్రభుత్వము రాజగోపాలచారిగారి నాయకత్వమ క్రింద వచ్చినపుడు ముఖ్యంగా అగ్రజాతుల ఇండ్లమధ్యన యిచ్చినట్లయితే అస్పృశ్యత నివారణ జరుగుతుందని అనుకొన్నారు హరిజనులకు యిచ్చే ఇండ్లస్థలాలు దూరంగా వుండకుండా అగ్రజాతుల ఇండ్లకు దగ్గరవుండేటట్లు యివ్వడము ఉద్దేశ్యమేమిటంటే ముఖ్యంగా అస్పృశ్యతా నివారణె ఐతే మనమందరము కూడా ఇక్కడ శాసన సభ్యులైతేనేమి ప్రజలైతేనేమి ప్రభుత్వమైతేనేమి అందరికికూడా హరిజనులకు ఇండ్లస్థలాలు యివ్వాలనే ఉద్దేశము ఐతే యీ ఉద్దేశము ఎపుడు సఫలమౌతుందో గాని అదిచాల దగ్గరలోవున్నట్లు కూడా లేదు కారణమేమిటంటే ఎక్కువ స్థలాలు యివ్వాలనుకొంటే ఎక్కువడబ్బు కేటాయించాలి ప్రభుత్వాన్ని మనము ఏవిధంగా అడిగినా ప్రయోజనములేదు ఎందుచేతనంటే finances చాలతక్కువగా వున్నాయి మన రాష్ట్రము దివాల తీయకుండా తీసుకొచ్చినందుకు మన ఆర్థిక మంత్రిగారిని అభినందించాలి ఈ విషయంలో మాత్రము ప్రధాన మంత్రిగారు హరిజనుల విషయంలో stingent గా వుండకుండా వాండ్లకు 40 లక్షలు రూపాయలు యిచ్చారు ఐతే మన ఆంధ్రరాష్ట్రంలో హరిజనులు 25 లక్షల మందివున్నారు క్రైస్తవులు దాదాపు 20 లక్షల మందివున్నారు వాండ్లను కలిపితే 45 లక్షల మంది ఆంధ్రలో వుంటున్నారు ఇండ్లస్థలాల విషయంలో హరిజనులకు క్రైస్తవులకు బేధము మాత్రము లేదు ఏబేధములేనప్పుడు 45 లక్షల మంది హరిజనులకు క్రైస్తవులకు ఇండ్లస్థలాలు యివ్వాలనుకుంటే కనీసము ఇంటికి 5 మంది members వుండినట్లయితే 9 లక్షల ఇండ్లు కావాలి దాదాపు సగముమందికి స్థలాలు వున్నాయనుకొందము ఈ జనాభాసంఖ్య అంతా బీద వాండ్లలోనే పెరిగిపోతున్నది ఒక మనిషి కంటే 10 సంవత్సరాలు వచ్చేటప్పటికి దానికి రెండు మూడు రెట్లుకూడా ఔతుంది ఒకవైపున జనభా పెరుగుతున్నపుడు ఇండ్ల స్థలాలుకూడా ఎక్కువచేయవలసి ఉంటుంది నా అంచనా ప్రకారము ఇంకా 5 లక్షల ఇండ్లస్థలాలను మన ఆంధ్ర state లో యిస్తే అపుడుకాని house less

17th August 1956] [Sri V Kurmayya

హరిజనుడు కాని christian గాని ఉండడు మనకు ఒకరానికి రెండువేలరూపాయల చొప్పున లెక్కవేసిచూస్తే 10 కోట్ల రూపాయలు కావాలి ఈ 10 కోట్ల రూపాయలు యివ్వడానికి ప్రస్తుతము మన state కు శక్తివుందా అని మనము ఆలోచించాలి హరిజనులకు ప్రత్యేకంగా house sites యివ్వాలని కమ్యూనిస్టు లగు విశ్వేశ్వరరావుగారు ఈ తీర్మానాన్ని పెట్టినారు వారు ఏఉద్దేశముతో యీ తీర్మానాన్ని పెట్టినారు? వాండ్లది casteless society కమ్యూనిస్టులకు కులము లేదు హరిజనులకు అని ప్రత్యేకమైన ఉద్యోగాలుగాని ప్రత్యేకమైన స్థానాలుకాని వారికి ఎట్టిప్రత్యేకత ఉండకూడదని చెప్పినటువంటి కమ్యూనిస్టుపార్టీవారు యీ తీర్మానము తీసుకొచ్చారంటే అది కేవలము ప్రభుత్వము హరిజనుల ఇండ్లస్థళాల problem solve చేయలేకుండాచేస్తుందని అమాయకులైన హరిజనులలో ప్రచారం చేసే నిమిత్తమే తీసుకొచ్చారు శాసనసభలలో హరిజనులకు ప్రత్యేకత వుండడానికి వాండ్లు ఒప్పుకోరు ఇంకా కాంగ్రెసే హరిజనులకు ప్రత్యేకతవుండాలి వాండ్లు వెనుకబడివున్నారు అస్పృశ్యతా నివారణకు ఏదోవిధంగా సహాయంచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుదలతో హరిజనులకు ప్రత్యేక సౌకర్యాలు కలుగ జేస్తున్నారు ఐతే ఇండ్లస్థళాలు యిచ్చేవిషయంలో Acquisition Act తీసుకురావాలని దానిమీద మన రాజేశ్వరరావుగారు మాట్లాడారు మనష్యులహృదయాలలో మార్పురావాలికాని Acquisition వల్ల ఏమీలాభములేదు ఒకవేళ ప్రభుత్వము ఆ భూములను acquire చేసినా రైతులు High Court దాకా వెళ్ళడం తటస్థిస్తుంది High Court కు వెళ్లినట్లయితే దాదాపు 10 సంవత్సరాలు పట్టుతుంది ఈ House-sites విషయంలో రైతులనుంచి హృదయ పరివర్తనముకూడా రావాలి వాండ్లలో హృదయపరివర్తనము వచ్చినపుడే హరిజనులకు అందరికీ ఇండ్లస్థళాలు వస్తాయి ఈసంవత్సరము 2 లక్షలరూపాయలు ఇండ్లస్థళాలకు కేటాయించారు మళ్లీ cabinet meeting లో ప్రత్యేకంగా 4 లక్షలు యీ ఇండ్లస్థళాల విషయంలో ఖర్చుపెట్టడానికి వారు నిర్ణయించారు అపుడు యీ ఇండ్లస్థలాలకు ఏవిధంగా ఖర్చుపెట్టాలో మంత్రివర్గము ఒక decision తీసుకున్నారు ఆ decision న్యాయమైనటువంటి విషయమే ఐతే ఇండ్లస్థలాల విషయంలో మన శాసనసభ్యులు డబ్బు ఎక్కువ యివ్వమని అడుగవలెను 10 కోట్ల రూపాయలు కనీసము ఇండ్ల స్థలాలకు కావలసివున్నప్పుడు, 10 సంవత్సరాల plan వేసుకొని సంవత్సరానికి ఒక కోటి రూపాయలు యిచ్చినట్లయితే ఇండ్లస్థలాల సమస్య పరిష్కారమౌతుంది ఐతే కొంతమంది members అనవచ్చును హరిజనులకు 10 కోట్ల రూపాయలు ఎక్కడనుండితీసుకొచ్చి యివ్వాలి అని Casteless society లేకపోతే secular State అనుకున్న రోజులలో హరిజనులకంటే చాల వెనుకబడిన కులాలు వున్నాయి నేను

హరిజనునిగా ఒప్పుకొంటాను Hill Tribes లో వెళ్ళినట్లయితే వాండ్లకు గుడ్డలు కట్టుకోవడముకూడా తెలియదు అలాగే మాకంటే హీనస్థితిలో వున్నారు ఎరుకల ఏనాది బుడబుక్కల మొదలైన జాతులు వాండ్లు ఇండ్లు కావాలని కోరడము లేదు వాండ్లకు ఇండ్లస్థలాలు ఇచ్చినాకూడా వారు ఇండ్లలో వుండక nomadic tribes మాదిరి ఒక వూరినుంచి మరొకవూరుకు వెళ్లుతున్నారు హరిజనులకే కాకుండా Backward Classes, criminal tribes కు ఇంకా తదితర వీరలకు కూడా భేదము లేకుండా యిచ్చేటట్లువుంటే బాగుంటుందని అనుకుంటున్నాము కాబట్టి యీ ఇండ్లస్థలాలు యిచ్చేవిషయంలో మన సంఘము యొక్క అభివృద్ధినిగురించే యిస్తున్నారనుకుంటున్నాను మాదిగపల్లెలు మాలపల్లెలు ఏలా వుండేవి అందరికి తెలుసు నిజంగా మా పల్లెకు వస్తూవుంటే ముక్కు మూసుకొని వెళ్లవలసివస్తుంది దుర్గంధముతోటి అశుభ్రతతోటి చాల అసహ్యంగా వుంటున్నాయి కారణమేమిటంటే హరిజనుల ఇండ్లస్థలాలు 2 3 సెంట్లు కూడా వుండవు ఆ రెండు సెంట్లలోనే గొడ్లను కట్టివేయాలి పందులను పెంచుకోవాలి ఇటువంటి పరిస్థితులలో హరిజనవాడలలో ఆరోగ్యముపోయి రోగాలు బయల్దేరి గ్రామాలకు వస్తున్నాయి యీ సంగతి అందరికి తెలుసు అందుకు ప్రభుత్వానికి నేనొక్కటే సలహా యిస్తున్నాను Planned house sites యిచ్చేపద్ధతిలో ఒక ప్లాన్ వేసుకొని యిన్ని సంవత్సరాలలో యిస్తే బాగుంటుందని చెప్పి ఒక నిర్ణయానికి రావాలి యీ house-sites కు సంబంధించిన చర్చ వచ్చినపుడు దీనికి సంబంధించిన మంత్రిగారు లేరు ఐతే వారు లేకున్న సరిపోతుందనుకోవచ్చును ఇంకొక మంత్రిగారు ఇక్కడ వున్నారు సమాధానము యిస్తారు అనుకుంటాను కాబట్టి house-sites విషయంలో సభ్యుల సూచనలను తీసుకొని త్వరలో దీనిని solve చేస్తారని నమ్ముతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

SRI G NAGESWARA RAO —ఉపాధ్యక్షా ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఇపుడు యీ ఇండ్లస్థలాల విషయంలో మద్రాస్ అసెంబ్లీలోకాని ఆంధ్ర అసెంబ్లీలోకాని 1952 నుంచి కూడా ముఖ్యంగా హరిజన సభ్యులు ఇతరసభ్యులు కూడా యీ స్థలాలవిషయమై ఎంతో ఆందోళన సాగించడము జరిగింది ఐతే యీ విషయములో Land Acquisition Act ను మార్చాలనే ఆందోళన శాసనసభలో ఎక్కువగా జరిగింది ఐనప్పటికికూడా యీ 4-5 సంవత్సరాలలో ప్రభుత్వము ఆ Act ను మార్చడానికి ఇంతవరకు కూడా ఏమీ శ్రద్ధ తీసుకోలేదు గత 1954 లో 10 లక్షల రూపాయలు ప్రత్యేకంగా యీ ఇండ్ల స్థలాలకు కేటాయించారు 1955 లో కాని 1956 లో కాని కేటాయించడము పూర్తిగా మానివేయడము జరిగింది 10 లక్షలైనా వుంటే కనీసము కొంతమంది

Sri G Nageswara Rao] [17th August 1956

నైనా సంతృప్తిపరచి కొన్ని స్థలాలు యివ్వడానికి అవకాశముండేది ఈ సంవత్సరము 2 లక్షల రూపాయలనుంచి 4 లక్షలకు ఎక్కువచేయడము జరిగింది ఈ amount ఇండ్లస్థలాలకు ఏ మాత్రము సరిపోక పోవడమువల్ల యీ రోజు గ్రామాలలో ఎంతో ఆందోళన ఇండ్లస్థలాలకు జరుగుతోంది ఆ ఆందోళనకు మేము తట్టుకోలేకుండా వున్నాము ఈ sanction ఐనట్టి amount కూడా జిల్లా అధికారులు సరిగా ఖర్చుపెట్టకుండా కొంత amount మిగిల్చి ప్రభుత్వ ధనంలో surrender చేస్తున్నారు దానిని పూర్తిగా ఖర్చుపెట్టడములేదు

మళ్లీ Gazette Notification అయినతర్వాత withdraw చేసుకోవడం కూడా జరుగుతోంది దీనికి అనేక కారణాలు ఉన్నాయి Health Inspector లను ఆ land సరిఅయినదో కాదో చూడమని పంపుస్తున్నారు ఆయన వెళ్ళుతుండగానే land owner ను కలుసుకొని ఏదో కొంతమంతనాలాడి ఆ భూమి ఆరోగ్యమైనది కాదని ప్రభుత్వానికి వ్రాయడం మళ్లీ వీరు ఇవ్వడానికి వీలులేదని ఇంకొకచోటు చూచుకోమని చెప్పడం ఎక్కువగా అనేక కేసులలో జరుగుతున్నది అందుచేత ముఖ్యంగా హరిజనులు వాండ్లకు అనుకూలంగాఉండే ప్రదేశంఏదో చూచుకొని వాండ్లు petition పెట్టుకొన్నప్పుడు ఆస్థలం ఆరోగ్యమైనదికాదని Health Inspector చెప్పడంవల్ల ఇండ్లస్థలం రాకుండా పోతోంది 8 10 సంవత్సరముల నుంచికూడ ఆందోళనచేస్తున్న కేసులు అనేకమున్నాయి మాకు అదేస్థలం కావాలి రెండోస్థలంవద్దు మాకు చాలదూరంగాఉన్నది అనుకూలంగాలేదు' అని చెప్పుతూ ఉన్నప్పటికిన్ని అది పాటించకుండా వారు కోరిన స్థలం ఇవ్వకుండా, ఏదో Health Inspector వ్రాశాడు కాబట్టి దానిమీదే ఉంటాముఅని ప్రభుత్వం ఆవాదంతోనే హరిజనులకు ఇండ్లస్థలం ఇవ్వకుండా చేస్తున్నది ఇటువంటివి మనరాష్ట్రంలో అనేకకేసులు ఉన్నాయి అందుచేత హరిజనులకు అనుకూలంగావుండే ప్రదేశములు వాండ్లు ఆ ప్రదేశానికి దరఖాస్తు పెట్టుకొన్నప్పుడు దానిని ప్రభుత్వం సానుభూతితో ఆలోచించాలి కాని ఇవ్వకుండా మానివేయడం మంచిదికాదు అదేవిధంగా 10 15 సంవత్సరాలనుంచి డబ్బుచెల్లించిన అనేక గ్రామాలు ఉన్నాయి ఈ డబ్బు చెల్లించినవాండ్లకు priority ఇవ్వాలని చెప్పుతున్నపుడు ప్రభుత్వంకూడ ఈరాష్ట్ర హరిజన Welfare Committee లో కూడ చెప్పుతూ ఉన్నపుడు కమిటీకూడ అంగీకరిస్తుంది అయినాకూడా priority ఇవ్వడం ఎక్కడకూడ జరగడంలేదు కొన్ని కొన్ని సందర్భాలలో అది refund చేసి వారికి ఇండ్లస్థలం ఇవ్వకుండా మాని వేస్తున్నారు అందుచేత ఇకమీద డబ్బుచెల్లించినవారికే ఇండ్లస్థలాలు priority

ఇవ్వవలెను మొత్తంమీద తీసుకొంటే ప్రభుత్వం ఇపుడు గ్రాంటుచేస్తున్నటువంటి amount ఏమాత్రం ఇండ్లస్థలాలకు సరిపోవడంలేదు అందుచేత నా అభిప్రాయం ఏమంటే సంవత్సరానికి ఒకకోటిరూపాయలు హరిజనులకోసం ఒక fund ను allot చేస్తే దాంట్లోనుంచి scholarships గాని తర్వాత ఇతర హరిజనసమస్యలు గాని పోను మిగిలిన డబ్బును హరిజనులకు ఇండ్లస్థలములకు ఏదోవిధంగా సమకూర్చుకోడానికి పరిష్కారం చేయగలుగుతాము అందుచేత హరిజనులకు మట్టుకు ఒకకోటిరూపాయలు allot చేయాలనేది ప్రభుత్వం ఆలోచనలో తీసుకొంటే చాల వరకు హరిజనసమస్యను పరిష్కరిస్తాం సాంఘికంగాను ఆర్థికంగాను వాండ్లను కాస్త అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం పూనుకోవడం అవుతుంది అందువల్ల ఈకోటి రూపాయల fund ను ఏర్పాటుచేస్తే సోదరసభ్యులంతాకూడ బలపరచాలని హరిజనులను గురించి ఎన్నిమాటలు చెప్పినా లాభంలేదని కోటిరూపాయలు allot చేసినప్పుడె వాండ్ల అవసరాలను తీర్చగలుగుతాము అందుచేత ఈకోటిరూపాయల fund ను allot చేయాలి ఇండ్లస్థలాల విషయంలో Land Acquisition Act ను వెంటనే మార్చవలెను దీనిని సవరణ చేయకపోవడంవల్ల ఇపుడు ఒకరైతు భూస్వామిప్రోత్సాహంవల్లనో అక్కడ ఉన్న హరిజనులమీద విరోధం వల్లనో తన భూమిని ఇమ్మను అని చెప్పినపుడు ప్రభుత్వం ఏమిచేస్తున్నది ? రైతు అంగీకరించడములేదు కాబట్టి ఆ భూమి ఇండ్లస్థలాలకు ఇవ్వము అని చెప్పిన కేసులుకూడా ఉన్నాయి అందుచేత Emergency Act క్రింద ఆ స్థలాలను acquire చేయడానికి Land Acquisition Act తప్పకుండా మార్చవలసియున్నది ఇక రైతులు పొలాలలోను భూస్వాములు పొలాలలోను అన్ని గ్రామాలలోను కొద్దో గొప్పో ఎక్కువమంది హరిజన వ్యవసాయ కూలీలు నివసిస్తున్నారు వాండ్లు ఆ స్థలాలలో ఉండడంవల్ల ఆ భూస్వాములకు రైతులకు పూర్తిగ బానిసలైపోయి 8 అణాలు 6 అణాలు 4 అణాల తక్కువ కూలికి పనిచేయవలసి వస్తుంది వాండ్లు చాల అగౌరవంగా జీవించుకోవలసి వస్తుంది వాండ్లు ఏ చిన్న తప్పు చేసినా పనికి ఆలస్యంగా వచ్చినా నిర్బంధంగా దారుణంగా హింసించబడుతున్నారు ఇటువంటి కేసులు రాజోలు తాలూకాలో అనేకం ఉన్నాయి భూస్వాములు రైతుల పొలంలో ఉండడంవల్ల వేరే స్థలం లేకపోవడంవల్ల వాండ్లు తమ గౌరవాన్ని పోగొట్టుకొంటున్నారు తక్కువ కూలికి పనిచేసే పస్తులతో కాలం గడపవలసివస్తుంది అందుచేత ఇండ్ల స్థలాలు లేక భూస్వాముల పొలాలలో ఉండే హరిజనులను తప్పకుండా విముక్తి చేసి వాండ్లకు వెంటనే కొత్త స్థలములను కొనిఅయినాసరే ఇవ్వవలెను డబ్బు వెంటనే చూచుకోవాలనే పక్షంలో వాండ్లకు కనీసము తాత్కాలికంగా రక్షణ కలుగచేయాలి గతంలో సంజీవయ్యగారు మంత్రిగా వుండగా 4 స్థలాల

విషయంలో రక్షణ కలుగచేశారు ఆ భూస్వామిగాని ఆ పెద్దరైతుగాని వాండ్లను లేపవేయకుండా వాండ్లవద్ద హామీ తీసుకొన్నారు వారికి ఆవిధంగా రక్షణ 1954 సం॥ లో కలుగచేశారు అదేవిధంగా నిర్బంధానికి గురి అవుతున్న వంద లాది హరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఈ రోజు రక్షణ ఇవ్వవలసియున్నది మొన్ననే రాత్రోలు తాలూకా చింతలపల్లిలో రెండుకుటుంబాలను లేచిపొమ్మని గోడలతో పడగొట్టేసి తక్వేసి వరిపొలాలక్రింద చేసుకొన్నారు చింతల పల్లెలో అల్లూరివారు పెద్ద భూస్వాములు ఇటువంటి కేసుు అన్ని తాలూకాలలోకూడ ఉన్నాయి అందుచేత తాత్కాలికంగా ఇండ్ల స్థలాలు ఇచ్చేలోపల హరిజనులకు రక్షణ కలుగజేయవలెను ఆ పద్ధతిని అవలంభించవలెనని కోరుతున్నాను ఇపుడు రాష్ట్ర Harijan Welfare Committee లలోకూడ చాల సూచనలు చేస్తున్నాము ఈ సూచనలు ఏమి అవుతున్నాయో తెలియదు మంత్రిగారు cabinet లో అంగీక రించిన విషయాలు ఒకటికూడ బయటికి రావడంలేదు కనీసం కమిటీ సలహాలను అయినా పాటించి హరిజనుల అభివృద్ధి విషయంలో ముఖ్యంగా ఒకకోటి రూపా యలు allot చేయుమని కోరుతూ విరమిస్తున్నాను

SRI K V RAMANAYYA NAIDU —అధ్యక్షా విశ్వేశ్వరరావు గారు ప్రతిపాదించిన ఈ విషయాన్ని గురించి సభ్యులలోనే కాకుండా దేశంలో కూడ అస్పృశ్యతా నివారణను గురించి ఎవరికీ భేదాభిప్రాయములు లేవు హరిజనులను ఉద్ధరించుట వాండ్లకు అనేకవిధములయిన సౌకర్యములు కలుగ చేయుట విద్య చెప్పుట schools లో జీతాలు లేకుండాచేసి hostels పెట్టి వాండ్లను పైకి తీసుకొనిరావలెననే ఉద్దేశం దేశమంతటా ఉన్నది అందరూ ఆమో దించిన విషయమే అయితే ఇది ఒక్కసారిగాచేయడం సాధ్యం అవుతుందా ? లేక క్రమేణా చేయడానికి సాధ్యం అవుతుందా ? అనేది ముఖ్యంగా గమనించ వలసిన విషయం మన హరిజన సోదరులంతా మాట్లాడింది సక్రమంగానే మాట్లా డారు వారికి ఉండే ఇబ్బందులు కష్టాలు అన్నీ చెప్పారు అవి అన్నికూడ మనం ఆమోదించవలసిందే అయితే దేశంలో ఎవరికి ఏ విధమైన కష్టాలు ఉన్నప్పటికీ అన్నీ ఒక్కసారిగా నివారణ చేయడము సాధ్యమైన విషయము కాదు సాధ్యం కావాలంటే మన గవర్నమెంటుకు కావలసిన డబ్బు ఎట్లా సమకూరుస్తాము అనే విషయంకూడా మనం ఆలోచించవలసి యున్నది మనకు ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులనుబట్టి మనకు ఇండియా గవర్నమెంటువారు గాని 2nd Five Year Plan లో allot చేసిన fund లో నుంచిగాని ఎంతవరకు మనకు చేయడానికి సాధ్యంగా ఉంటుందో అంతవరకు అన్నివిధాలా చేయవలసిన బాధ్యత

మన గవర్నమెంటుమీద మన పక్ష్యాలమీద కూడా ఉంది దానిని గురించి అభిప్రాయ భేదంలేదు అయితే ఎంత త్వరగా చెయాలి అంటే ఉంత త్వరగా చేయడానికి ప్రయత్నంచేయాలి కాని అంతా ఒక్కసారిగ చేయడానికి సాధ్యం కాదు ఇపుడు హరిజనులు లేనటువంటి గ్రామంలేదు విశ్వేశ్వరరావుగారు చెప్పినటువంటి ఏకొద్ది గ్రామాలలో కాకుండా మన రాష్ట్రంలో ఎన్నిగ్రామాలున్నాయో అన్ని గ్రామాలలోకూడ హరిజనవాడ లేనటువంటి గ్రామంలేదు ఇది అందరికి తెలిసిన విషయమే పట్టణాలలోకూడ హరిజనులు లేనటువంటి భాగాలు ఏపట్టణంలోకూడ లేవు కాబట్టి హరిజనులకు అన్నివిధముల సహాయం చేసి వాండ్లనుపైకి తీసుకొని రావడం అనేది చాల అవసరంగా ఉన్నది ఈ హరిజనులు అనువాండ్లు చాల శతాబ్దాలుగా చాల ఇబ్బందులుపడి ఉన్నారు అన్న మాట నిజం

ఆ ఇబ్బందుల నుంచి వాళ్లను తేల్చి పైకితీసుకొనిరావలసిన బాధ్యత మనమీద ఉన్నది ఐతే హరిజనులకు ఎంతోసాయం చేస్తున్నారుగదా ఇప్పుడు Government వారుకూడా Seheduled classes and Scheduled tribes అని చెప్పి వీరిమీద కొంత డబ్బును వెచ్చించ ప్రయత్నం చేస్తున్నారు చేయవలసిందే Scheduled classes and Scheduled tribes కంటే సమానంగాను ఇంతకంటే హీనంగాను ఉన్నటువంటి జాతులుచాలఉన్నవి అందులో ఎరుకల ఏనాది పల్లెకారులు వీళ్లంతాకూడ ఇప్పుడు Depressed classes అనేమాటను language నుంచి తీసేశారు Depressed classను Backward, Scheduled classes and tribes అని అంటున్నారే కాని ఈ backward కానటువంటివన్నీ ఈ Scheduled classes తో బాటు సమానంగా బాధపడేటటువంటివన్నీ Depressed classes కూడా చాలఉన్నాయి అందులో నాకు తెలిసినంత మట్టుకు ఈ పల్లి (Fishermen Community) ప్రజలు ఉన్నటువంటి పల్లెలకు వెళ్లిచూస్తే వాళ్లకు తినటానికి తిండిలేదు త్రాగటానికి మంచినీరయినను లేదు వాళ్లెప్పుడూ సముద్రగట్టులలో ఉంటారు ఉప్పునీళ్లు ఉంటాయిగానీ మంచినీళ్లు ఉండవు వాళ్లకు కట్టుకోవడానికి గుడ్డలులేవు ఉండడానికి ఇండ్లులేవు వర్షాకాలం వచ్చినట్లయితే త్రాగడానికి నీరు తినడానికి తిండి కట్టగుడ్డ ఉండడానికి ఇండ్లు లేకుండా నానాఅవస్థలు పడుతూ ఉన్నట్టివారు ఉన్నారు ఆ విషయంలో - మన కేంద్ర గవర్నమెంటువారు కనీసం 2nd Five Year Plan లో దాన్నిగురించి - మన రాష్ట్రి గవర్నమెంటువారు ఏమీ శ్రద్ధ తీసుకోవటంలేదు అని నేను ప్రభుత్వంవారికి సూచనచేస్తున్నాను వాళ్లకుకూడా చేయవలసిందేనని దేశంలోవారికికూడా తిన

డాని తిండి కట్టడానికి గుడ్డ నిలవడానికి ఇండ్లులేకుండ ఉన్నవారందరిని మంచి స్థితిలో తీసుకొని రావాలనే పద్ధతిగా కొందరిసంగతి ఆలోచింపబడకనే ఉన్నది మనకు ఉన్న డబ్బులో ఎంతవరకు ఏవిధంగా సహాయంచేస్తే నిమ్నజాతులనేవాళ్లు గాని ఈ depressed classes అనేవాళ్లుగాని హరిజనులనుగాని వాళ్లందరిని పైకి తీసుకొని రాగల్గుతాము అని ఆలోచించుకోవలయును అప్పుడుగాని మనరాష్ట్రానికి సౌభాగ్యం లభించదు ఈవిధంగా వారికి ముఖ్య అవుసరము అయినటువంటి ఇండ్లు నీళ్లు supply చేయాలి నీళ్లను supply చేస్తే తిండికోసం వాళ్లు కాయకష్టాలుపడి సంపాదించుకొంటూనే ఉన్నారు ఈ విషయంలోకూడా ప్రస్తుతం మనం చేసేటటువంటి సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి మన హరిజన సోదరుల విషయమై రాజేశ్వరరావుగారు కూడా కొన్ని సంగతులు చెప్పారు హరిజనులనేవారికి ప్రత్యేకంగా గ్రామాలకు దూరంగా ఉండే స్థలాలలో ఏర్పాటు చేయకుండా గ్రామాలకు దగ్గరగా ఉండే స్థలాలలోనే చేయవల్సిందన్నారు అలా చేయడానికి ఎవరికీ ఏమి ఆక్షేపణ ఉండకూడదు అయితే అలా చెయ్యటంలో కొన్ని కష్టసుఖాలను కూడా మనం ఆలోచించవలసి ఉంటుంది ప్రతివాడికీ సవర్ణులున్న భాగాలకే అంటిఉండాలంటే అటువంటి భూములు sanitary point of view మన గవర్నమెంటువారు నిర్ధారణచేసినటువంటిది కాపురంచేయటానికి ఆరోగ్యంగా ఉంటుందా? లేదా అనే విషయాన్నికూడా చూడాలి అలా చూచినప్పుడు సరిగ్గా ఇది (మాగాణి) పల్లపుభూములై ఉంటాయి ఇండ్లు కట్టుకొనే స్థలాలలో చుట్టు మురికినీరులేకుండ దోమలులేకుండా ఉండటానికి Health Department వారు చూచి ఏర్పాటు చేస్తారు దానినిగురించి మనం ఎట్టి ఆక్షేపణలను చెప్పడానికి వీల్లేదు ప్రతి ఊళ్లోను హరిజనవాడ అంటూ ఉన్నది ప్రతి ఊళ్లోను పార్టీలంటూ ఉన్నాయి ఆ పార్టీలు ఈ హరిజనవాడను రెండు భాగాలుగాచేసి ఒక పార్టీవారేమో మీరు అక్కడ కాదు ఇక్కడే కోరుకోండి అంటే ఇంకొక పార్టీ 'opposite పార్టీవాళ్ల భూములలో కోరుకోండి వాళ్లను అక్కడనుంచి తొలగించివెయ్యాలని చెప్పుతుంటే ఆపార్టీకో ఈ పార్టీకో సంబంధించిన వాళ్లు అయితే ఆ పార్టీ నాయకులు చెప్పిన విధానాన్ని అవలంభించకపోతే వీళ్లకు గ్రామంలో బలం ఉండదేమోనన్న ఉద్దేశంతో గవర్నమెంటువారు health point ను బట్టి ఆ స్థలంయొక్క స్థితినిబట్టి ఏర్పాటుచేసినప్పటికి మాకు ఇది అక్కరలేదు మాకు ఇది కావాలి' అని petition లను పెట్టడం ఆ కారణంచేత మళ్లీ ఇవన్నీ విచారించబడటం అదే కారణంచేత చాలా ఆలస్యంకావడం తటస్థిస్తుంది ఈ విషయం నాకు స్వయంగా తెలుసు ఈ స్థలాల నిర్ధారణ విషయంలో హరిజనులకోసమని పేరుపెట్టుకొని కొంతమంది గ్రామాలలోని సవర్ణపార్టీవారు వచ్చి pleader లను

engage చేసి మీరు వెళ్లి కలెక్టరుదగ్గర వారిదగ్గర వాదించవలెనందని కోరే వారు అనేకమంది ఉన్నారు నాదగ్గరకు కూడావచ్చారు తర్వాత ఇది అంతా కనుక్కొంటే ఒక పార్టీవారువచ్చి రెండవ పార్టీవారిమీద వారివారి ద్వేషాలను దీర్చుకోవడానికిగాను హరిజనులను ఉపయోగించుకొని వారిని ఏదన్నా సక్రమంగా ఒకచోట ఏర్పాటుచేయాలంటె అదికూడాలేకుండా చేయడానికి వాళ్ల చేతులలో ఉన్నారు కాబట్టి వాళ్లను కష్టాలపాలు చెయడానికి ఈపార్టీ విధానాలు కొంతవరకు కారణము అవుతున్నాయని తేలింది రెండవది ముఖ్యంగా మన కూర్మయ్యగారికి రాజేశ్వరరావుగారికి చెప్పేదేమిటంటే హరిజనులు హరిజనులు అనిచెప్పుకున్నాం అందరి బాధ్యతాఉంది ముఖ్యంగా ఒకటిమాత్రంనాకు స్వానుభవంకూడా ఉంది ఈ హరిజను లనేవారిలో పంచములున్నారు అరుంధతేయులున్నారు మనంవాళ్లను ఎంతకలుపుకొన్నా ఆ ఇరుతెగలను కలుపలేకుండా ఉన్నాం నాకు స్వయంగా తెలుసు మంచినీళ్లకోసమని నా పొలంలో 800 రూపాయలను ఖర్చుపెట్టి ఒకనూతిని కట్టించాను అక్కడకు నీటికి రెండు తరతులవాళ్ళు వస్తారు ఈ విషయంలో మొట్టమొదటి తగాదా నా farm కు మేనేజరుగా ఉండినట్టి నళిని అబద్దయ్యకు సంబంధించినది పంచములువచ్చి నీరుత్రాగుతుంటే మేము అందులో త్రాగం అంటున్నారు మేము త్రాగుతుంటే మీరు ఎందుకు త్రాగరుఅంటే మీరు త్రాగాల్సి త్రాగుతున్నారు మాకు ఏమికర్మం బట్టింది ? అన్నారు మీరు ఎక్కువా మేముఎక్కువా అని వాళ్ళు పోట్లాడుకొంటూంటే గ్రామంలోని పార్టీకక్షుదారులు పంచములతరఫున ఒకరు అరుంధతేయులతరఫున మరొకరూవచ్చి వారిద్దరూకూడా ఏకీకరణ కావడానికి అడ్డుపడుతూ ఉంటే వీళ్ళు పాపం నష్టపడుతున్నారు

SRI M RAJESWARA RAO —On a point of personal explanation Sir, వీరు Sub castes లోని వాళ్లను కలుపలేకుండా ఉన్నామన్నారే అది మేము కలువలేకపోవటంకాదు ఈసవర్ణ వాందువులే దానిని పెంపొందించుతున్నారు ఇప్పుడు మేముకలవడానికి ప్రయత్నంచేస్తూన్నాము అని నేను మనవి చేస్తున్నాను

SRI K VENKATARAMANAYYA NAIDU —అదేవాళ్లు ఉపయోగించుకొంటున్నారు మీరు ప్రయత్నించేది ఏకీభావానికి పూనుకొంటే ఇప్పుడు జరుగనున్నటువంటి అభివృద్ధిపథములన్నియు త్వరగా రావటానికి సావకాశం ఉన్నదని నేను చెపుతున్నాను ఇదికేవలం వాళ్ళకులేదనికాదు వాళ్ళకూఉంది ప్రక్కవాళ్లు కూడా ప్రోత్సాహ మిస్తున్నారు అయినప్పటికి వాళ్లకుచూపు మంచిచెడ్డలను

Sri K Venkataramanayya Naidu] [17th August 1956

తెలియచేస్తె వాళ్ళు అటువంటి భేదాలు పెట్టుకోవడంవల్ల నష్టపడుతున్నారు అని చెప్పతూఉంటె నేను ప్రయత్నం చేస్తూఉంటే ఆరెండుతెగలవారిని కలుపడానికి నాకే సాధ్యం కాకపోయింది చివరకు మాకు వేరెఇంకొకనుయ్యి కట్టించాల న్నారు నుయ్యి కట్టించాలంటె ఇంకొక 8 వందలు అవుతుంది దీనికోసం ఎక్కడనుంచి డబ్బు వస్తుంది? ప్రత్యేకంగా వేసవికాలంలో నీరు తోడిపోయవలసవస్తుంది కాబట్టి హరిజన సోదరులను నేను కోరేదేమిటంటె మీరంతా ప్రయత్నం చేసి పార్టీల చేతులలో పడకుండా ఉన్నట్లయితే మనకు అభివృద్ధి చాల తొందరగా వస్తుంది అందులకు మీరు గట్టిగా ప్రయత్నాలుచేయాలి అని ఇక్కడ చెప్పడమే కాకుండా ఊళ్లలోకివెళ్ళి ఉన్న విభేదాలవల్ల మనం నష్టపడి పోతున్నాం అని చెప్పితే చాల బాగుంటుంది అందుచేత నేను గవర్నమెంటు వారిని కూడా కోరేదేమిటంటే ఒక్క హరిజనులనే కాకుండా ఇంకా అంతకంటే ఎక్కువ కష్టాలకు గురి అగుతూ సౌకర్యాలు లేక బాధలు పడుతున్న ఇతర వెనుకబడిన జాతులకు కూడా సౌకర్యాలను కలుగచేయవలయునని అంటున్నాను

SRI M RAJESWARA RAO — రాజేశ్వరరావుగారు కూర్మయ్య గారు మాట్లాడుతూ అంతా హరిజనులకే చేయాలంటున్నారు వాళ్లకంటే పేదవారున్నారు Fishermen ఉన్నారు వాళ్ళకు కూడా provide చేయడము చాలా అవసరమన్నారు బహుశా వారికి తెలియదేమో ఈ Fishermen ను కూడా Backward classes క్రింద చేర్చి ఈ సంవత్సరమే (for the first time in our Government) - వాళ్ళను కూడా Backward classes క్రిందచేర్చి - వాళ్ళకు కూడా కావలసినచోట్ల ఇండ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించేసింది అందుచేత లక్ష రూపాయలను ఇందుకు కేటాయించిందని మనవిచేస్తున్నాను

SRI P VENKATASUBBAYYA —అధ్యక్షమహాశయా! ఈ బిల్లును గురించి అనేకమంది సభ్యులు చర్చించారు వారందరితో నేను ఏకీభవిస్తూ ప్రభుత్వం వారు మొదట allot చేసిన 2 లక్షలుగాక ఇంకొక 4 లక్షలు ఇస్తున్నందుకు అభినందిస్తున్నాను

ఈ house sites acquisition కు అనేక వేలమంది applications పెట్టారు ఈ applications అన్నీ తహశీల్దారుగారి ఆఫీసులో సంవత్సరాల తరబడిగా pending లో ఉన్నాయి దీనికి హరిజనులలోని అనైక్యతే ముఖ్యకారణమని చెప్పవలసి వుంటుంది హరిజనులు house sites కు apply చేసిన తరువాత అధికారిపోయి ఆ ఆ స్థలాలను పరిశీలించి acquisition కు ఉత్తరవులు పంపేలోపుగా వీరు అగ్రజాతుల

ప్రాబల్యానికి లొంగిపోయి మాకు ఆ స్థలాలు అక్కరలేదు వేరే ఇంకొకచోట యివ్వండి అని అర్జీలు పెట్టుతున్నారు ఈ విధంగా అనేక applications పరిష్కారం కాకుండా వున్నాయి ఈ హరిజనులకు ప్రభుత్వంవారు ఉచితంగా house sites ఎందుకు ఇవ్వాలి ? అనే వుద్దేశ్యంతో అగ్రజాతులవారు అట్లు చేస్తున్నారు అధికారులు తరచు గ్రామాలకుపోయి ప్రజలలోని అనైక్యతా భావాన్ని తొలగించి ఐక్యతను నెలకొల్పడానికి ప్రయత్నంచేస్తే కొంతవరకు ఈ సమస్య పరిష్కారం కాగలదు

హరిజనులకు house sites acquisition and house building co operative societies ఏర్పాటుచేసి వాటి ద్వారా house sites యిచ్చినట్లయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను

గ్రామాలలో house sites కావలసినవారు 10 మందికి పైగానే వుంటారు Co operative Societies Act ప్రకారం 10 applications వున్నచోట్ల ఒక society ఏర్పాటు చేయవచ్చును Statutory minimum కంటె ఎక్కువగా వున్నారు కనుక ఒక Co-operative house sites acquisition and house building societies ను ఏర్పాటు చేసినట్లయితె అక్కడివారు ఐక్యతతో నుండుటకు అవకాశం వుంటుంది Co operative officers తరచు అక్కడకు వెళ్లడం తటస్థిస్తుంది అగ్రజాతులవారి విముఖతను పోగొట్టి సుహృద్భావాన్ని పెంపొందించుటకు వీలవుతుంది హరిజనులకు house sites యిచ్చినంతమాత్రాన వారికష్టాలన్నీ తీరవు ఇండ్లస్థలములనిచ్చి 2 3 నెలలు అయినను ధనాభావంచేత వారు ఇండ్లు కట్టుకో లేకపోతున్నారు ఒక ఇల్లు కట్టుటకు సుమారు 200 రూ॥లు కావాలి House sites acquisition and house building co operative societies ఏర్పాటు చేసి వాటిద్వారా Central banks అప్పులిచ్చే ఏర్పాటు చేసినట్లయితె ఇళ్లు కట్టుకోడం జరుగుతుంది ఇట్లా చేస్తే హరిజనులకు మేలుకలుగుతుందని సూచిస్తున్నాను

Municipalities లోను Panchayat Boards లోనూ ఇండ్లస్థలాలు ఉండగా వీటికొరకు హరిజనులు apply చేసినప్పటికిన్నీ యిచ్చుటలేదని State Harijan Welfare Committee వారు తీర్మానించేసి పంపినారు

పురపాలక సంఘ అధ్యక్షులు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటులు అగ్రజాతులవారు అగుటవలన హరిజనులకు ఇండ్లస్థలముల నిచ్చుటలో అన్యాయం జరుగుతున్నది ప్రభుత్వంవారు దీనిని పరిశీలించి వెంటనే తగు ఉత్తరువులను పంపించకోర్తాను పెద్దపెద్ద పట్టణములలో హరిజనులకు ఇరుగుపొరుగున అగ్రజాతులవారు ఉండడం సంభవిస్తోంది దీనిద్వారా untouchability removal కు

ఆస్కారం వుంటుంది కేంద్ర ప్రభుత్వం వారు ఈ untouchability removal కు ఒక Act ను చెసి దానిని అమలు చేసేటప్పుడు ఒక ప్రచారశాఖ వుంటే బాగుంటుంది ఇందుకు Revenue Inspector cadre లో ఒక officer ను నియమించినట్లయితే హరిజనులకు ఇండ్లస్థలాల నిచ్చుటలోని యిబ్బందులను తొలగించుటకు వీలుంటుంది ఈ సలహాలను ప్రభుత్వంవారు గమనించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను

SRI P GUNNAYYA — అధ్యక్షా! ఇప్పుడు విశ్వేశ్వరరావుగారు తీసుకువచ్చిన ఇండ్లస్థలముల తీర్మానమును నేను బలపరచలేకపోతున్నాను హరిజనుల ఇండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం ఏమీచేయలేదనడం న్యాయంకాదు 10 సం॥ల నుంచి హరిజనులకొరకు backward classes వారికొరకు చాలాపనులు చేస్తోంది ప్రభుత్వం ఈవిషయమై ఎంతడబ్బు ఖర్చుచేస్తోందో అందరకూ తెలుసును మొదటబడ్జట్‌లో 2 లక్షలు హరిజనులకొరకు కేటాయించి మళ్లీ మొన్న cabinet లో కూర్చొని ఆలోచించి 4 లక్షలు యిచ్చారు కాని ఈడబ్బును ప్రభుత్వాధికారులు సద్వినియోగం చేయడంలేదని కొందరన్నారు వారితో నేను అంగీకరిస్తున్నాను ఇదింతా జిల్లాలలో హారిజనులకొరకు ప్రత్యేకంగా నియమించిన అధికారుల అశ్రద్ధ వల్లనే అని నేను భావిస్తున్నాను ఈసంవత్సరం 6 లక్షల రూపాయలు హరిజనుల కొరకు ఖర్చుపెట్టమని ప్రభుత్వంవారు ఇచ్చారు ఈ అధికారులు ఆసొమ్ము ఖర్చు చేయకుండా ఉంటున్నారు

మాజిల్లాకు 50 వేల రు॥లు ఇండ్లస్థలాలకొరకు ఖర్చుచేయాలని ప్రభుత్వం వారు అధికారులకు ఇచ్చారు ఆ 50 వేలుపెట్టి ఇండ్లస్థలాలు కొన్నామని వారు రిపోర్టులో వ్రాసుకున్నారు వారు భూములుకొనలేదని నేను నిరూపించాను మేము కొన్నామని వారు గట్టిగా చెప్పారు అయితే స్థలాలు చూపమన్నాను ఇంతవరకూ జవాబులేదు ప్రభుత్వం నియమించిన ఉద్యోగస్థుల అశ్రద్దే దీనికి కారణమని నేను పదేపదే చెబుతున్నాను Social Welfare Department వారు జిల్లాకు ప్రత్యేకమైన ఒక Welfare Officer ను నియమించారు ఆ Welfare Officer చేసే పనులన్నింటిలోను bad remark పొంది వచ్చాడట ఆయన Welfare Officer గా తప్ప మరొక ఉద్యోగానికి పనికిరాడని తెలిసింది ఆ officer గ్రామాలకువెళ్లి పరిస్థితులనుచూచి శ్రద్ధవహించి పనిచేయుటలేదు మాజిల్లాలో పెదసెంకి అనే ఒకగ్రామంలో ఇండ్లస్థలాలుకావాలని చాలాకాలంనుంచి ఆందోళనలు చేస్తున్నారు ఆ Welfare Officer గారితోకూడా మనవిచేశాము ఆయన ఆ

గ్రామంరాకుండానే గ్రామం వెళ్లానని report లోనూ dairy లోనూ వ్రాసుకున్నారు

యుద్ధసమయంలో War fund కట్టినప్పుడు ఎంత ఖరీదైన స్థలమైనా తీసుకోడానికి ప్రభుత్వంవారు ఏరాంటి rule ను ఉపయోగించారో ఆవిధంగా ఇప్పుడుకూడా మార్చి ప్రతిజిల్లాలోను 2 3 గ్రామాలలోనైనా ఇళ్ల స్థలాలు కొనేటట్లు చేయాలని కోరుతున్నాను ప్రభుత్వంవారు మాకుస్థలంకొని ఈవిధంగా యిల్లుకట్టారు అని మావంటివారు చెప్పుకొనుటకైనా అవకాశం కల్గించాలని కోరుతున్నాను

ఇప్పుడున్న Co operative Societies వలన ధనవంతులకే ఉపయోగం వుంది కాని బీదలకు ఏమాత్రమూ ఉపయోగించుటలేదు Labour Societies కొన్ని ఉన్నాయి మున్సిపాలిటీలలో కూడా ఇట్లా యిళ్లు కట్టుకోడానికి అవకాశం కల్గించాలని కోరుతున్నాను

పూజనీయులైన ప్రకాశంగారి మంత్రివర్గంవారు హరిజనులకొరకు 1 కోటి రూ॥లను ప్రత్యేకించినారు మన గోపాలరెడ్డిగారి ప్రభుత్వంలో కొన్నిలక్షల రూపాయలైనా కేటాయిస్తారని ఆశిస్తున్నాను ఈవిధంగా భారతదేశంలోని హరిజనులకు ఇండ్లస్థలములేగాక ఇతర సౌకర్యములన్నీ వెంటనే కలుగచేయాలని కోరుతూ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారిని అభినందిస్తూ విరమిస్తున్నాను

SRI T JALAYYA —అధ్యక్షా హరిజనులు మాకు వేరె ఇండ్లు కావాలి వేరె స్థలాలు కావాలి వేరే గూడెం కావాలని అడగడంవల్లనే ఇంత ఆలస్యం అవుతోందని నా ఉద్దేశ్యం మన ఊరిలోని మంచికులాలు అనుకొనేవారి ఇండ్ల ప్రక్కనే ఇండ్లు కావాలని ఏనాడైతే కోరుతారో అనాడే వారి స్థితి బాగుపడుతుంది అంతేగాని మాకు వేరే ఇండ్లు కావాలి మాకు వేరె స్థలాలు కావాలని కోరినందువల్ల ఇంకా వెనుకబడుతున్నారనే నా ఉద్దేశ్యం కాబట్టి మాకు ఊరిలోనే అందరితో కలిసిమెలిసి ఉండేటట్లుగా స్థలాలు ఇవ్వండి అని గట్టిగా కోరవలెనని హరిజన నాయకులకు నేను మనవి చేస్తున్నాను వేరే గూడెంలో ఉంటే వారియొక్క పద్ధతులే అవలంబిస్తారుగాని వేరే క్రొత్త పద్ధతులు అవలంబించడానికి వీలులేదు అట్లా కాకుండా అందరితో కలసి మెలసి ఉంటే అందరి పద్ధతులు అవలంబించితే హరిజనులనే పేరుపోయి బాంధువులతో కలిసిపోవడానికి సావకాశం ఎక్కువగా ఉంటుంది మాకు ప్రత్యే

కం వద్దు హిందువుల ఇళ్ల ప్రక్కనే ఇండ్లు ఇవ్వండి వాళ్లతోపాటే మాకు సదుపాయాలు చేయాలనికోరి ఆ ప్రకారం దానిలో జొరబడి వాళ్లతోపాటు అభ్యుదయం సంపాదించి పైకి రావలెనని కోరవలసిందిగా నేను హరిజన నాయకులకు మనవి చేస్తున్నాను గవర్నమెంటువారు హరిజనులయందు దయచూపించి వెంటనే వారికి కావలసిన ఏర్పాట్లు చేయించి వారి అభ్యుదయానికి పాటు పడవలసిందిగా కోరుచున్నాను గవర్నమెంటువారుకూడా హరిజన సంక్షేమమని తీసేసి అందరిని కలిపి ఒక శాఖను ఏర్పాటు చేశారు దానివల్ల హరిజనులకు ప్రత్యేకం లేకుండా మంచివారు పెద్దవారు అని కుల భేదం లేకుండా అందరితో కలిసినట్లు బోధపడుతున్నది ఆ ఉద్దేశ్యము సఫలపరచి జయప్రదంగా కొనసాగించవలసిందని గవర్నమెంటువారిని కోరుతున్నాను కేవలం కాగితాలమీద చూపించుటే భావ్యము కాదని తమ కర్తవ్యంలో చూపించి హరిజనుల మన్ననలనుకూడా పడయవలెనని నేను గవర్నమెంటువారిని ప్రార్థిస్తున్నాను హరిజన నాయకులుకూడా గవర్నమెంటు మీద ఒత్తిడిచేసి పని సాధించుకోగలరనే నేను ఆశిస్తున్నాను

SRI VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా హరిజన గృహవసతి సమస్య తీరరాని వేదనగా ఉన్నది అసలు ఇదిఎన్నటికీ తీరదేమోనన్న నిరాశ ప్రతిచోట కన్పిస్తున్నది హరిజనపల్లెలకు వెడితే ఒకవిధంగా భయం వేస్తున్నది అందుచేత హరిజన పల్లెలకు వెళ్లకుండా ఆ వ్యధ చూడకుండా ఉంటే బాగుంటుందనిపిస్తోంది హరిజనపల్లెలకు వెళ్ళిచూస్తే ఒక్కొక్కఇంట్లో వాండ్లు వేసుకొనే మంచాలవసతి మురికికాలువలు అవన్నీచూస్తే వారికి ఏమి ఇవ్వకపోయినా కనీసం స్థలమయినా ఇప్పిస్తే వారి స్వంతబాధ్యతమీద ఇల్లు కట్టుకొంటారు కనుక అదైనాఇప్పిస్తే బాగుంటుందనిపిస్తోంది దీనివిషయమై క్రిందటి వాత్తేరు అసెంబ్లీలో ఒక తీర్మానంకూడా Pass అయినది అందుబాటులో ఉన్నటువంటి స్థలాలన్నిటిని వెంటనే ఉచితంగా ఇవ్వాలని లేకపోతే దానికి అనుకొనిఉన్న ప్రదేశాలను acquire చేసి ఇవ్వాలని ప్రతిసారి Acquisition Act లో చిక్కులు వస్తున్నాయని అంటున్నారు ఈరోజున రైలువేయాలంటే ముందు స్వాధీనపరచుకొని తరువాత compensation ఇస్తున్నాము అలాగే రోడ్లు వేయాలన్నా, కాలువలు త్రవ్వాలన్నా చేస్తున్నాము అంతమాత్రం మనుష్యులు బ్రతకాలంటే అవకాశంలేదా! బ్రతికినవాడికి తిండిపెట్టేందుకే మనమీ ప్రయత్నం చేస్తున్నట్లయితే నివాసయోగ్యంగా గాలిపీల్చడానికి అవకాశం ఉన్నటువంటి స్థలాలను వారికి ఇచ్చేటటువంటి పరిస్థితులకు తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి? మేమువెళ్లి కలెక్టరును అడిగితే ఇవ్వమని మాకెక్కడా లేదండి మాకేమి బాధ్యతలేదు'' అన్నారు కనుక ప్రభుత్వాన్ని అడగవలసి ఉన్నది ప్రభుత్వంక్రింద

ఉన్నటువంటి పోరంబోకులు ఏవైనా ఉంటే వాటిని వెంటనే ఇప్పించండి అంటె అవిఎన్నాళ్లకు ఇవ్వరు అవి చాల తక్కువగా ఉన్నాయంటారు ఊరిప్రక్కన ఉండె స్థలాలు పెద్ద భూస్వాముల స్థలాలయి ఉంటాయి ఒక భూస్వామి అర్ధం తీసుకోమంటాడు ఇంకొకడు ఈ స్థలం తీసుకోమంటాడు చివరకు ఆఫీసరువచ్చి enquiry చేసినపుడు అతనికి ఆ మురా ఈమురా డబ్బిచ్చి ఆ స్థలం ఏలుకాదని వ్రాయించుతారు ఆ స్థలంకోసమనివస్తే ఈ స్థలం వ్రాస్తాడు చివరకు గవర్నమెంటు ఆస్థలం వద్దన్నారు ఈ స్థలం వద్దన్నారు ఏది కాలేదు కనుక మేము వదిలిపెట్టామని order లు వస్తాయి కనుక దీనికి basis గా ఉన్నటువంటి సూత్రం ఎక్కడ ఉన్నది? Government కు కూడా ఒక బాధ్యత ఉన్నదని అనుకోలేదా Social Justice లో సమాన బాధ్యత వహించేటటువంటి సమాజంగా మారుస్తామనుకొన్నపుడు వాళ్లకు తిండిపెట్టడానికి మేము బాధ్యతవహిస్తామని అన్నప్పుడు కనీసం గృహ వసతి సమస్య ఆలోచించలేదా ప్రభుత్వము ? ప్రతి తడవ ఇది ఒక సమస్యగా ఉన్నది ఇది ఒక్కసారి తేల్చివేస్తే పోతుందేమోనని Speaker గారు కూడా అన్నారు ఒక ప్రశ్నను ఆపినందువల్ల తేలదు సమస్యను పరిష్కారం చేస్తేనే తెలుతుందిగాని మరోవిధంగా తేలదు అది సమాజంలో నిరంతరంగా ఉబికి ఉబికి బాధపెడుతున్నది ఆ దీనజనులయొక్క క్షోభ ఆలోచించడం చేతకాకపోతే మొత్తం అందరినికూడా ఎక్కడికన్నా వెళ్ళగొట్టడం మంచిది వాళ్ళకి స్థలం ఎక్కడ ఇవ్వాలో తెలియచేయరు మురికి కు పాలలో ఉంటారు వారి దురదృష్టమేమోగాని జనంకూడా వాళ్లలోనే పెరుగుతారు అవస్థలు పెరుగుతున్నాయి గాని సుఖంపెరగడంలేదు అందువల్ల గృహవసతి సమస్యలో ప్రభుత్వం తీవ్రవిధానాన్ని తిసుకోకపోతే చాల కష్టపడతారు పాలసీలు మార్చుకొన్నాము అంటారేగాని ప్రభుత్వము రెండు పాలసీలు అవలంబించింది క్రిందటి సంవత్సరం స్థలాలు కొనేందుకు డబ్బు మేమే ఇస్తామన్నారు మరల ఇచ్చేది కొద్ది మొత్తమే అన్నారు అంతవరకే ఇవ్వండి అంటే మిగతా వాటకి descrimination వస్తుంది కనుక మేము ఇచ్చేదిలేదు మీరె తీసుకోండి అన్నారు మీరు డబ్బుఇవ్వడానికి వీలులేదు ఇస్తే మేమే ఇవ్వాలి లేకపోతేలేదు అంటారు అమ్మతాపెట్టదు అడుక్కుతిననివ్వదు ఇంతవరకు ఉన్నటువంటివిఇప్పటికి ఏ stageలో ఉన్నవో చూసుకొని దానిప్రకారం అమలుజరుపుతామని అంటున్నారు ఏ stage లో ఉన్నదంటే acquistion కు order ఇచ్చినటువంటి దానిని acquire చేసి Government కు డబ్బులేదు గనుక acquisition withdraw చేసుకొన్నామంటున్నారు

Sri Vavilala Gopalakrishnayya] [17th August 1956

శ్రీ లచ్చన్నగారు సెలవిచ్చినదానిలో acquisition చేసి డబ్బు ఇవ్వడానికి వీలులేకుండా వంటివి మొట్టమొదట తీసుకుంటామన్నారు కనుక వీటన్నిటిని ఏవిధముగా పరిష్కారం చేస్తారు ? Emergent work క్రింద ఉన్నటువంటి నందికొండ ప్రాజెక్ట్ కావలసిన జనాన్ని, ఇంజనీర్లను వేశారు రైలు వేయాలంటే ప్రభుత్వ పరిపాలనా విధానం అంతా దానిమీదే concentrate చేస్తారు జిల్లాకు ఒక డిప్యూటీ కలెక్టరును ఇప్పటికే వేసిఉన్నారు తాలూకాకు ఎన్నిస్థలాలు సంపాదించిపెట్టాడో అనేది అతని progress గాని ఎన్ని కాగితాలు pending గా ఉన్నాయనికాదు అందువల్ల target వేసుకొని ఆవిధంగా పనిచేస్తామని నిర్ణయించుకొని ఆఫీసర్లను వేసి Land Acquisition Act ను Emergency Act క్రింద అమలు జరిపి వాళ్ళకు ఇవ్వగలిగినంత స్థలాలుఇవ్వండి ఇవ్వలేని పరిస్థితిల్లో మేము డబ్బిచ్చుకుంటామంటే deposit కూడా కట్టమనిచెపుతున్నారు స్థలాలుఇస్తేచాలు ఇళ్ళుకట్టించి ఇవ్వమని కోరలేదు స్థలాలుఇస్తే గుడిసెలు వేసుకొంటారు లేకపోతే ఆ స్థలంలో చచ్చిపోతారు కాని ఆ అవకాశంకూడాలేని పరిస్థితి గ్రామాలలో ఉన్నది కలరావస్తే ఎన్నిసార్లు తిరిగినా ఆబజారునే తిరుగుతుంది మలేరియావస్తే వాళ్లేచస్తున్నారు మశూచికంవస్తే ఆ ఇళ్ళలోనే వస్తున్నది అటువంటప్పుడు Welfare State ఎక్కడ నుంచి వస్తుంది ? అక్కడ Welfare వస్తేనేగాని తక్కినచోట Welfare రాదు అందువల్ల preventive medicine అమలు జరపాలంటే మందులు ఇంజక్షన్‌లు టీకాలు కావు వాళ్ళకు ప్రత్యేకంగా స్థలాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా కోరుతూ నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

(At this stage Mr Speaker resumed the Chair)

SRI PRAGADA KOTAIAH — అధ్యక్షా ఈ ఇళ్లస్థలాల విషయం బహుశా మనము ఈ శాసనసభలోగాని, మద్రాసు శాసనసభలోగానిచాలాసార్లు చర్చించుకోవడం జరిగింది కాని ప్రభుత్వ విధానంలో మాత్రము అట్టేమార్పు వచ్చినట్లు కన్పించడంలేదు ఇదేదో కొంతడబ్బు కేటాయిస్తున్నారు కాబట్టి ఆ డబ్బుతోటి ఇళ్లస్థలాలు ఎంతవరకు సేకరించవచ్చు అందుకు ప్రస్తుతము ఉన్నటువంటి నిబంధనలు ఎంతవరకు సహకారిగా ఉన్నాయి ? లేకపోతే యేవిధంగా నిబంధనలు సవరించవలసిన అవసరమున్నది అనే ఆలోచన ఈతీర్మానంలో గర్భితమైయున్నది. చాలామంది ప్రభుత్వపు బంజరు భూములలో ఇళ్లుకట్టుకొని నివసిస్తున్నారు అట్టివారికి ఉచితంగా ఆభూములు మంజూరుచేసే విషయము ఆలోచిస్తున్నదా అంటే దానికేమి క్రమమైనటువంటి విధానం ఇంతవరకులేదు జమాబంది సమయంలో ఈఇళ్లు కట్టుకొన్నవారంతా కూడ ఆ జమాబంది ఆఫీసరుకు

దరఖాస్తులు దాఖలు చేసుకోవడం జరిగింది ఆ జమాబంది ఆఫీసరు మళ్ళీ అక్కడ నుంచి తహశీల్దారుకో లేక డిప్యూటీ తహశీల్దారుకో refer చేయడం జరుగుతుంది తహశీల్దారుకు డిప్యూటీ తహశీల్దారుకు refer చేసినటువంటి కాగితంమీద చర్య తీసుకోవడం ఎప్పుడుకూడ జరగడంలేదుఅని స్పష్టంగా చెప్పుతున్నాను ఎందుకంటే ఈరాంటి సంగర్భాలు అనేకం నేను ప్రభుత్వదృష్టికి తెచ్చాను ఉదాహరణకు బాపట్లలో 30 సంవత్సరాలక్రితం ఆ గ్రామకంఠంలో ఇళ్లు కట్టుకొన్నవారు ఉన్నారు అప్పట్లో అవి వారికి మంజూరుచేయడం కోసంగాను A form వగైరా అంత కూడ అయారైనాయి కాని ఇప్పుడు 2 3 సంవత్సరాలుగా వాటిని మంజూరు చేయాలని ప్రయత్నం చెస్తూఉంటే ఆ తయారైన record ఎక్కడ ఉన్నదో తెలియదు రెండు మూడు సంవత్సరాలుగా కాగితం కదలదు ప్రత్యేకంగా నేనువెళ్లి అక్కడ తహశీల్దారుకు చెప్పాను కాగితాలభోగట్టా అంద లేదన్నారు ఆవిధంగా పరిస్థితులున్నాయి ఇక బస్తీలవిషయం చెప్పనే అవసరం లేదు ఎందుకంటే బస్తీంలో ఈ ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి అసలు ఒక రెవిన్యూ డిపార్టుమెంటుకు సాధ్యంకాదు దానికేదో town planning అంటారు ఈ town planning అనేది మునిసిపల్ కమీషనర్ వారు చెయ్యాలి అదికూడ మునిసిపల్ politics బట్టి ఉంటుంది అక్కడ స్థానికంగా ఉన్నటువంటి Councillor అధ్యక్షునికి అనుకూలంగా ఉంటె బహుశా కమీషనరు అదేదైనా చేయడము లేకపోతె సంవత్సరాల తరబడిగా ఆ కాగితము Municipal office లో నుంచి కదలక పోవడం జరుగుతూ ఉన్నటువంటి సందర్భాలు ఉన్నాయి తీరా వొత్తిడిచేయడం వల్ల Municipal office లో Supervisor లు Building Inspector లు town planning ప్రకారం గీతలు గీచి Town Planning Director గారికి పంపిస్తే ఆ ఆఫీసులో కాగితాలు కదలవు అది ఒక పెద్ద ఆఫీసు అసలు కాగితాలు వచ్చాయా లేదా అంటే రాలేదని సరాసరి చెప్పుతారు మా చీరాలలో రెండు మూడు సందర్భాలలో నేను Joint Director గారినో మరెవరినో కలుసుకొని విచారిస్తే మాకు ఆ కాగితము రాలేదన్నారు మరల నేను చీరాలలో ఏమయ్యా మీరు ఆ కాగితము పంపించలేదా అని అడిగితే వారు తేదీవేసి ఫలానా తేదీన మేము ఈ విధంగా పంపించామని నవంబరులోనే ఎప్పుడో పంపించాము కాని మాకు ఇంకా సమాధానం రాలేదని అక్కడ మునిసిపాలిటీవారు చెప్పారు ఆ తరువాత మరల Director గారికి ఈ విధంగా ఆ కాగితము నవంబరులోనే పంపించారట అది మీ ఆఫీసులో ఎక్కడైనా అడుగున పడిపోయిందేమో లేక a pigeon hole లోనో దాపుకొని పోయిందేమో చూడవలసిందని

Sri Pragada Kotaiah] [17th August 1956

వ్రాసి రెండు మాసాలైనా ఇంకా సమాధానం రాలేదు కాబట్టి ఉన్న పరిస్థితులు చక్కజేయడానికి ప్రభుత్వము ఏదైనా ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొంటె అట్టి rules మార్చవలసినటువంటి అవసరం లేకుండానే సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది కాని ఉన్న పరిస్థితులను చక్కజేయడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకొంటున్నదా అనేది సందేహాస్పదము శ్రద్ధ తీసుకోకపోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో జోక్యంకూడా చేసుకొంటున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను ఎందుకంటే కృష్ణాజిల్లా చల్లపల్లి అనే గ్రామంలో నేను composite Madras State లో ఉండగా అక్కడ ఉన్నటువంటి Backward Classes వాళ్ళకు ఇళ్లస్థలాలు లేవు అంటే వారికిగాను ప్రత్యేకంగా దరఖాస్తు పెట్టడం ఒక G O pass చేయడము ఆ ఇళ్లస్థలాలకోసం డబ్బు వగైరాలు కూడా కట్టించుకోవడం ఇదంతా జరిగిపోయినతరువాత తిరిగి survey చేసి వాళ్లకు స్వాధీనంచేసే సందర్భం వచ్చేటప్పటికి ఆ భూస్వామి ఒక petition పెట్టారు దాని ఫలితంగా మొత్తము యావత్తు వ్యవహారాన్ని ధ్వంసం చేసేసే దానికి ఈవేళ ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఎందుకు ప్రభుత్వము ఈలాంటి అనవసరమైన జోక్యము చేసుకోవలెనని నేను సరాసరిగా ప్రశ్నిస్తున్నాను భూస్వామి ఏ stage లో objection పెట్టాలి objection సకాలమా అకాలమా అవసరమా అనవసరమా అనేటటువంటి విషయంకూడా ఆలోచించకుండా ఏదో తమకు హితులుగా ఉన్నటువంటివారు objection petition పెట్టినందువల్ల పేదలకు ఇవ్వవలసినటువంటి భూములను వారికి ఇవ్వకుండా అటకాయింపు చేయడానికి ప్రభుత్వము పూనుకొంటున్నది అంటే ఇది చాలా విచారించవలసిన విషయము అందువల్ల ఉన్న వ్యవహారములో ప్రభుత్వము యొక్క అనవసరమైన జోక్యము లేకుండా వ్యక్తిగతమైనటువంటి అభిమానాలకు దురభిమానాలకు లోనుకాకుండా పనులు చేయడానికి పూనుకొంటే తప్పనిసరిగా కొంత సహాయం జరగడానికి అవకాశముంటుంది దురదృష్టవశాత్తు ఈలాంటి ప్రధానమైనటువంటి విషయం చర్చకు వస్తున్నప్పుడు దానికి సంబంధించినటువంటి మంత్రిగారు ఇక్కడ లేకపోవడం అనేది చాలా విచారకరమైన విషయము వారి వారికి సంబంధించిన విషయాలు చర్చకు వచ్చినప్పుడు మంత్రులైనా ఇక్కడ ఉండేటట్లు చేస్తే వారైనా కొంత స్వయముగా విని ఆలాంటి వ్యవహారాలు సర్దుబాటు చేయడానికి వీలుంటుందనుకొంటాను దీన్ని గురించి స్పీకరుగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

Mr SPEAKER — The Government is represented by the Hon Minister who is present here The Hon Minister will reply

17th August 1956]

SRI M NAGI REDDI —అధ్యక్షా ఈ ఇళ్ల సమస్య ప్రశ్నలరూపము లోగాని ఇతరవిధాలగాని పదే పదే వస్తున్నది ఈ సందర్భములో అనేకమంది మిత్రులు అటు ప్రభుత్వ పక్షమునుంచి ఇటు ప్రతిపక్షమునుంచి కూడా మాట్లాడడం జరుగుతున్నది ముఖ్యంగా ఒక విషయము ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తున్నాను హరిజనులకొరకై ఉన్న డబ్బు అయినా సద్వినియోగముచేయకుండా వారికి ఇదివెంటనే అందచేయకుండా ఉన్నది ఎన్నో సంవత్సరములనుంచి బాధ పడుతున్నటువంటివారికి సహాయము చేయవలెనటువంటివారికి ప్రభుత్వము అంగీకరించి Gazette లో publication అయినటువంటి విషయాలలోకూడా మళ్ళీ ఏదో ఒక సాకుతో భూస్వాములు representation చేయడంతో Gazette లో publish చేసినటువంటివి కూడా withdraw చేసుకొని వాటిని ప్రభుత్వము ఆపు చేయడం జరుగుతున్నది గుంటూరు జిల్లాలో రేపల్లె తెనాలి తాలుకాలలో ఇటువంటి ఉదంతాలు అనేకము మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది ఎవరో కొంతమంది అక్కడ ఉన్నటువంటి తమకు అనుకూలమైనటువంటి ఒకరిద్దరి చేత తీరా ఆ పేదవారికి ఇళ్లస్థలాలు ఇవ్వబోయేటటువంటి సమయములో petitions పెట్టించడం వాళ్ళలోనే వాళ్ళకు కలతలు పెట్టడం ఆ సాకుతోటి వాటిని ఇవ్వకుండా నిరాకరించడం అనేటటువంటిది జరుగుతున్నది కాబట్టి కోటయ్యగారు చెప్పినట్లు వాళ్ళవాళ్ళ పలుకుబడిని బట్టి పనులు జరుగుతున్నాయి పేదవాళ్ళు ప భూస్వాములవద్దనో మరెవరి వద్దనో తమకున్నటువంటిది కూడా తనఖాపెట్టి ఏదో విధంగా డబ్బుతీసుకువచ్చి 6 7 సంవత్సరముల క్రితం deposit చేసినవాటి విషయంలో కూడ ఏమి చర్యతీసుకోకపోవడం ఆ డబ్బు ప్రభుత్వంవద్దనే ఉండి పోవడం జరుగుతున్నది ఇకపోతే పొరంబోకులలో వేసుకొన్నటువంటివాటి విషయము పదేపదే ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాము అనేకమంది పేదవాళ్ళు ఇళ్ళులేక ప్రభుత్వ పోరంబోకులలో వేసుకుని ఉన్నటువంటివారు ఉన్నారు అక్కడ ఆ ఊళ్ళలో ఉండేటటువంటి గ్రామోద్యోగస్థులు గ్రామ కరణాలు అవి ఈ B form లో ఉంచేనే గాని వాళ్ళకు మామూళ్ళు ఇస్తేనేగాని లేక వాళ్ళు చెప్పుచేతలలో ఉంచేనేగాని వాటికి A form records తయారు చేయకపోవడం లేక వాళ్లకు కపేళాలు ఇవ్వకపోవడం అనేటటువంటిది జరుగుతూ ఉంది వాళ్ళేమో ఒకవైపు ప్రభుత్వానికి శిస్తు కట్టవలసి వస్తోంది పెనాల్టీలు కట్ట వలసివస్తోంది రెండవవైపు అక్కడ ఇళ్ళు వేసుకొన్నందుకు పంచాయితీ బోర్డు పన్ను వేయడం జరుగుతున్నది ఈ రకంగా రెండురకాల పన్ను వాళ్లు చెల్లించేటటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి ప్రభుత్వ బంజర్లలో ఎన్నోసంవత్సరాలనుంచి వేసుకొన్నారు వాటిమీద ఆక్షేపణ లేదు ఒక

Sri M Nagi Reddi] [17th August 1956

దమ్మిడీ ఖర్చులేకుండా Revenue Department పూనుకొంటె ఒకకలంపోటుతోటి కవేలాయిగాని A form records గాని తయారుచేసి వాటికి assignment గాని alignment గాని ఏదైన ఇవ్వడానికి అవకాశమున్నప్పుడు 20 సంవత్సరాలనుంచి పాతిక సంవత్సరాలనుంచి B form records తోటి అటు ప్రభుత్వానికి శిస్తులు పెనాల్టీలు చెల్లించుకొంటూ ఇటు పంచాయితీబోర్డులకుకూడ పన్నులు చెల్లిస్తున్నటువంటి హరిజనుల ఉదంతాలు అనేకముఉన్నాయి ముఖ్యంగా మెట్టతాలూకాలలో చూస్తే గ్రామంప్రక్కన బంజరుభూమికూడా ఉంటుంది కాబట్టి పెద్దగా పల్లపు తాలూకాలలోలాగా భూమికొని ఇవ్వవలసినటువంటి పరిస్థితిలేకపోయినప్పటికీ బంజర్లలో వేసుకొన్నటువంటి వాళ్ళకుకూడా ఈరోజు ఇవ్వనటువంటి పరిస్థితులు ఉన్నాయి ఈసందర్భమున ఒకవిషయము ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను మంత్రి శ్రీ నాగేశ్వరరావుగారు మా నియోజకవర్గమైన మాచెర్లకువచ్చినపుడు అక్కడ నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనులు మొదలుపెట్టారు రామకృష్ణగారు సిమ్మెంటు పనులు మొదలు పెట్టారు అనేకమంది హరిజనులు అక్కడికి వలస వెళ్లి అక్కడ పనులలో ఉండడం జరుగుతున్నది వాళ్ళందరికి అటు ప్రభుత్వము చోటు చూపలేదు ఇటు సిమెంటుకంపెనీ చోటుచూపలేదు కాని అక్కడికి వలస వెళ్లి అనేకమంది పనులుచేసే పరిస్థితులున్నాయి

అందువల్ల అక్కడ ఉన్న రోడ్డుప్రక్కన పోరంబోకులలోనో మరెక్కడనో వాళ్లు యిళ్లువేసుకుంటే వాటిని మంత్రి న గేశ్వరరావుగారు వచ్చిచూచి health point of view లో అవి వేసుకోవడము మంచిదికాదని అన్నారు.

Mr SPEAKER —That is a temporary accommodation It is not covered by this resolution

SRI M NAGI REDDI —Temporary అంటే temporary గానైనా అక్కడకు వచ్చిన హరిజనులకు ప్రభుత్వానికి పనికివచ్చే వారికికూడా ప్రత్యేకంగా స్థలములు చూపించకపోవడము అక్కడ కట్టుకున్న యిళ్లు అన్నీ పీకివేయాలని ప్రభుత్వము రోజూకూడా tom tom వేయిస్తున్నది అందువల్ల ఒక వైపునేమో యీ కంపెనీకి కావలసిన స్థలము కావాలంటే 50 ఎకరాలు మూడు నిమిషాలలో ప్రభుత్వము మంజూరుచేసి యిచ్చింది కాని యిదే సందర్భములో అందులో పనిచేయటానికి వచ్చినవారికిగాని లేకపోతే గ్రామాలలో ఉండే హరిజనులకుగాని యిళ్ల స్థలాలకోసము వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోకపోవడము వల్ల వాళ్ళుమళ్లా అనేక యిబ్బందులకు గురిఅవుతున్నారు ఉదాహరణకు నెల్లూరు జిల్లా పాతిలి గ్రామములో ఉన్న హరిజనులకు యిళ్ల స్థలాలకొరకు ప్రయత్నిస్తే

అక్కడ ఉన్న 30 40 హరిజన కుటుంబాలకు కూడ ఒక వైపున చెరువు బాగుచేయించి కాలవతీయించింది ఆ గ్రామానికి ఒక వైపున చెరువు ఉన్నది రెండువైపుల పట్టాదార్ల భూములు ఉన్నవి అందువల్ల వాళ్ళు ఎటుజరగటానికి కూడ వీలులేకుండాఉన్నది అటువంటిపరిస్థితులలో వారికి మానవ ప్రపంచముతో సంబంధములేకుండా ఒకవైపున చెరువు మరొకవైపున కాలవ ఉన్నది ఇదితప్ప ప్రపంచముతో వారికి ఏదైన సంబంధము ఉన్నదాఅంటే అది ఒకదారితప్ప మరొకటి యేమీలేదు చెరువు మెరకగా ఉన్నందున చెరువునీటి ఊరక ప్రక్కన కాలవఉన్నందున నీటిఊరక ముఖ్యంగా వర్షాకాలములో వాళ్ళయిళ్ళు అన్నీఊరక ఎత్తి నెలలకొద్దీ యిళ్ళుఅన్నీ క్రిందతడిగా ఉండేస్థితిఉన్నది అటువంటి పరిస్థితులలో 5 6 సంవత్సరాలనుంచి వారియొక్క క్షేమమును అవసరమును ఆందోళనను గుర్తించి వారికి వేరేప్రదేశములో యిళ్ళకు స్థలము చూపడము లేదంటే యికమన గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు వాళ్ళకు కలరా మశూచి వగైరా epidemics వస్తాయంటే సందేహమేమి? అందులో ఆశ్చర్యము ఏమున్నది? అందువల్ల యిలాంటివిషయములో ప్రభుత్వము చేయగలిగినదేదైనా చేయడముగాని ఉన్నటువంటి డబ్బునైనా సద్వినియోగము చేయడముగాని యీ బంజర్లను వాళ్ళకే యిచ్చివేసి పట్టాలుయివ్వడముగాని వేరే పోరంబోకులలో వాళ్ళకుయిళ్ళస్థలాలు చూపించడముగాని ప్రభుత్వము వెంటనే పూనుకొని తగుచర్య తీసుకోవలసిన అగత్యము ఎంతైనాఉన్నది ఈవిషయములో వస్తున్న విజ్ఞప్తులను పురస్కరించుకొని తగినసౌకర్యాలు ప్రభుత్వము వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ముగిస్తున్నాను

SRI G NARASIMHA MURTHY—అధ్యక్షా హరిజనులకు నివేశన స్థలాలుయిచ్చే సందర్భములో వచ్చిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను ముఖ్యంగా యీ నివేశన స్థలాలు యిప్పుడేకాకుండా మన గౌరవసభ్యులు కూర్మయ్యగారు సెలవిచ్చినట్లుగా ఏనాటినుంచో ఈప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది ఆరోజులలో M C Raja గారు ప్రభుత్వములో ఉన్నప్పుడు కూడ ఈప్రయత్నం జరుగుతూనే వచ్చింది అంతకుపూర్వం రైతులయొక్క భూములలోనో పొలాల్లోనో తోటలలోనో లేకపోతే రైతులు నిర్మించిన యిళ్ళలోనో వాళ్ళ సహాయముతో నివసిస్తూ వచ్చారు రైతులు హరిజనులు కలసి మెలసి ఎంతో సహృద్భావాలతో జీవితములు సుఖముగా గడుపుతూ కాలమును నెట్టుకుంటూ వచ్చారు ఆపరిస్థితులలోనూ ప్రభుత్వముయొక్క పోరంబోకులలోనూ, Revenue Porambokes లోనూ, P W D పోరంబోకులలోనూ, వారికి

Sri G Narasimha Murthy] [17th August 1956

వేరె వేటలుగా ఏర్పాటు బ్రిటిషుప్రభుత్వం చేసింది దానిఫలితముగా మనకు వచ్చిన ప్రయోజనముకంటె యిబ్బందులే ఎక్కువగా వచ్చినవని అనుకోవలసి ఉంటుంది ఎందుకంటే హరిజనులనందరిని వేరుగా రైతులకు ప్రత్యేకంగా ఉపయోగపడే పోరంబోకులలో ఉంచడమువల్ల రానురాను వాళ్ళయందు అనాదరణ అపనమ్మకము ద్వేషము ఏర్పడడము సంభవించింది ఇదంతా పెరగటానికి కారణము వారికి కలుగుతున్న యిబ్బందులనే చెప్పక తప్పదు ఇది యిట్లా ఉండగా మహాత్మా గాంధీగారు Harijan uplift అని అందుకు అస్పృశ్యతా నివారణను ప్రధానాశయములుగా పేర్కొని మనకు బోధించారు మనకు స్వాతంత్ర్యము లభించినతరువాత మన ప్రభుత్వాలు హరిజనుల కోసము పాటుపడడములో అస్పృశ్యతానివారణఅనేది ముందు మూలసూత్రముగా భావించి కృషిచేయటానికి ఆరంభించారు అదే జయప్రదము చేయటానికి యీ రోజువరకు తీవ్రకృషి ప్రభుత్వం చేస్తున్నసంగతి మనకందరికినీ తెలుసు తత్ఫలితముగా రోజులు జరిగినకొద్దీ హరిజనులయందు మనకు అనురాగము కలిగి అస్పృశ్యత నివారణ దృష్టిలో పెట్టుకొని అగ్రజాతులని మధ్యజాతులని హీనజాతులని అస్పృశ్యత జాతులని యిలాంటి విచక్షణలేకుండా అన్నిజాతులవారూ కూడ ఒకే త్రాటిమీద జాతీయ ఐక్యతపొంది దేశమును సౌభాగ్యవంతము చేసుకోవాలని మనందరి ప్రధాన ఉద్దేశ్యము ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యముకూడా అందువల్ల యీ నాడు హరిజన సోదరనాయకులు కొంతమంది సూచించినట్లుగా వారు ఎంతకాలమైతే యీ విధముగా వేరే వేరే వాడలలో పేటలలో ఉంచుతారో అంతకాలము యీ అస్పృశ్యత నివారణను మీరు సాధించలేరు అని అంటున్నారు వారందరినీ సవర్ణ హిందువులకు మధ్య నివేశనములు ఏర్పాటు చేస్తేగాని పరస్పరంగా సమిష్టిభావము ఏర్పడదని అంటున్నారు నిజమే, మనము వారిని వేరుగా ఏర్పరచినంతకాలము సమిష్టభావము పెంపొందకుండా వ్యష్టిభావము చేబలపరచినవారమవుతామని నా అభిప్రాయము కాబట్టి హరిజనులను అందరినీకలిపి సవర్ణ హిందువులతో సరిసమానంగా ఒకేచోట నివేశనములు ఉండేటట్లుగా ఏర్పాటు చేస్తే కాలక్రమేణ మనమందరమూ ఒకటే అస్పృశ్యత అనేదిలేదుఅనే భావము కలుగటానికి అవకాశము ఉంటుంది ఈవిధముగా చేస్తేనే పరస్పరముగా సుహృద్భావము పెంపొంది, అస్పృశ్యతను పోగొట్టగలుగుతాము అందువల్ల నేను ప్రభుత్వానికి చేసేసూచన ఏమిటంటే ఏ గ్రామములోనైనాసరే సవర్ణ హిందువులు, హరిజనులు అందరూ ఒకేచోటున ఉంటాముఅని ముందుకువచ్చి దరఖాస్తులు పెట్టినవారికి యిళ్ళస్థలములు యివ్వడములో first preference యివ్వమని నా అభిప్రాయము ఆవిధముగా చేస్తేగాని హరిజనాభ్యుదయమును మనము

ముందుకు తీసుకుని పోలేముఅని స్పష్టముగా చెబుతున్నాను కొన్ని సంవత్సరములు అయ్యేటప్పటికల్లా అస్పృశ్యత అనేది మరచిపోగలుగుతాము పరస్పర వైషమ్యాలు ద్వేషాలు అన్నీ రూపుమాసిపోతాయి రైతురంగములో హరిజనుల యందు యిదివరకు ఉన్నభావాలు పోతాయి కాబట్టి ఆవిధముగ చెయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రభుత్వము యీనాడు ఏర్పరచిన Harijan Welfare Department ను జిల్లాకంతటికినీ ఒకె కేంద్రముగా సాగించుటముకంటే దీని వికేంద్రీకృతమైన పద్ధతులలో నిర్వహింపజేసేటట్లయితే యిదిచాలాజయప్రదముగా కొనసాగుతుందని నేను గట్టిగాచెప్పగలను ప్రతి చిన్న సమస్యకూగూడ ప్రభుత్వముడుఋ్బ యివ్వ అవసరములేదు గ్రామాలలో ఏ గ్రామానికాగ్రామము యీ Local Administration కు సంబంధించిన శాఖకు యీ Harijan Welfare Department యిళ్ల స్థలాలకు సంబంధించినంతవరకూ దానికి attach చేసి గ్రామాలలో ఉన్న హరిజనులందరికినీ యింతమందికి యిన్ని స్థలాలు కొంటున్నాము, దీనికి యింత ధనసహాయముచేస్తే బాగుంటుందని కోరితే దేశములో కొంత యీ ఉద్యమము యందు శ్రద్ధకలుగుతుంది దానివల్ల స్థలాలు త్వరలోకూడా లభించగలవు కాని కేవలం ప్రజల ధనంమీద ఆధారపడే పద్ధతిలేకుండా ఉండటానికి యీ సూచనలు వికేంద్రీకరణ పద్ధతిద్వారా హరిజన గృహనిర్మాణమునకుగాను అమలు జరిపితే బాగా ఉంటుందని ప్రభుత్వానికి విన్నవిస్తూ అధ్యక్షులవారు నాకు యీ అవకాశము యిచ్చినందులకు నాకృతజ్ఞత తెలుపుతూ ముగిస్తున్నాను

SRI B V SUBBA REDDI — Mr Speaker, Sir I rise to support the resolution before the House I am sure not only myself, not only Hon Members representing Harijan interests in this House but all those Hon Members who are interested in the welfare of the Harijans and in improving their living and sanitary conditions will certainly support this resolution Sir I do not propose to make a lengthy speech on this subject. Sir the present policy of the Government in the matter of disposing of applications for house sites for Harijans involves a very laborious process and inordinate delay That is well known to all Sri Visweswara Rao while speaking on the resolution quoted an instance where there was a delay of seven years Sir, I would bring to the notice of the Government another instance where there has been a delay of fourteen years As far as I know an application was made by some of the Harijans in Koilkuntla as long as 1942 for allotting a waste land owned by the District Board which was used as a playground once but since abandoned The District Board also passed a resolution in 1942 itself saying that they had absolutely no objection for giving over the land to Government Government of course asked the Harijans to pay

B V Subba Reddı] [17th August 1956

Rs 6 or Rs 7 each for every cent of land It ıs now 13 years sınce they paıd the amount and so far the land has not been acquıred nor has ıt been parcelled out among the Harıjans I do not know how many such ınstances there are ın whıch Government have been takıng so much tıme I only request Government to see that all such applıcatıons are quıckly dısposed of and evolve a scheme for speedy process of land acquısıtıon and quıck dısposal of applıcatıons Thank you, Sır

SRI K PUNNAYYA —అధ్యక్షా హారిజనాభ్యుదయ కార్యక్రమములో House Sıtes Provısıon అనేది అతిముఖ్యమైనది గత 10 15 సంవత్సరముల నుండి ప్రభుత్వం హారిజనులకు House sıtes ఇప్పించేందుకు పూనుకున్నా సంతృప్తి కరమైన అభివృద్ధి కనబడలేదు అని తెలియచేసేందుకు విచారపడుతున్నాను అయితే ఇటీవల జరిగిన స్టేటు హారిజన Welfare Conference లో మేము ఈ procedure mınımıse చెయ్యడానికి పూనుకోవలెనని కోరినాము ఐతే మంత్రిగారు ఇప్పటికే mınımıse చేసినాము Department వారు ఈ House sıtes విషయములో emergency provısıon అమలుచెయ్యవలెనని ఆర్డరు లిచ్చినాము కనుక వేరే ఆర్డర్లు అవసరములేదని చెప్పారు ఈపరిస్థితులదృష్ట్యా ఈనోటీసుపెట్టడానికి అవసరంలేదని చెబుతూ ఈసందర్భముగా కొన్ని విషయములు చెప్పదలచుకొన్నాను House sıte grants లో ఆలస్యమునకు కారణం స్థానిక వ్యతిరేకత ఆఫీసర్ల ఉదాసీనత అని నేను చెప్పగలను అభ్యంతరాలు ప్రతి గ్రామములో ఉన్నాయి ఆ clause ను తొలగించిన నివేశన స్థలాలు చురుకుగా మంజూరు కాగలవు అయితే అభ్యంతరములను call for చేసినపుడు వాటిలో ఏవి సమంజస మైనవో ఏవి అసమంజసమైనవో విచారణచేసి అసమంజసమైనవాటిని త్రోసి వేయవలసినవని ఆఫీసర్లది ఆఫీసర్లు హారిజన వెల్ ఫేరు ఆఫీసర్లు హారిజన వ్యవహారములకు వ్యతిరేకముగా ఉన్నారు ఈ విషయము ప్రభుత్వానికి తెలుసును గాని ప్రభుత్వం ఇట్టి విషయములను సర్దుబాటు చెయ్యడములేదు ఆలస్యమునకు రెండవ కారణము ధనాభావము ప్రభుత్వ బడ్జటును చర్చిస్తున్నాము ఆమోదిస్తున్నాము ఈ సంవత్సరం 2 లక్షలు కేటాయించినా మన ఆందోళన ఫలితముగా 4 లక్షలు అదనముగా ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకొన్నది మేముసంతోషించినాము కాని ఈ 6లక్షలు చాలదు కాబట్టి హారిజనులకుఇళ్ళస్థలాలు కావలసినవారు కొంత contrıbutıon ఇవ్వవలసి ఉంటుంది అని ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు అయితే మా శ్రీకాకుళం జిల్లాలో contrıbutıons రావు హారిజనులు చాలా పేదవారు Contrıbutıons రావు కాబట్టి ఇళ్ళస్థలాలుఇవ్వలేమని ప్రభుత్వం చెప్పకూడదు

రెండవవిషయం భూస్వాముల స్థలంలో హరిజనులు ఇళ్ళుకట్టుకుంటే వారినితొలగించడానికి notice లు ఇచ్చారు భూస్వాములు ప్రభుత్వం evictions ను ఆపుచేయించకుండా మేము ఏమి చెయ్యగలము అని వారి అశక్తతను తెలియ చేస్తున్నారు ప్రభుత్వం evictions ను stop చేయించి వారు ఎక్కడ ఇళ్ళుకట్టు కొన్నారో ఆ area ను auction చేయించవలెనని కోరుచున్నాను హరిజనులు elevated places లో ఇళ్ళుకట్టుకునేందుకు applications పెట్టుకున్నప్పుడు వారికి ఆ sites మంజూరు చెయ్యవలెను అనినపుడు అటులమంజూరుచేసి ఇచ్చిన పుడు గ్రామానికి 1 2 ఫర్లాంగులలో ఇవ్వడానికి ప్రయత్నంచేస్తున్నారు హరి జనుల అభిప్రాయమునకు వ్యతిరేకంగా ఈ Segregation పద్ధతిలేకుండా సవ ర్ణులకు దగ్గరగా ఇవ్వాలని కోరుచున్నాను ప్రభుత్వంబంజర్లు ఉన్నప్పుడు హరిజను లకు ఇళ్లస్థలాలు ఇవ్వవలెనని కోరుచున్నాను

అభివృద్ధి కరమైనభావములు లేనివారిని హరిజన వ్యతిరేక ధోరణి కల్గిన వారిని ఈ హరిజన Welfare officer లుగా వెయ్యకూడదు

SRI R B RAMAKRISHNA RAJU — గవర్నమెంటు వారు దానికి అనుకూలమా ప్రతికూలమా అనేదితెలిస్తే ఇంత ప్రత్యేకచర్చ అవసరంలేదని నా అభిప్రాయము

SRI P SREERAMULU —అధ్యక్షా ఈ హరిజన ఇళ్లస్థలాల సమస్య చాలా రోజులుగా వస్తూఉన్నది ఈ తీర్మానము ప్రవేశపెట్టుతూ చర్చించడం చర్విత చర్వణంగా వుండటం తటస్థస్తున్నది ఇప్పుడు కోటయ్యగారు చెప్పినట్లు విధానం మారినమాట వాస్తవము హరిజన ఇళ్ల స్థలాలు మంజూరు విషయములో ప్రభుత్వ విధానం మారినా అది అంతగా succeed కాలేనందుకు ప్రభుత్వ పక్ష సభ్యులమైన మేముకూడా విచారిస్తున్నాము ఈ విషయములో ప్రత్యేక ముగా తక్కువ జనాభాకల్గిన ప్రాంతాలలోకూడా ప్రతి గ్రామంలోను హరిజన వాడలు ఏర్పడిన సంగతి మనకు తెలిసినదే అస్పృశ్యతను పాటించిన రోజులలో గ్రామాలకు దూరముగాను చాలా ఇరుకుగాను ఈ గూడెములు ఏర్పడియున్నవి ఇప్పుడు పరిస్థితులు మారినవి జనాభా పెరిగింది ఇంకా ఆ విధముగానే సాగి పోవటం విచారకరమైన విషయము పశువులను సరైన స్థలములలో కట్టివేసు కొనుటకుగాని వాటి మలమూత్రాలనుతీసి భద్రపరచుకొనలేక పోవడంవల్లగాని ప్రస్తుతపు హరిజనవాడలు అచట నివసించేవారి ఆరోగ్యానికి భంగకరమైన పరి స్థితులలో నున్నవి అందువల్లనే హరిజన వాడలలో కొద్ది వెడల్పుగల వీధులు ఏర్పాటుచేసుకున్నా ఆ వీధులలోనే ధనాభావంవల్ల స్థలాభావంవల్ల పశువులను

Sri P Sreeramulu] [17th August 1966

ఆ యిరుకు స్థలాల్లోనే కట్టివేసుకుంటున్నారు వర్షాకాలంలో వారి దుర్భర పరిస్థితిని ప్రభుత్వం గుర్తుంచుకొనవలెననినేను కోరుతున్నాను

శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు అప్లికేషన్సు పెట్టుకొని కొన్ని సంవత్సరాలు అయిన కేసులు ఉన్నవి ఈ ఆలస్యము ఎక్కడ జరుగుతున్నదో ప్రభుత్వం తెలుసుకోవలెను ప్రతిజిల్లాలోను హరిజన welfare officers ఉన్నారు వారు ఈ ఇళ్ళ స్థలాల విషయము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉత్తర్వులు ఇస్తున్నారు గాని Land acquisition సమస్య వచ్చేటప్పటికి కొన్నిచోట్ల తగాయిదాలు వస్తున్నవి కొన్ని సబబైనవిగా ఉండవచ్చును కొన్ని అక్రమము కొన్ని కావాలని తెచ్చిపెట్టుకొనుచున్నవి అయితే నాగిరెడ్డిగారు చెప్పినట్లు ఇవి కేవలం తెనాలి రేపల్లె తాలూకాలలో భూస్వాముల ఒత్తిడివల్ల acquisition sanction అయిన వాటిని withdraw చేస్తున్నారని వారు నిందారోపణ చేసినారు ఎచటనో కొద్దిగా అలాంటి కేసులు ఉండవచ్చును కాని కేవలం అదేకారణంమాత్రం కాదని మనవి చేస్తున్నాను

బంజరు భూములు ఎక్కువగా వున్నటువంటి గ్రామాలలో ముఖ్యంగా మెట్టగ్రామాలలో తక్కువఖరీదు కల్గినటువంటి భూములను acquire చేసి యివ్వడము కొంతతేలికే కాని డెల్టాగ్రామాలలోని భూములనుగాని మెట్టగ్రామాలలో వున్న fertile lands ను గాని ఇండ్లస్థలాలకు తీసుకొనే విషయంలో కొన్ని disputes రావడము సహజమే ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించి సత్వరమే పరిష్కారముచేసి ఇండ్లస్థలాల విషయంలో ఏదో కారణంగా పెట్టుకొని జాగుచేయకూడదని నేను ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఇదివరకు హరిజనవాడలు గ్రామాలకు దూరంగా ఉన్నాయని మనవిచేశాను హరిజనవాడల నుంచి main village కి రావడానికి pathway ఏమాత్రము లేకపోవడమువల్ల, హరిజనులు బండ్లమీద ఆధారపడి కూలినాలి చేసుకొనేవారు గనుక ఆ బండ్లు గ్రామములోనికి రావడానికి వీలులేని పరిస్థితులలో అనేక హరిజనవాడలున్నాయి వీటిని ప్రత్యేకంగా గమనములో వుంచుకొని హరిజనులకు ఇండ్ల స్థలాలతోబాటు గ్రామానికి హరిజనవాడకు connect చేసేటటువంటి pathways కూడా simultaneous గా acquire చేసియివ్వడము చాల అవసరమని నేను భావిస్తున్నాను

SRI R. B RAMAKRISHNA RAJU — అధ్యక్షా మహాశయా ఈ తీర్మానముమీద ఎవరికీ ఏవిధమైన భేదాభిప్రాయంవుండవలసిన అవసరములేదు ఐతే ఈతీర్మానాన్ని అమలుపరచేటప్పుడు మాత్రము ఏవిధంగా చేయవలసిందనే విషయంలో మాత్రము కొన్నిసూచనలు గవర్నమెంటువారికి ఇవ్వవలసియున్నది

హరిజనులకు ఇండ్లస్థళాలు చాలవనే సంగతి ఇపుడు క్రొత్తగా వీరు చెప్పవలసిన పని లేదు మనకందరకూ తెలుసు ఈ విషయంలో మనము కొంచెము యోచించవలసి యున్నది ఇపుడు వాండ్లకువున్నచోటనే ఇండ్లస్థళాలను యివ్వంచడమా? లేక వేరె చోట యివ్వంచడమా అనేప్రశ్న ఉదయించుచున్నది దీనిని దానిని మనము కలప వలసిన పనిలేదని నా అభిప్రాయము ఇపుడు వారు కోరేది - వారు వున్నచోటికి ప్రక్కనున్న స్థళాలనే అడుగుతున్నారుకాని గూడెముగూడెముగామార్చి ఇంకొక చోట కట్టాలని వారు అడగడములేదు వారు అడిగినంతవరకైనా ఉన్నచోటనే కొంచెము విశాలంగా ఇంకా 10—20 ఇండ్లు కట్టుకోడానికి వారికి మనం అనుకూలంచేస్తే వారికదే మహాగొప్ప వర మౌతుంది కొన్నికొన్నిచోట్లవారు ఎన్నో సంవత్సరాలుగా వ్రాసుకుంటూవుంటేకూడా దానికి గవర్నమెంటువారు ఏదో కారణాలతో వెనుకకుత్రోసివేస్తున్నారు ముఖ్యమైన కారణము acquisition కావాలని దానికి చాలకాలము పట్టుతుందని చెప్పబడుతున్నది Acquisition అైన తర్వాత డబ్బు ఎవరివ్వాలి అనే విషయము వుంది ఇపుడు గవర్నమెంటువారే acquisition కు డబ్బు యిచ్చుకొని ఇండ్లు తీసియిచ్చే ప్రణాళిక ఉందనుకొంటాను ఆప్రకారం చేయడానికి ముఖ్యమైన అభ్యంతరము యీ acquisition లో ఆలస్యం జరుగడమే నా అభిప్రాయము ఇదివరకు రెండు మూడు మాట్లుకూడా చెప్పి వున్నాను Acquisition ఎక్కువకాలం జరుగనివ్వకండి ఇపుడు మనకు ఫలానా స్థలముకావాలని అడిగినపుడు ఆస్థళాన్ని గవర్నమెంటువారు తక్షణమే స్వాధీనం చేసుకొని acquisition proceedings జరపడములో ఎవరికీ అభ్యంతరము వుండదు ఆప్రకారంగా తగువైనటువంటి power ప్రభుత్వము తీసుకోవాలని నేను చెప్పుతున్నాను దానికొక బిల్లు తీసుకరండి Emergency powers లో acquisition వుంది దీనికికూడా అన్వయమయ్యేటట్లుగా emergency powers తీసుకోండి ఇది ఈ విషయంలోనే కాదు అనేక public purposes కు స్థళం కావలసివుంటుంది acquisition చేయకుండా కట్టుకుంటే 3-4 కోర్టుల వరకూ పోవాలంటే చాల కాలము ఔతుంది గవర్నమెంటువారికి నిష్కర్షగా ఇది అవసరమని తోచినట్లయితే ఆస్థళం తీసుకోడానికి వారికి powers ఉండవలసినదే ఉదాహరణ ఒకటి public accounts committee లో వచ్చింది మొట్టమొదట 2 వేలన్నారు కడకు 6 వేలైంది ఆ ప్రకారం అంతాకూడా చేస్తున్నారు Emergency powers గవర్నమెంటువారు apply చేసి ఆ ప్రకారంగా స్థలాలను తీసుకుంటే యీ సమస్య తేలికగా తీరిపోతుంది లేకపోతే అనేకమైన requests అటులనే పడివుంటాయి వాటిని ఏమి చేయడానికి సాధ్యములేకుండావుంది రెండవది తగినంత డబ్బు గవర్నమెంటు యివ్వడములేదు జిల్లాకు ఏదో కొన్ని వేలు

యిస్తే అవి ఏమూలకు చాలకుండ వుంది కాబట్టి యీ రెండు విషయాలలో గవర్నమెంటువారు acquisition త్వరగా జరిపించడానికి ముందుగా స్థళాలు తీసుకోడానికి చాలినంతడబ్బు యివ్వడానికి ప్రయత్నము చేసినట్లయితే యీసమస్య త్వరగా తీరిపోతుంది ఆ విషయంలోనే గవర్నమెంటువారికి మాకు ఎదైనా తేడావుండవచ్చును దీనిని గవర్నమెంటువారు సానుభూతితో చూస్తారని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను

SRI T VEERARAGHAVULU —అధ్యక్షా పలువురు సభ్యులు land acquisition వల్ల యిబ్బంది కల్గుతుంది ఆలస్యమౌతుంది అని చెప్పుతున్నారు యీ Land Acquisition Act అనేది కేంద్రప్రభుత్వంవారు pass చేసినది యీ సభవారికి ఏమైనా సంబంధము వుందా అని అడుగుతున్నాను

SRI M SATYANARAYANA RAJU — అధ్యక్ష మహాశయా, హరిజనులకు స్థలాలు కావాలని అందరూ కోరుతున్నారు ఇది అందరికీ ఆమోదకరమైన విషయమే వ్యతిరేకమైన విషయంకాదు కాని యీ విషయంలో చాల ఆలస్యము ఔతున్నదని చెప్పడానికి చాల విచారిస్తున్నాను కొంతమంది చెప్పుతున్నారు గవర్నమెంటు ఉపేక్ష చేయలేదు ఇదివరకిచ్చిన 2 లక్షలు కాక 4 లక్షలు యిచ్చి వీరికి దోహదము చేస్తున్నదని చెప్పి ఇంకా కొంతమంది ఏమి చెప్పారంటే ముఖ్యంగా వాండ్లలో వాండ్లకు మాల మాదిగలకు కుదరనపుడు గవర్నమెంటు ఏమిచేయగలదని చెప్పారు అవి సాంఘిక అలవాట్లు ఒక్కసారి మారిపోవు ఇవి అని అంటున్నారు అది ఒక సాకుగా తీసుకొని దీనికేమో భంగము చేయకూడదని వారిని నేను ప్రార్థిస్తున్నాను ఇపుడు యీ land acqusition వల్ల చాల ఆలస్యమౌతున్నది ఆలస్యమంటే చాల విపరీతమైన ఆలస్యము సుమారు 7 8 సంవత్సరాలుగా applications pending లో వుంటాయి కొంతమంది హరిజనుల దగ్గరనుంచి 5 వందలు 6 వందలు deposit తీసుకొని 5 6 సంవత్సరాలు ఐంది యీ కట్టిన deposits కు కూడా time bar ఐంది గవర్నమెంటు దానిని confiscate చేస్తున్నారు అది చాల అన్యాయమైన విషయము ఇప్పటికైనా కాని అధమము sites పోతే పోనివ్వండి వాండ్లు కట్టిన డబ్బుకూడా తిరిగి యివ్వకపోవడము చాల విచారకరమైన విషయం కాబట్టి ప్రభుత్వమువారు sites యిచ్చినా యివ్వకపోయినా వారు కట్టిన డబ్బు తిరిగి వాపసు యివ్వమని కోరుతున్నాను ముఖ్యంగా ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే యీ District Welfare Officers ఏమేమి పనిచేస్తున్నారో వాండ్లదగ్గర returns తెప్పించుకొమ్మని ఆ returns సభ్యులముందు పెట్టితే చాల సంతోషి

స్తాను ఏ ఏ జిల్లాలలో ఎంత ఆలస్యమౌతుందో ఏ District welfare officers ఏ విధంగా పని చేస్తున్నారో అన్న సంగతికూడా సభ్యులందరికీ తెలుస్తుంది ముఖ్యంగా ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే యీ Social welfare officers ఏ పని చేస్తున్నారో ఎక్కడెక్కడ tour చేస్తున్నారో వారుచేసే పని ఏమిటో అవన్నీ monthly returns లో తీసుకొచ్చి సభ్యులముందు పెట్టినట్లయితే work చాల చురుకుగా జరుగుతుందని చెపుతూ ఇంతటితో విరమిస్తున్నాను

SRI S VEMAYYA — అధ్యక్షా! ఇపుడు ఇండ్ల స్థలాలనుగురించి ప్రశ్నోత్తర సమయంలో పదేపదే ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నప్పటికిన్ని తొందరపాటులో చేయవలసిన కనీసమైన పనులుకూడ చేయడానికి ప్రభుత్వం చాల వెనుకంజవేస్తున్నది పదేపదే Government దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని ఎందువల్ల చేయలేకపోతున్నారో నాకు అర్థంకావడంలేదు ఇపుడు ఇంతపెద్ద సమావేశంలో అనధికార తీర్మానం జరుగుతూ ఉన్నపుడు కనీసం department వారుకూడా వచ్చి కొన్ని ముఖ్యమైన సూచనలు తీసుకుపెళ్లి దానిమీద చర్యతీసుకోడానికి కూడ పాటుపడకపోవడం చాల శోచనీయమైన విషయం అన్ని విషయాలు చాలమంది చెప్పారు గవర్నమెంటు దృష్టికి కొన్నిముఖ్యమైన విషయాలు తీసుకొనివస్తాను వాటిని మాత్రం వెంటనే చర్యతీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వం వారిని కోరుతున్నాను ఇపుడు డబ్బులేదనే విషయంతోటి ఇక్కడ రాష్ట్రంలోవుండే అన్నిజిల్లాలోని Land Aquisition files అన్నికూడ reject చేయాలంటున్నారు వాటిని bundle కట్టి అక్కడ పెట్టడం జరిగింది ఈ bundle కట్టిపెట్టే విషయంలో మాకు ఇక్కడ allotment ఏమీలేదు కాబట్టి మేము ఏచర్య తీసుకోలేము అనిచెప్పేదానికంటె allotment వచ్చినతర్వాతనైనా ఈ files ను ఆ stage లో నేవుంచి అక్కడనుంచి proceed అయ్యేదానికి బాగావుంటుందిగాని ఇపుడు అన్నికూడ close చేసి మళ్లా application పెట్టినపుడు, allotment వచ్చినపుడు, 'రెడ్డొచ్చే మొదలాడు' అన్నట్లుగా అవలంభించకుండా ఎక్కడి files అక్కడనే ఒక call book లోకి religate చేసిగాని call book లో enter చేసి అక్కడనుంచే persue చెయ్యాలని కోరుతూవున్నాను అందువల్ల ప్రభుత్వానికివచ్చే ఇబ్బంది ఏమీలేదు వెంటనే క్రింది ఉద్యోగస్థులకు జిల్లాలో అధికార్లుకూడ మేము files అన్ని reject చేసి bundle కట్టివేస్తున్నాం అనేవిధంగా చెప్పుచున్నారు. అందువల్ల వెంటనే ఈ files close చేయకుండా అట్టేవుంచి డబ్బు వచ్చినపుడు open చేసే విధానం అవలంభించాలని కోరుతున్నాను అంతేకాకుండా డబ్బుకు

Sri S Vemayya] [17th August 1956

పూర్తిగా గవర్నమెంటుమీద ఆధారపడేటటువంటి వాండ్లకు ఈ విధంగా ఉండవచ్చును కొన్ని ప్రదేశములలో డబ్బు మేమే పూర్తిగ కట్టుకొంటాము మాకు ఇవ్వండి అని అడిగేటటువంటి ప్రదేశములుకొన్ని ఉన్నాయి ఈడబ్బు పూర్తిగ భరించేటటువంటివారు ఎవరైతే ముందుకువస్తారో అటువంటివారిని దర్యాప్తుచేసి immediate గ ప్రారంభించవలెనని కోరుతున్నాను ఇంకా కొన్నిచోట్ల సగంవరకు మేము భరించుకొంటాము సగమ్ము ప్రభుత్వం భరించాలి అన్నపుడు కొన్నిచోట్ల కూడ ముందుకువస్తున్నారు అటువంటివారికి priority ఇచ్చి ఇపుడువున్న files ను close చేయకుండా మొదట నేనుచెప్పినవిధంగానే వాటినిఉంచాలని కోరుతున్నాను ఇపుడున్నటువంటి గవర్నమెంటు స్థలంలలో అనేకచోట్ల ఇండ్లుకట్టుకొని ఉన్నారు రోడ్డు పోరంబోకులమీద కాల్వప్రక్కల అనేకచోట్ల కట్టుకొనిఉన్నారు వాండ్లకు alternate side లభించేవరకుకూడ మునిసిపాలిటీలలోకూడ ఈ ఇబ్బంది జరుగుతుంది ఈ eviction లు కొంత సడలించాలని మనవిచేస్తున్నాను అంతేకాకుండా అనాది కాలంనుంచి గవర్నమెంటు village site పోరంబోకు కాకుండా రైత్వారీ భూము లలో కొన్నిచోట్ల గ్రామకూలేకట్టుకొనిఉన్నారు ఇప్పటికి 20 30 సంవత్సరములనుంచి ఈభూమినంత కూడా పోరంబోకుగా transfer చేసేదానికి పదేపదే దరఖాస్తులు పెట్టుకొన్నప్పటికి గమనించడంలేదు మా జిల్లాలోనే పెదపుత్తేడు రామలింగా పురం వగైరా గ్రామాలలోకూడ 50 సంవత్సరాలుగ పట్టాభూమిలో ఉన్నారు శిస్తుకట్టుతూ ఉన్నారు దానిని గ్రామకంఠంలోకి మార్చండిఅంటే మార్చుటకు ప్రయత్నం చేయడంలేదు దీంట్లో ప్రభుత్వానికివచ్చే ఇబ్బంది ఏమిఉన్నది? వెంటనే ఇండ్లుఉండే పట్టా భూమిలన్నీకూడ village site పోరంబోకుకు transfer చేయించడానికి ఉత్తరువులు పంపించాలని మనవిచేస్తున్నాను ఈ assignment చేసే విధానంలో ఎక్కడైనా గవర్నమెంటు పొలాల్లో వారు కోరినపుడు అక్కడ ఇతర encroachment ఉండడం జరుగుతుంది అక్కడ పెద్ద భూస్వాములుగాని పలుకుబడి గలిగినటువంటి వారుగాని encroachment చేసుకొనిఉంటారు వాండ్లను evict చేసి పేదవాండ్లకు house site క్రింద పట్టాఇవ్వమని పదేపదే కోరుతున్నా కూడ సంవత్సరాలకొలది ప్రభుత్వం ఏమిచేయడంలేదు గ్రామకంఠం లేక ఇతర గవర్నమెంటు పోరంబోకులలో ఎవరైనా భూమి కలిగినటువంటి వారుగాని ధన వంతులుగాని ఆక్రమించిఉంటే అవి అన్నీకూడ వెంటనే evict చేయించి లేని వారికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను Land Acquisition Act ను గురించి సవరణ తీసుకొని రావలెనని పదేపదే చెప్పుతూ ఉన్నప్పటికికూడ అది ఆలస్యం చేయడం ఏమాత్రం బాగాలేదు తర్వాత ఇండ్లు కట్టుకొన్నప్పుడుకూడ ఈ ఆలస్యానికి చాలా కారణాలు ఉన్నాయి Survey, Revenue, Health ఈ మూడు Department లకు

సంబంధించి ఉండడంవల్ల delay అవుతుంది Simultaneousగ అన్ని Departmentలు కూడ ఒకేదఫా వెళ్లి ఆగ్రామాన్ని visit చేసినట్లయితే వెంటనే పరిష్కరించడానికి వీలు అవుతుంది కాబట్టి వీండ్లందరుకూడ ఒక co operation తో పోయి పనిచెయవలె నని కోరుతున్నాను అంతేకాకుండా ఈ sanitary విధానాలు తీసుకొన్నపుడు హరిజన చేరిలలో వుండే — ప్రక్కన ఎవరైనా శ్రీమంతులు భూస్వాములు - తమ ఇండ్లలోనుంచి మురికి గుట్టలు వగైరాలన్నికూడ ఈ చేరిలదగ్గర తీసుకొని వచ్చి పోస్తున్నారు మురికి నీళ్లంతాకూడా చేరిలగుండా వస్తుంది పొట్టింపాడు అనే గ్రామం మా జిల్లాలోనే నిదర్శనంగా కనబడుతుంది ఈ మురికి పెంటలు ఈ చేరిలదగ్గర వేయకుండా ఉండేటటువంటి ఉత్తరువులు జారిచేయడంలో ప్రభుత్వానికి నష్టంలేదు అది జారిచేయాలని అడుగుతున్నాను జలదారిగుండా వచ్చే మురికి నీళ్ళుకూడా ఈ చేరిలగుండా పారించే విధానంకూడ కనబడుతుంది దీనిని Health Department వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను వాటిని అన్నిటిని close చేయడానికి పూనుకోవాలి ముఖ్యంగా ఒకటి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి నా ఉపన్యాసమును close చేస్తున్నాను మాకు డబ్బు చాలడంలేదు Compensation మాకు హెచ్చు రావాలని అనేక కేసులు Civil Court లో pending లో ఉన్నాయి ఇపుడు రాజ్యాంగ చట్టాన్ని సవరించినటువంటి దానిని పురస్కరించుకొని Land Acquisition Act క్రింద ఎంత compensation ఇస్తున్నారో అది పుచ్చుకోవాలిగాని అది చాలదు మాకు ఎక్కువ రావాలి అని Civil Court లో దావా వేసే అధికారం తీసవేశారు అయినప్పటికికూడ ఆ కేసు కోర్టులో విచారణ జరుగుతుంది ఈ కోర్టులలో ఉన్న కేసులన్నికూడ ఈ compensation ఏది అయితే నిర్ణయిస్తారో దానికే ఇవ్వాలని పెద్ద పెద్ద భూస్వాములకు compensation nominal గా ఇవ్వవలెనని ఎవరైనా పేగరైతులు ఉంటే వారికి మాత్రం నిర్ణయించిన compensation ఇవ్వవచ్చునని కోరుతూ ఇక్కడ ఉన్న కేసులు అన్నికూడ compensation సంబంధంగా వచ్చినవి కాబట్టి వాటిని withdraw చేయించి land acquisition proceeding అంతా మొదలుపెట్టాలని మనవిచేస్తున్నాను

SRI PILLALAMARRI VENKATESWARULU — అధ్యక్షా ! ఏమాత్రం వివాదం లేనటువంటి తీర్మానాన్ని ఈరోజుమనం చర్చిస్తూ వున్నాం సభ్యులందరుకూడ తేలికగా అంగీకరించవలసిన తీర్మానం ఇది అధికారంలో ఉన్న మంత్రులు తప్ప మిగిలినవాండ్లందరికి అంగీకరించడానికి ఏవిధమైన అభ్యంతరం వుండదు వారికి కూడ అధికారంలో ఉండడంవల్ల non official resolution ను

accept చేస్తే తమయొక్క prestige ఏమైన కొరతపడుతుందేమో అనే భయంచేత అంగీకరించకుండా ఉండవలసిందే గాని లేకపోతే తీర్మానం చూచేటట్లయితే దాంట్లో అభ్యంతరం చెప్పతగ్గమాట ఒకటికూడ లేదని స్పష్టమౌతుంది Procedure simplify చేయమని ముఖ్య ఉద్దేశ్యం మంత్రివర్గం కూడా చేస్తామని చెప్పుతున్నారు ఇపుడు గవర్నమెంటు అవలంభించుచున్న విధానం హరిజన అభ్యుదయ కార్యక్రమంలో కొన్ని సంవత్సరాలనుంచి దీర్ఘంగా కృషి చేసిందని అందరికికూడ తెలిసినవిషయమే విజయం సాధించాము అనేటటువంటి విషయాన్ని పరీక్ష చేసుకోకపోవడం మాత్రం చాలవిచారకరమైనటువంటి విషయం మేము 4 లక్షలు ఖర్చుపెట్టుతున్నాం 10 లక్షలు ఖర్చు పెట్టుతున్నాం అని రూపాయలలో చెప్పితే లాభంలేదు అంకెలలోను మనుష్యులలోను కుటుంబాలలోను వాటిని తీసుకొనివచ్చి చెప్పండి అని విజ్ఞప్తిచేస్తున్నాను ఈరోజున 4 లక్షల రూపాయలు ఖర్చుపెట్టుతున్నామని చెప్పుతున్నారు ఈ 4 లక్షల రూలతో ఎంతమందికి సహాయం చేయగలిగారు ? సంవత్సరానికి ఎంతమందికి ఇండ్లస్థలం ఇవ్వగలిగాము ? అనేవిషయం ఆలోచించితే మాత్రం, ఇపుడు జరుగుతూ ఉండేటటువంటి అభివృద్ధి ఎన్నివేల సంవత్సరాలైతే హరిజనులందరిని ఒక స్థాయికి తీసుకొని రాగలుగుతామని ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఎందువల్లఅంటే ఈనాడు ఇచ్చినటువంటి allotment చూచేటట్లైతే house sites కు అని ఒక క్రిష్ణాజిల్లాలో 5 వేలచిల్లర ఇచ్చారు రేపుఇంకొక 4 లక్షలు ఎక్కువచేస్తే ఇంకొక 10 వేల రూపాయలు వస్తుందేమో ? ఈఅయిదు వేల రూపాయలతో గుడివాడలో ఒకఎకరంభూమిలో మాత్రం హరిజనులకు house sites ఇవ్వగలుగుతాము సంవత్సరానికి మాగాణి తాలుకాలో ఒక ఎకరం భూమి తీసుకొని వ్యవసాయ కూలీలకు ఇండ్లు ఇవ్వగలుగుతాము అంటే ఖచ్చితంగా పనిచేస్తే, 10 15 వ్యవసాయకూలీలకు మాత్రం ఇండ్లు కలుగచేయటానికి అవకాశం ఉంటుంది ఈ పద్ధతిప్రకారం అయ్యేటట్లయితే షుమారు 10 లక్షల కుటుంబాలు ఉన్నాయి గ్రామాలలోచూస్తే దాదాపు ప్రతిగ్రామంలోకూడ హరిజనులకు ప్రత్యేకమైన house sites, వేరే హరిజనవాడను పెంచాల్సిన అవసరంవున్నది అన్ని గ్రామాలలో ఈ సమస్య పరిష్కారం కావాలంటేమాత్రం ఇపుడు అవలంభించే విధానం పూర్తిగ మారిపోవలెను అనేవిషయం స్పష్టంగా ప్రభుత్వ దృష్టికి తీసుక నివస్తున్నాను మెట్టప్రాంతాలు ఉన్నాయి అనేకచోట్ల భూమిఖరీదుకూడ చాలతక్కువ గవర్నమెంటు పోరంబోకులున్నాయి అలాంటిచోట్ల గవర్నమెంటు ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని వాండ్లందరికికూడ ముందు house sites provide చేయడానికి ఎందువల్ల plan వేసుకోదో ఇంతవరకు బోధపడదు రాయలసీమలో ఎక్కువభాగం

మెట్ట ప్రాంతాలే కృష్ణాజిల్లాలోకూడా ఎక్కువ మెట్టభాగముంది అదేవిధంగా ప్రతిజిల్లాలోను మెట్టభాగం కొంతవున్నది ముందు హరిజనులకు మెట్టప్రాంతాలలో House sites ను provide చేయడం చాలా తేలిక Government భూమి కూడావుంది అట్టిస్థలాలలో ఇళ్లు కట్టుకోవాలని ప్రోత్సహించాలి

THE HON SRI A B NAGESWARA RAO — ఆప్రోత్సహించటం వెంకటేశ్వర్లుగారు చేసేటట్లు మేము చెయ్యలేము

SRI PILLALAMARRI VENKATESWARLU — అదిభాయం ప్రభుత్వంవారు ప్రోత్సహించరు కాని వేసుకొన్నవాండ్లను పీకెయ్యడానికి మాత్రం ప్రభుత్వంవారే పలుగు పార పట్టుకొని వస్తారు

THE HON SRI A B NAGESWARA RAO — అనధికార ఆక్రమణలవుతే అంతే అవుతాయి

SRI PILLALAMARRI VENKATESWARLU — అధికారం ఇవ్వకపోతే అనధికారంగానే ఆక్రమిస్తారు మురికికూపాల్లోపడి ఉండలేక మీ ఇండ్లను వచ్చి ఆక్రమిస్తే మీరు ఊరుకోరు గనుక ఊరికి దూరంగాపోయి ఎక్కడనో ఉంటూంటే అక్కడకూడా ఉండనీయకుండా మీరు పలుగుపారలను పుచ్చుకొని పోతున్నారు తాహశ్శీల్ దారులను పంపిస్తున్నారు అందువల్ల యిదమాత్రం అనధికార ఆక్రమణ అని వస్తూన్నది అనధికార ఆక్రమణనే అధికార ఆక్రమణగా మీరు గుర్తించాలిగాని అంతకంటే ఏమీ చేసినప్పటికికూడ సమస్య పరిష్కారము కాదని తెలియజేస్తున్నాను ముందు ఈ పద్ధతిప్రకారం మెట్టప్రాంతాలలో house sites ను ఇవ్వడానికి అంగీకరించినట్లయితే మిగతా ప్రాంతాలు ముఖ్యంగా గుడివాడ తాలూకాలో మాగాణిప్రాంతాల్లో ఏమిచెయ్యాలి ఎకరం ៥ వేల రూపాయల వరకు అమ్ముడుపోతున్నది అక్కడకూడా ఇబ్బందిపడుతున్నారు ఇందుకు ఒకే ఒక పద్ధతి ఉంది Constitution న్ను amend చేసుకొన్నారు ఇప్పుడు వారు కోరినంత compensation కూడా ఇవ్వాల్సిన అవసరంలేదు శ్రీరాములులాంటివారున్నారు ఒకటిరెండు ఎకరాలు తీసుకొని దానికి ៥ వందలో వెయ్యో compensation ఇచ్చి దాంట్లో హరిజనులకు ఇండ్లలను కట్టిస్తే వారేవిధంగాకూడా నష్టపడిపోరు రెండు ఎకరాలు తగ్గినంతమాత్రాన వారికి వచ్చే ఆదాయం ఏమాత్రం తగ్గదు తగ్గినా పరవాలేదు అనే అభిప్రాయంలో ఉన్నాము Land ceiling పెట్టాలంటున్నాం Tenancy legislation రావాలంటున్నాం ఈలాంటి సంస్కరణలను చేయబోవునప్పుడు, రెండు ఎకరాలు శ్రీరాములుగారిలాంటి

Sri Pillalamarri Venkateswarlu] [17th August 1956

వారు లేకుంటే మన బాపనీడుగారిలాంటి పెద్ద భూస్వాములు అనేకమంది ఉన్నప్పుడు వారికిపోతే బాధేమీ ఉండదు అందువల్ల ఈ పద్ధతిమీదనే సక్రమంగా సాగుతుంది నేను ఇప్పుడు గోపాలరెడ్డిగారిని అడుగుతున్నాను గుడివాడ తాలూకాలోని హరిజనులకు ఏ విధంగా house sites ను provide చేయబోతున్నారు? ప్రభుత్వం లక్ష కాదు ఎన్ని లక్షలను ఖర్చుపెట్టినా ఎన్నివందల సంవత్సరములకు provide చేయగలరో లెక్కవేయండి ఇప్పుడు వేరేమార్గం ఏమిటి? హరిజన వాడలకుపోయి మంత్రులు కూడా చూస్తున్నారు కాంగ్రెసు సభ్యులూ చెపుతున్నారు దీన్ని పరిష్కారం చేయడానికి ఈ ఒకమార్గం తప్ప వేరులేదని మాత్రం నేను ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను ప్రధానంగా ప్రభుత్వం పెట్టుకొనేటటువంటి targets ఈ ఏడాది లక్ష ఖర్చుపెట్టాం రెండు లక్షలు 3 లక్షలు నాలుగు లక్షలనికాదు అయిదువందలు వేయి 10 వేల హరిజన కుటుంబాలకు ఇండ్లస్థలాల నిచ్చాం అనే లెక్కలోలేకుండా ఇన్నివందల కుటుంబాలకు ఇన్నివేల కుటుంబాలకు house sites ను provide చెయ్యాలనే టటువంటి target ను పెట్టుకున్నప్పుడే ఈ కార్యక్రమాన్ని నెరవేర్చుకోగల్గుతారేకాని లేనిచో ఈ కార్యక్రమం నెరవేరదు అని స్పష్టంగా ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను అనేకచోట్ల ఈ హరిజనులను అనాక్రమణక్రింద వెళ్లగొట్టడం జరుగుతూంది Rule ఉన్నప్పటికీ తాసీల్దారులు కలెక్టరులు అక్కడ వారిని spare చెయ్యరు హరిజనులంటే గిట్టనటువంటి తాసీల్దారు లనేకమంది ఉన్నారు నాకుతెలుసు వారు పలుగు పారలతో వెళ్లి హరిజనులను తొలగించుతారు ఎవరో పెద్దరైతులు భూఖామందులు గ్రామకంఠంలో కొంత ఆక్రమించినప్పటికీ సహించి ఊరుకుంటారేగానీ వ్యవసాయ కూలీలుబోయి చేరెడు నేలను చేసుకొన్నప్పటికీ సహించలేనటువంటి, చూచి ఓర్వలేనటువంటి తాసీల్దారులు ప్రభుత్వ ఉద్యోగస్థులు కొంతమంది ఉన్నారు వారిని దృష్టిలోపెట్టుకొని అయినాసరే rules ను తాత్కాలికంగా నైనను కొంత సడలించాలి హరిజనులను వెళ్లగొట్టడమే కార్యక్రమంగా పెట్టుకొనకుండా వాళ్ళకు ప్రత్యామ్నాయంగా వసతిచూపించి తర్వాత వెళ్ళగొట్టే కార్యక్రమ విషయాలను ఆలోచించమని instructions పంపమని కోరుతున్నాను మరొకవిషయం చెప్పాల్సిన అవుసరంఉన్నది ఇప్పుడు హరిజనుల విషయమును గురించి చర్చిస్తున్నాం అనేకమంది సభ్యులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొనివస్తున్నాను ఈ తీర్మానానికి సంబంధించిన మంత్రివర్యులు లేకపోవడం చాలా బాధాకరంగా ఉన్నది ఈ తీర్మానం రాబోతున్నదని లచ్చన్నగారికి తెలుసు ఎంతపనులున్నప్పటికైనాసరే ఈ ఒక్కరోజుకూర్చొని తీర్మానంమీద సభ్యులు చెప్పేటటువంటి అభి

ప్రాయాలను తెలుసుకొని వెళ్లిఉంటే చాలాబాగుండేది ఆలా చేయనందులకు మాత్రం మేము చాలా విచారపడుతున్నాం మంత్రిగారు లేకపోవడమె కాదు ఆ Department Secretaries కూడా ఎందువల్ల ఈరోజు రాలేదో నాకుబోధపడడం లేదు Department Secretaries ఎందువల్లరాలేదు ? ఇక్కడ సభ్యులు చెప్పే విషయాలను note చేసుకొనే అవుసరంలేదనుకొన్నారా ? ఈవిధంగా ఎందుకు పని సాగుతున్నదో మాత్రం నాకు బోధపడలేదు ఈలాంటి విషయంమాత్రం క్షమించ టానికి వీల్లేనివిషయం తప్పనిసరిగా Department Secretaries వచ్చిఉండాల్సింది

THE HON SRI A B NAGESWARA RAO — దానికి సంబం ధించిన మినిస్టరుగారు గ్రామంలో లేరు

SRI PILLALAMARRI VENKATESWARLU — వారుగ్రామం లో లేరు నిన్న ఉన్న మహానుభావులు ఈ వేళకు దాఉంటే సరిపోయేది వారు అంతగా తల్లక్రిందులయ్యేటటువంటిపని బయటఉంటే వారి Secretary ని అయినా పెట్టిపోతే మేము చెప్పినదానినంతా వ్రాసుకొనేవారు

THE HON SRI K CHANDRAMOULI — అది మాత్రం మేము ఒప్పుకోమండి Cabinet కు responsible గా ఏమినిస్టరు అయినా ఇక్కడ ఉన్నప్పుడు ఆయన జవాబు చెప్పవచ్చు

Mr SPEAKER —Quite so, quite so

SRI PILLALAMARRI VENKATESWARLU — ఆశాఖకు సంబం ధించిన మంత్రిగారు Departmental files ను బట్టి వారికి ఇచ్చిన వివరాలను సభ్యులుచెప్పిన విషయాలనూ వారు తెలుసుకొంటే ఎక్కువ ఉపయోగపడుతుందను కొన్నాం తెలుసుకొన్నా ఉపయోగం ఉండదు ఎవరు తెలుసుకొన్నా మాకు ఒక్కటే అంటే మాకేమీ అభ్యంతరంలేదు

SRI VAVILALA GOPALAKRISHNAYYA —మేము questions వేసినప్పుడు మంత్రులులేరు ఆ ప్రశ్నలకు జవాబులిచ్చుటకు అరేంజిమెంట్సు చేస్తే బాగుంటుందని అంటే అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆమంత్రులేవుంటే ఎక్కువ వివరాలు ఇవ్వటానికి వీలుఅవుతుంది గనుక వారినే ఉంచాం అన్నారు నేనుకూడా చెప్పేదేమంటే ఆమంత్రేవుంటే ఎక్కువ వివరాలు ఇవ్వటానికి వీలుఅవుతుంది లేక ఇతరమంత్రులువుంటే ఊరికే వినటమే జరుగుతుందిగానీ మంత్రులు ఉన్నట్లు

Sri Vavilala Gopalakrishnayya] [17th August 1956

మేమూ లెక్కలు వేసుకోవచ్చు వారూ లెక్కలు వేసుకోవచ్చు విషయాలకు మాత్రం వారు జవాబులుచెప్పటానికి వీలుండదు అందువల్ల మంత్రులుఉండాల్సిన అవసరం ఉందని చెప్పుతున్నాను

THE HON SRI K CHANDRAMOULI — విషయాలను చెప్పటానికి మంత్రులుండకూడదని నేనూ అనటంలేదు ఎప్పుడైనా ఏదైనా పనిమీద పోయినప్పుడుమాత్రం పదేపదే ఈ విషయం మాట్లాడటం మంచిదికాదు ఏమంత్రి ఉన్నా ఇక్కడ జరుగుతున్న విషయాలను తక్కినవారికి చెప్పకుండా ఉండరు Office లో deal చేయకుండా ఉండరనిమాత్రం మనవిచేస్తున్నాను

SRI PILLALAMARRI VENKATESWARLU —అందువల్ల మంత్రి గారుంటే మేము చెప్పినదంతావిని సక్రమంగా రాసుకొని చర్య తీసుకోవటానికి ఎక్కువ వీలుంటుందని చెప్పాం సెక్రెటరీకూడా లేకపోవటం చాలా బాధపడాల్సిన విషయమని చెప్పాం అందువల్ల ఇవన్నీకూడా మీదృష్టికి తీసుకొని వస్తున్నాం ఏవిధమైన అభిప్రాయ భేదాలులేని తీర్మానంమీదకూడా వెల్లంకి విశ్వేశ్వర రావు గారెందుకు పెట్టారు వాళ్ల పార్టీ ప్రచారంకోసమని అంటున్నారు కూర్మయ్య గారు ఎందుకు మాట్లాడుతున్నారు? ఆయన ప్రచారంకోసమని ఈవిధంగా అంచనాలను వేసుకొని మనం ఆలోచనలో ఉంటే మనం హరిజనులకు చేయ గలిందేమీ ఉండదేమో అనే విషయాన్నిమాత్రం వారిదృష్టికితీసుకొని వస్తున్నాను ఆవిధంగా ఒక తీర్మానం ఉంది మంచి చెడ్డలనుగురించి మాట్లాడాలి ఏమైనా తప్పులుంటే త్రోసివేయాలి విమర్శించండి అంతేగాని ప్రతిదానికి ఈవిధంగా ఆలోచించేటట్లు అయితే దానికి సామాధానంచెప్పడం కష్టం

THE HON SRI A B NAGESWARA RAO —అధ్యక్షా! ఈ తీర్మానము ప్రతిపాదించిన శ్రీ విశ్వేశ్వరరావుగారికంటె తక్కువ తిన్నవారెవరూ ఈ శాసనసభలోలేరు హరిజనులపట్ల ఆదరాభిమానములున్నాయని చాలమంది నిరాటంకంగాచెప్పగలరు వీరంతాకూడా శాసనసభలో ఒక సంవత్సరంనుంచి వుంటూకూడా రాష్ట్ర ఆర్థికపరిస్థితులను తెలిసికూడా ప్రభుత్వం హరిజనులకు ఏమీ చేయుటలేదని నిందారోపణ చేయడం న్యాయంకాదు మొదట హరిజనుల సౌకర్యాలనిమిత్తం 2 లక్షలరు లను కేటాయించి మళ్ళీ ఈమధ్య మంత్రివర్గం సమావేశమై కొన్ని లక్షలు హెచ్చించారని గౌ॥ సభ్యులకు మనవిచేయుచున్నాను శ్రీ విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ వారిజిల్లాలోని కొన్ని ఇళ్ళ స్థలాలను గురించి ఏమీ జరగలేదన్నారు కాని ఇప్పుడు నా file లో వున్న information

